జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 21 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 178 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , భాద్రపద మాసము , తిథి: దశమి - 20:02:45 వరకు నక్షత్రంఉత్తరాషాఢ - నిండా రాత్రి వరకు కరణంతైతిల - 07:00:48 వరకు, గర - 20:02:45 వరకు పక్షంశుక్ల యోగంశోభన - 16:05:56 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అద్వానీ, జైశంకర్‌కు ‘సర్’ నోటీసులు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా ఎన్నికల సంఘం పలువురు పౌరులతో పాటు ప్రముఖుల పేర్లను ఎడాపెడా తొలగించడం తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడటం ప్రధాన లక్ష్యంగా ‘సర్’ నిర్వహించాల్సి ఉండగా, అది పూర్తిగా

మిగతా 2లో..

## తెలంగాణకు భారీ వర్ష సూచన..

**బంగాళాఖాతంలో అల్పపీడనం**

**వచ్చే మూడు రోజులు అప్రమత్తం**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉండటంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన

మిగతా 2లో..

# రష్యా రాజధానిపై ఉక్రెయిన్ డ్రోన్ల వర్షం

- మాస్కో లక్ష్యంగా ఉక్రెయిన్ సంచలన దాడి
- ఇద్దరు మృతి.. 20 మందికిపైగా గాయాలు
- చమురు శుద్ధి కేంద్రం పూర్తిగా ధ్వంసం!
- వెయ్యికిపైగా డ్రోన్లను ప్రయోగించిన ఉక్రెయిన్
- ఆయిల్ రిఫైనరీలో పెద్దఎత్తున మంటలు
- అత్యాధునిక డ్రోన్ సాంకేతికత వినియోగం

రష్యాలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న కీలక సమయంలో ఉక్రెయిన్ సంచలన దాడికి తెగబడింది. ఆదివారం తెల్లవారుజామున రాజధాని మాస్కో, దాని పరిసర ప్రాంతాలే లక్ష్యంగా వందలాది డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ భీకర దాడుల్లో కనీసం ఇద్దరు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఒక డ్రోన్ నేరుగా 21 అంతస్తుల నివాస భవనాన్ని ఢీకొట్టడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అప్రమత్తమైన అధికారులు మిగతా 2లో..





## సౌదీపై హూతీల దాడి..

### పర్యటన మధ్యలోనే వైట్‌హౌస్‌కు ట్రంప్ ప్రతిదాడులకు సిద్ధమౌతున్న అమెరికా

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సౌదీ అరేబియా రాజధాని రియాద్ పై యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారులు బాలిస్టిక్ క్షిపణితో దాడికి ప్రయత్నించడంతో ఇప్పుడు అమెరికా ఎలాంటి చర్యలు తీసుకుంటాదనే ఉత్కంఠ నెలకొంది. హూతీలపై యెమెన్‌లో సైనిక దాడులు చేపట్టే అవకాశాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం పరిశీలిస్తున్నట్లు స్థానికలు కథనాలు వెలువడ్డాయి. ఇదే సమయంలో ట్రంప్ క్యాంప్ డేవిడ్‌లో తన పర్యటనను కుదించుకుని షెడ్యూల్ కంటే ముందుగానే వైట్‌హౌస్‌కు తిరిగి రావడం కూడా ఇందుకు కారణంగా కనిపిస్తోంది.ఒకవైపు సెప్టెంబర్ 19న రియాద్‌పై హూతీలు బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించారని సౌదీ చెప్పింది. మరోవైపు చర్చలు కోసం ఇరాన్ ఏడు షరుతులు అంగీకరించాలని లేకపోతే యుద్ధం తప్పదని వార్నింగ్ ఇచ్చింది. ఈ పరిణామాల మధ్య అమెరికా మిగతా 12లో..

## షరతులతో కూడిన చర్చలకు రండి

- ఒప్పుకోకపోతే యుద్ధం తప్పదు
- అమెరికాకు టెహ్రాన్ హెచ్చరిక
- 7 షరతులను ముందుంచిన ఇరాన్

అమెరికాతో నెలకొన్న ఉద్రిక్తతలకు ముగింపు పలికేందుకు ఇరాన్ 7 డిమాండ్లను అమెరికా ముందుంచింది. ఇరు దేశాల మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న ఖతార్ ద్వారా షరతులను అమెరికాకు పంపినట్లు ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహ్సెన్ రెజాయి అధికారికంగా ప్రకటించారు. ఒకవేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ డిమాండ్లను తిరస్కరిస్తే, తాము ఏ క్షణంలోనైనా ఒక ‘నిర్ణాత్మక యుద్ధానికి’ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.అమెరికాతో మిగతా 2లో..

## క్యూఆర్ పరిధిలో ఇళ్ల పంపిణీకి కసరత్తు

### 21 వేల ఇండ్లు అందించేందుకు సిద్ధం

- ఈ నెలాఖరులోగా లబ్దిదారులను ఎంపిక
- డ్రా విధానంలో ఇళ్ల లబ్దిదారుల ఎంపిక
- నేటినుంచి అర్హులకు అలాట్‌మెంట్ లెటర్!
- వాట్సాప్, ఎస్సెమ్మెస్ ద్వారా చేరవేత
- రాయదుర్గంలో మంత్రి శంకుస్థాపన



డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నవారికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. హైదరాబాద్ పరిధిలో ఇళ్ల పంపిణీకి సిద్ధమవుతోంది. 21 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లను అందించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నెలాఖరులోగా లబ్దిదారులను ఎంపిక పూర్తి చేయాలని అధికారులను హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మధ్యలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను తెలంగాణ ప్రభుత్వం పూర్తి చేసింది. క్యూఆర్ పరిధిలో 26 ప్రాంతాల్లో 21 వేల డబుల్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసింది. దీంతో వీటిని నగరంలోని పేదలకు అందించేందుకు చర్యలు చేపట్టింది. ఈ నెల 30వ తేదీలోగా యుద్ధ ప్రతిపాదికన లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించారు. డ్రా విధానంలో లబ్దిదారుల ఎంపిక చేపట్టనున్నారు. డ్రాలో ఎంపికైన లబ్దిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉన్న 5 నుంచి మిగతా 2లో..

## దళితుల భూముల్లో అంగుళం తీసుకోం..

- భూ రికార్డుల పరిశీలన హక్కుల పరిరక్షణకే
- స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
- దళితుల భూములపై పొంగులేటి భరోసా




రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు. దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజల ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దళితుల భూములకు మిగతా 2లో..

## డివైడర్‌ను ఢీకొట్టి తగలబడ్డ కారు..

ప్రముఖ న్యూరో సర్జన్ సజీవ దహనం

మితిమీరిన వేగమో లేదా నియంత్రణ కోల్పోవడమో కారణం తెలియరాలేదు. కానీ, వేగంగా దూసుకెళ్తున్న కారు డివైడర్‌ను బలంగా ఢీకొన్న ప్రమాదంలో మంటలు

మిగతా 12లో..



## నేను బహుజనుల బాణాన్ని

- నేను ఎవరో వదిలిన బాణాన్ని కాదు
- యువత, బహుజనులకై పోరాడుతా

టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కవిత

కొడంగల్‌లో పాంచజన్య సంకల్పసభ



తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆదివారం నిర్వహించిన ‘పాంచజన్య సంకల్ప సభ’లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్న కవిత, తన రాజకీయ వైఖరిని వివరిస్తూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. “నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై మిగతా 12లో..



## నిజాం ఆస్తుల కంటే కేసీఆర్ కుటుంబ ఆస్తులే ఎక్కువ

- 2004 ఎన్నికల అఫిడవిట్‌లో లేని ఆస్తులు ఇప్పుడెలా వచ్చాయి
- ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు
- రంగారెడ్డి జిల్లా అజీజ్‌నగర్‌లోని హరీశ్‌రావు ఫామ్‌హౌస్ సందర్శన

బీఆర్ఎస్ నేతలకు చెందినవని ఆరోపిస్తూ, ఆ భూముల నిజాలు నిగ్గుతేల్చేందుకు కాంగ్రెస్ నేతలు గత రెండు రోజులుగా బృందంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా హస్తం పార్టీ ప్రజాప్రతినిధులు రంగారెడ్డి జిల్లా అజీజ్‌నగర్‌లోని హరీశ్‌రావు ఫామ్‌హౌస్‌ను సందర్శించారు. మూడోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా నగరంలోని ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మిగతా 2లో..

## ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం

- కరెంట్ ఇవ్వకుండా లేని కరవు సృష్టి
- కరెంట్ 6-7 గంటలకే పరిమితమైంది
- హతంలో 24 గంటల కరెంటు ఉండేది
- రైతుబంధు సిఎం పెండింగ్‌లో పెట్టారు
- పిట్ట బెదిరింపులకు భయపడేది లేదు
- ప్రభుత్వంపై హరీశ్ సంచలన వ్యాఖ్యలు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను

మిగతా 12లో..

## ఖైరతాబాద్, బాలాపూర్ వద్ద భారీ రద్దీ

### గణనాథుల దర్శనానికి భక్తులు బారులు

### ఒక్కరోజే లక్షకు మందికి పైగా దర్శనం

ఖైరతాబాద్ బడా గణేశ్ దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో మహాగణపతిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఈ ఒక్కరోజే లక్షమందికిపైగా భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. బడా గణేశ్ దర్శనానికి 2 కిలోమీటర్ల మేర భక్తులు క్యూ కట్టారు. వృద్ధులు, చిన్నారులు మహాగణపతి దర్శనానికి రావద్దని ఉత్సవ నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతోంది. భక్తులు అసౌకర్యానికి గురికాకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రోజురోజుకూ భక్తుల సంఖ్య పెరుగుతోందని మంత్రి తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు పొన్నం వెల్లడించారు. భగవంతుడి కృపతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరినట్లు తెలిపారు. తెలంగాణలో వర్షాలు మిగతా 12లో..



# సంపాదకీయం

## యూపీఐ ఛార్జీల వెనుక అమెరికా హస్తం?

యూపీఐ చార్జీల బాదుడుతో కేంద్ర ప్రభుత్వం సంచలనానికి తెరదించింది. కేవలం వ్యపారులకే వర్తింపు అంటూ వడ్డింపుకు బాటలు వేసింది. ఇది కేవలం వ్యాపారులకే పరిమితమౌతుందా అనేది నేడు అందరి మదిలో తొలుస్తున్న ప్రశ్న. అయితే ఈ బాదుడు వెనుక అగ్రరాజ్యం అమెరికా హస్తం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యూపీఐ లావాదేవీలపై అక్టోబర్ 15 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని, ఆన్‌లైన్‌లో రూ.2,000 దాటిన చెల్లింపులపై ఛార్జీలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అయితే కేంద్రం యూపీఐపై ఎండీఆర్ ఛార్జీలు తీసుకురావడం వెనుక అమెరికా ఒత్తిడి ఉందన్న ఆరోపణలు ఇప్పుడు రాజకీయంగా తెరపైకి వచ్చాయి. యూపీఐపై ఇన్నాళ్లుగా కొనసాగుతున్న జీరో ఎండీఆర్ విధానాన్ని అమెరికాకు చెందిన చెల్లింపుల సంస్థలు వ్యతిరేకిస్తున్నాయని, ఆ ఒత్తిడితోనే కేంద్రం కొత్త విధానాన్ని తీసుకొచ్చిందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కేంద్రం నిర్ణయం వెనుక నిజంగా అమెరికా ఒత్తిడి ఉందా? ఇప్పుడు ఇదే ప్రశ్న తీవ్ర చర్చకు దారితీసింది. రూ.2 వేలకు మించిన కొన్ని యూపీఐ వ్యాపార లావాదేవీలపై అక్టోబర్ 15 నుంచి 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్ అమల్లోకి రానుంది. అయితే ఇది వినియోగదారుల నుంచి నేరుగా వసూలు చేసే ఛార్జీ కాదని కేంద్రం అంటోంది. వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే యూపీఐ చెల్లింపులు కూడా పూర్తిగా ఉచితంగానే ఉంటాయి. అందుకే ఇప్పుడు అసలు ప్రశ్న యూపీఐపై ఛార్జీలు వచ్చాయా అన్నది మాత్రమే కాదు. ఈ నిర్ణయం వెనుక ఆర్థిక కారణాలే ఉన్నాయా? లేక అమెరికా ఒత్తిడి కూడా ఉందా? అన్నదే ఆసక్తికరంగా మారింది. అక్టోబర్ 15 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని, ఆన్‌లైన్‌లో రూ.2,000 దాటిన చెల్లింపులపై ఛార్జీలు బాదుతారనే వార్తలు సామాన్యులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఫోన్‌పే, గూగుల్ పే లేదా ఇతర యూపీఐ యాప్‌ల ద్వారా షాపుల్లో డబ్బులు చెల్లించినా, స్నేహితులకు పంపినా మన జేబుకు చిల్లు పడుతుందా? అసలు ఈ ప్రచారంలో నిజమెంత? కొత్త రూల్స్ ఎవరికి వర్తిస్తాయి? మనం దైనందిన జీవితంలో కిరాణా కొట్లలో సామాన్లు కొన్నా, మాల్స్‌లో షాపింగ్ చేసినా ఫోన్ తీసి క్షణాల్లో యూపీఐ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు చెల్లిస్తుంటాం. ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి (పీ2పీ) డబ్బులు పంపినప్పుడు ఎలాంటి ఛార్జీలు ఉండవు. ఉదాహరణకు మీ స్నేహితుడికి రూ.10 వేలు పంపినా, కుటుంబ సభ్యులకు బదిలీ చేసినా రూపాయి కూడా అదనంగా కట్టాల్సిన అవసరం లేదు. మరి ఈ ఛార్జీల వార్తలు ఎందుకు వస్తున్నాయి అంటే.. కొత్త నిబంధనల ప్రకారం అక్టోబర్ 15 నుంచి కొన్ని నిర్దిష్టమైన వ్యాపార చెల్లింపులపై మాత్రమే 'ఎండీఆర్' వర్తిస్తుంది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ ఛార్జీలను సాధారణ కస్టమర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం వ్యాపారులు మాత్రమే దీన్ని భరించాల్సి ఉంటుంది. మీరు ఏ వ్యక్తికైనా ఎంత మొత్తమైనా ఉచితంగా పంపుకోవచ్చు. అయితే ఒక వ్యాపారికి లేదా పెద్ద సంస్థకు రూ.2,000 కంటే ఎక్కువ యూపీఐ చెల్లింపులు చేసే సందర్భాల్లో కొన్ని నిబంధనలు ఉంటాయి. ఇక సాధారణ వ్యాపార లావాదేవీల్లో రూ.2,000 దాటిన చెల్లింపులపై కొన్ని సందర్భాల్లో 0.4 శాతం వరకు ఎండీఆర్ వర్తించవచ్చు. అయితే ఈ మొత్తాన్ని ఎప్పుడూ కస్టమర్ల నుంచి వసూలు చేయకూడదు. ఈ ఛార్జీ గరిష్ఠంగా రూ.300 వరకు పరిమితం చేశారు. ఉదాహరణకు రెస్టారెంట్‌లో రూ.6,000 బిల్లు కడితే వచ్చే ఎండీఆర్‌ను రెస్టారెంట్ యజమానే భరిస్తారు. మీరు కేవలం ఆ రూ.6,000 మాత్రమే చెల్లిస్తారు. ఇక పెట్రోల్ బంకులు, రైల్వే టికెట్లు, టెలికాం, ఇన్సూరెన్స్, వ్యవసాయ రంగానికి సంబంధించిన చెల్లింపుల్లో రూ.2,000 దాటితే రూ.5 ఫ్లాట్ ఎండీఆర్ ఉంటుంది. ఇది కూడా వ్యాపారే భరించాలి తప్ప కస్టమర్ జేబు నుంచి ఒక్క రూపాయి కూడా పోదు. చిన్న కిరాణా దుకాణాలు, వీధి వ్యాపారులు, తోపుడు బండ్లు నడిపే చిన్న చిన్న వ్యాపారస్తులు ఈ నిబంధనల గురించి అసలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యూపీఐ ద్వారా నెలకు రూ.1 లక్ష వరకు లావాదేవీలు పొందే చిన్న వ్యాపారులకు 'జీరో ఎండీఆర్' సౌకర్యం యథావిధిగా కొనసాగుతుంది. ఆర్థిక శాఖ, ఆర్బీఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ కొత్త ఎండీఆర్ నిబంధనల వల్ల దేశంలోని మొత్తం యూపీఐ లావాదేవీల్లో దాదాపు 96 శాతం లావాదేవీలపై ఎలాంటి ప్రభావం ఉండదు. అంటే వార్తల్లో వస్తున్నట్లుగా సామాన్యులపై ఎలాంటి కొత్త భారం పడటం లేదన్నది స్పష్టమవుతోంది. ఈ ఎండీఆర్ డబ్బులు ఎవరికి వెళ్తాయి? అసలు ఈ విధానం ఎందుకు? అంటే... ఈ ఎండీఆర్ అనేది ప్రభుత్వానికి చెల్లించే పన్ను కాదు. యూపీఐ ద్వారా చెల్లింపులు స్వీకరించే సేవలకు సంబంధించి బ్యాంకులు, చెల్లింపు గేట్‌వేలు నిర్వహించే సంస్థలకు వెళ్లే చిన్న మొత్తంలో ఉండే సర్వీస్ ఛార్జ్ ఇది. యూపీఐ లాంటి బృహత్తర డిజిటల్ వ్యవస్థను నిరంతరం సురక్షితంగా నడపడానికి, భద్రతా ప్రమాణాలను పెంచడానికి ఈ నిధులు ఉపయోగపడతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒకవేళ ఏదైనా షాపు యజమాని యూపీఐ ద్వారా బిల్లు చెల్లించినందుకు అదనపు ఛార్జీలు ఇవ్వాలని మీపై ఒత్తిడి తెస్తే అది నిబంధనలకు విరుద్ధం. బ్యాంకులు, వ్యాపారులు ఈ ఎండీఆర్‌ను కస్టమర్ల నుంచి వసూలు చేయకూడదని ఆర్థిక శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం, భీమ్ వంటి ఏ యాప్ ద్వారా పేమెంట్ చేసినా సామాన్యుడికి ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఇక ఈ కొత్త విధానం వెనుక ఎలాంటి విదేశీ లేదా అమెరికా ఒత్తిళ్లు లేవని, భారత్ తన డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను స్వతంత్రంగా, దీర్ఘకాలికంగా ఆర్థికంగా నిలకడగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. చివరిగా చెప్పొచ్చేదేంటంటే.. మీ రోజువారీ లావాదేవీలన్నీ మునుపటిలాగే పూర్తిగా ఉచితంగా సాగిపోతాయి. కాబట్టి సామాన్యులు ఎలాంటి అపోహలు, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ భవిష్యత్తులో మేరింతగా పెంచి వినియోగదారులపైనా కూడా భారం మోపే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### నిజాం ఆస్తుల కంటే కేసీఆర్ కుటుంబ

# ఆస్తులే ఎక్కువ

మొదటిపేజీ తరువాయి..

పర్యటించారు. తాము ఫామ్‌హౌస్‌లోకి వెళ్లలేదని, ప్రజలకు తెలియజేయాలనే ఇక్కడికి వచ్చామని మల్లు రవి తెలిపారు. పేదల నుంచి అసైన్డ్ భూములను గుంజుకుని ఫామ్‌హౌస్‌లు కట్టారని, అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని కోరారు. 11 జీవో నిబంధనలను తుంగలో తొక్కి ఫామ్‌హౌస్ నిర్మాణం చేపట్టారని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో లేని ఆస్తులు ఇప్పుడు ఉన్నట్టుండి ఎలా వచ్చాయని ప్రశించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల పాలనలో అప్పుల పాలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో ఎన్ని అక్రమాలు జరిగాయో ప్రజలకు తెలియజేసేందుకే క్షేత్రస్థాయి పర్యటన చేపట్టినట్లు వివరించారు. 450 ఎకరాలకు పైగా ఉన్న భూముల వివరాలు తెలంగాణ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. నిజాం ఆస్తుల కంటే మాజీ సీఎం కేసీఆర్ కుటుంబ ఆస్తులే ఎక్కువని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆ ఆస్తులన్నీ ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే భూముల పరిశీలనకు వచ్చామన్నారు. కేటీఆర్‌కు 2009లో లేని ఆస్తులు ఇప్పుడెలా వచ్చాయని ప్రశ్నించారు. హరీశ్‌రావుకు ఉద్యమ సమయంలో లేని ఫామ్‌హౌస్ ఇప్పుడు ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ పక్కన ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూములను దళితులకు ఎందుకు పంచలేదని నిలదీశారు. ఆ భూమిని కబ్జా చేయాలని కేసీఆర్ చూశారని ఆరోపించారు.



### క్యూఆర్ పరిధిలో ఇళ్ల పంపిణీకి

# కసరత్తు



మొదటిపేజీ తరువాయి..

7 కిలోమీటర్ల దూరంలో ఉన్న పేదలను గుర్తించి ఇళ్లను కేటాయించాలని సూచించారు. అంతేకాకుండా ఇళ్ల కాలనీల్లో విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఇందుకోసం విద్యుత్, వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో ఉంటున్నవారిలో అనర్హులను గుర్తించి, ఆ ఇళ్లల్లో నివసించనివారికి నోటీసులు ఇచ్చిన రద్దు చేయాలని ఆదేశించారు. వారి స్థానంలో అర్హులైన వారికి ఎంపిక చేయాలని సూచించారు. ఇక ఇంటి స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునేవారికి ఇందిరమ్మ ఇళ్లను నగర పరిధిలో మంజూరు చేస్తున్నట్లు పొంగులేటి స్పష్టం చేశారు. అర్హులను ఎంపిక చేసి ఇళ్ల మంజూరు పత్రాలను అందించనున్నట్లు స్పష్టం చేశారు. తాజాగా రంగారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లతో పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్యూఆర్ పరిధిలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా నిలిపివేసిన డబుల్ బెడ్ రూం ఇళ్లను తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని చెప్పారు. తామెందుకు పూర్తి చేయాలన్న భేజజాలకు పోకుండా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేశామని తెలిపారు. కాగా ఇప్పటికే నగరంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే డ్రా పద్దతిలో లబ్ధిదారులను ఎంపిక చేసింది. త్వరలో నిర్మాణం పనులు కూడా మొదలుపెట్టనున్నారు. టెండర్లను కూడా ఖరారు చేయడం పూర్తి చేసింది. విడతల వారీగా నగరంలోని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం కేటాయిస్తుంది. మరోవైపు ఇందిరమ్మ ఎల్ఐజీ ఫ్లాట్ల పంపిణీపై లబ్ధిదారులకు ప్రభుత్వం కీలక విషయం వెల్లడించింది. సోమవారం నుంచి ఎంపికైన వారికి అలాట్‌మెంట్ లెటర్లను వారి వాట్సాప్, ఎస్సెమ్మెస్ ద్వారా పంపించనున్నట్లు తెలిపింది. తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ నుంచి కూడా ఈ అలాట్‌మెంట్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించింది. మరోవైపు.. రాయదుర్గం మల్కం చెరువు వెనుక 2.85 ఎకరాల ప్రభుత్వ భూమిలో 480 ఫ్లాట్లతో నిర్మించనున్న ఇందిరమ్మ హౌసింగ్ టవర్స్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. తెలంగాణలో ఇందిరమ్మ ఎల్ఐజీ ఫ్లాట్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఎంపికైన లబ్ధిదారులకు సోమవారం (సెప్టెంబర్ 21) నుంచి అలాట్‌మెంట్ లెటర్లు జారీ చేయనున్నట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు తాజాగా ప్రకటన విడుదల చేసింది. ఇందుకోసం లబ్ధిదారులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా డిజిటల్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. లబ్ధిదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు నేరుగా వాట్సాప్, ఎస్సెమ్మెస్ ద్వారా అలాట్‌మెంట్ లెటర్లను పంపించనున్నారు. అలాగే తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా లబ్ధిదారులు తమ అలాట్‌మెంట్ లెటర్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో ఎంపికైన వారు తమ మొబైల్ ఫోన్‌లో వచ్చిన సమాచారం ఆధారంగా తదుపరి ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. ఇదే సమయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గంలో ఇందిరమ్మ హౌసింగ్ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. మల్కం చెరువు వెనుక భాగంలో ఉన్న 2.85 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ నిర్మాణాలను చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టులో మొత్తం 480 ఫ్లాట్లను నిర్మించనున్నారు. ఒక్కో ఫ్లాట్ సుమారు 528 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. నాలెడ్జ్ సిటీ వంటి కీలక ప్రాంతాలకు సమీపంలో ఈ ప్రాజెక్టు ఉండటంతో రాయదుర్గం ప్రాంతంలో ఇందిరమ్మ ఫ్లాట్ల నిర్మాణం ప్రాధాన్యం సంతరించుకుంది. రాయదుర్గంలో నిర్మించనున్న ఫ్లాట్ల మార్కెట్ విలువతో పోలిస్తే ప్రభుత్వం లబ్ధిదారులకు భారీ ప్రయోజనం కల్పిస్తోందని అధికారులు చెబుతున్నారు. మార్కెట్‌లో సుమారు రూ.50 లక్షల వరకు విలువ ఉండే ఫ్లాట్‌ను లబ్ధిదారులకు కేవలం రూ.6 లక్షలకే అందించే విధంగా పథకాన్ని రూపొందించారు. ఫ్లాట్ల కోసం అవసరమైన భూమి వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుండటంతో పాటు ఒక్కో ఫ్లాట్‌కు రూ.5 లక్షల చొప్పున సబ్సిడీ అందించనున్నారు. దీంతో హైదరాబాద్ నగరంలోని కీలక ప్రాంతంలో సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలనుకునే ఎంపికైన లబ్ధిదారులకు ఈ పథకం ఉపయోగపడనుంది. ఎంపికైన లబ్ధిదారులు తమ దరఖాస్తులో నమోదు చేసిన మొబైల్ నంబర్‌ను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సోమవారం నుంచి అదే నంబర్‌కు వాట్సాప్, ఎస్సెమ్మెస్ ద్వారా అలాట్‌మెంట్ లెటర్‌కు సంబంధించిన సమాచారం పంపించనున్నారు. అదనంగా తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లోనూ లెటర్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది.


## దళితుల భూముల్లో అంగుళం తీసుకోం..

మొదటిపేజీ తరువాయి..

పూర్తి రక్షణ కవచంగా నిలుస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ఆశీస్సులతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పొంగులేటి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రధాన ప్రాధాన్యతలని అన్నారు. భూసంస్కరణలు, భూ పంపిణీ వంటి చారిత్రక నిర్ణయాలతో నిరుపేద దళితులకు భూములు ఇచ్చి హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో సుమారు 25 లక్షల ఎకరాల భూమిని దళితులకు, 2 లక్షల ఎకరాల పోడు భూములను గిరిజనులకు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసిన 'దొర' కేసీఆర్ మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై విచారణ జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. ఈ ఫామ్‌హౌస్ దాదాపు 700 ఎకరాల్లో విస్తరించి ఉందని, అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎర్రవల్లి గ్రామానికి చెందిన 120 మంది దళిత రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. భూ యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలతో హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొనడంతో దళితుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రభుత్వం మీ భూమిలో అంగుళం కూడా తీసుకోదు. మీ భూములను స్వాధీనం చేసుకునే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు.
మీ భూముల విషయంలో ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదు. ప్రజల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని దళితులకు భరోసా ఇచ్చారు. భూ రికార్డుల పరిశీలన, సర్వే, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను భూములు లాక్కోవడంగా చూడటం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రజల భూ హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, వివాదాలను పరిష్కరించడం, వారి హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. కొంతమంది శక్తిమంతమైన వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

### రష్యా రాజధానిపై ఉక్రెయిన్

# డ్రోన్ల వర్షం



మొదటిపేజీ తరువాయి..

వెంటనే అక్కడి నుంచి దాదాపు 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మాస్కో వైపు దూసుకొచ్చిన సుమారు 450 డ్రోన్లతో సహా మొత్తం 1,600 డ్రోన్లను తమ భద్రతా బలగాలు గాల్లోనే అడ్డుకున్నాయని మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ వెల్లడించారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను అడ్డుకునే కుట్రతోనే ఉక్రెయిన్ ఈ దాడులకు పాల్పడిందని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అధ్యక్షుడు పుతిన్ పట్టును బలహీనం చేసేందుకే ఇలాంటి కుతంత్రాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ దాడుల దృశ్యాలు ప్రస్తుతం ఎక్స్ వేదికగా వైరల్‌గా మారాయి. ఆయిల్ రిఫైనరీపై గురి ఈ డ్రోన్ దాడుల్లో మాస్కోలోని ఓ ప్రధాన చమురు శుద్ధి కేంద్రం తీవ్రంగా దెబ్బతిన్నట్లు పేర్కొంది. రష్యా ఇంధన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఉక్రెయిన్ ఈ దాడులు చేసినట్లు స్పష్టమవుతోంది. సంఘటనా స్థలానికి చేరుకున్న అత్యవసర సిబ్బంది మంటలను అదుపు చేశారు. అదృష్టవశాత్తూ రిఫైనరీ వద్ద ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు నిర్ధారించారు. ఆర్థిక మూలాలను దెబ్బతీయాలన్నదే ఉక్రెయిన్ ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది. జెలెన్‌స్కీ హర్షం మాస్కోపై జరిగిన దాడుల పట్ల ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ హర్షం వ్యక్తం చేశారు. రష్యాకు చెందిన కీలక చమురు, లాజిస్టిక్స్ కేంద్రాలను సమర్థవంతంగా దెబ్బతీశామని ప్రకటించారు. యుద్ధాన్ని కొనసాగించేందుకు ఉపయోగపడే బిలియన్ల కొద్దీ డాలర్ల ఆదాయ మార్గాలపై గట్టి దెబ్బ కొట్టామని ఆయన ట్వీట్ చేశారు. మరోవైపు ఉక్రెయిన్‌లోని రష్యా ఆక్రమిత ఖేర్సన్ ప్రాంతంలో కూడా ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. అక్కడ ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సుపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసింది. ఈ ఘటనలో ఎన్నికల కమిషన్ సభ్యుడితో సహా ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. 2022లో యుద్ధం మొదలైన తర్వాత రష్యాలో జరుగుతున్న తొలి పార్లమెంట్ ఎన్నికలు కావడంతో ఈ దాడులు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఇదిలా ఉండగా, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై దాదాపు నాలుగేళ్లు గడుస్తుంది. అయినప్పటికీ ఇరుపక్షాలు సైనికులు ప్రతిదాడులతో విరుచుకుపడుతున్నారు. ఈ నేపథ్యంలో మరో కీలక పరిణామం జరిగింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్ సైనిక డ్రోన్ సాంకేతికతలో ప్రపంచ అగ్రగామిగా నిలిచింది. రష్యా లోపలికి చొచ్చుకెళ్లి దాడులు చేయడానికి, దేశీయంగా ఉత్పత్తి చేసిన సుదూర డ్రోన్‌లతో పాటు క్షిపణులను కూడా మోహరిస్తోంది. అయితే, ఉక్రెయిన్ డ్రోన్ సాంకేతికత ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాలను, రక్షణ పరికరాల తయారీదారులను ఆకట్టుకుంది. శాంతి ఒప్పందం కోసం చర్చలు జరపాలని రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఒత్తిడి తేవాలని కీవ్ లక్ష్యంగా పెట్టుకుంది. కానీ, యుద్ధాన్ని ఆపే ఉద్దేశం ఉన్నట్లు పుతిన్ ఇప్పటివరకు ఎలాంటి సంకేతాలు చూపలేదు. దీంతో యుద్ధ ముగింపుపై తీవ్ర సందిగ్ధత నెలకొంది.

## షరతులతో కూడిన చర్చలకు రండి

మొదటిపేజీ తరువాయి..

దౌత్యపరమైన చర్చలను పునరుద్ధరించేందుకు ఖతార్, పాకిస్థాన్ దేశాలు కొంతకాలంగా తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఫిబ్రవరి చివరిలో అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై ప్రారంభించిన దాడుల తర్వాత పశ్చిమాసియాలో పరిస్థితులు దారుణంగా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో ఖతార్ మధ్యవర్తిగా ఇరాన్ షరతులను వాషింగ్టన్‌కు చేరవేసిందని, ప్రస్తుతం తాము డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామని రెజాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏడు షరతులను అమెరికా నెరవేర్చాలని రెజాయి డిమాండ్ చేశారు. ఈ విషయంలో టెహ్రాన్ వైఖరి స్పష్టంగా ఉందని తెలిపారు. అమెరికా తనంతట తానుగా సృష్టించుకున్న ఈ చిక్కుముడి నుంచి బయటపడాలంటే ఇరాన్ హక్కులను గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. ఇరాన్ సమీపంలో మోహరింపులు, యుద్ధాన్ని పూర్తిగా నిలిపివేయాలని రెజాయ్ డిమాండ్ చేశారు. విదేశీ బ్యాంకుల్లో స్తంభింపజేసిన ఇరాన్ నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఇరాన్ సముద్ర తీరాలపై కొనసాగుతున్న నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేయయాలని షరతు విధించారు. ఇలాంటి ఏడు డిమాండ్లను అమెరికా ముందు ఉంచినట్లు చెప్పారు. ట్రంప్ బెదిరింపులు తమపై ఎటువంటి ప్రభావం చూపవని, తాము హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని తేల్చిచెప్పారు. అమెరికా వైపు నుంచి మరో విడత దాడులు జరిగే అవకాశం ఉందని ఇరాన్ అంచనా వేస్తోంది. గత అనుభవాల నేపథ్యంలో ఇరాన్ తన సైనిక వ్యూహాలను పూర్తిగా మార్చుకున్నట్లు రెజాయి తెలిపారు. ముఖ్యంగా పర్షియన్ గల్ఫ్ నుంచి గల్ఫ్ ఆఫ్ ఓమన్ మీదుగా అరేబియా సముద్రం వరకు మోహరించిన అమెరికా నౌకాదళ స్థావరాలు, విమాన వాహక నౌకల కదలికలపైనే తాము ఫోకస్ పెట్టామన్నారు. ఇటీవల అమెరికా నౌక సమీపంలోనే ఒక బహుళ-వార్‌హెడ్ యాంటీ షిప్ క్షిపణిని పరీక్షించినట్లు రెజాయ్ చెప్పుకొచ్చారు. ఒకవేళ మళ్లీ దాడులు పునరావృతమైతే, ప్రాంతీయంగా ఉన్న అమెరికా సైనిక స్థావరాలతో పాటు స్థానికంగా వ్యాపారాలు సాగిస్తున్న అమెరికన్ కంపెనీలు, వాణిజ్య ప్రయోజనాలే లక్ష్యంగా భారీ ప్రతిదాడులు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఇరాన్ అణు కార్యక్రమంపై వస్తున్న ఊహాగానాలపై కూడా రెజాయి మాట్లాడారు. తాము ఇప్పటివరకు అణు నిరాయధీకరణ ఒప్పందం నుంచి తప్పుకునే నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. అయితే, అమెరికా దూకుడు విధానాలు తమను కఠిన నిర్ణయాలు తీసుకునేలా ప్రేరేపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అణ్వాయుధాల తయారీని నిషేధిస్తూ ఇరాన్ మత పెద్దలు జారీ చేసిన ఫత్వాకు తాము కట్టుబడి ఉన్నామని, ప్రస్తుతానికి తమ అణు సిద్ధాంతంలో ఎలాంటి మార్పు లేదని ఆయన పునరుద్ఘాటించారు. బాబ్ అల్-మందబ్ జలసంధి మూసివేత అనేది పూర్తిగా హూతీ ఉద్యమానికి సంబంధించిన యెమెన్ అంతర్గత విషయమని రెజాయి స్పష్టం చేశారు. అలాగే హర్మూజ్ జలసంధికి సంబంధించి ఒమన్‌తో కుదిరే ఒప్పందం తుది దశకు వచ్చిందని, త్వరలోనే దీనిపై ప్రాంతీయ దేశాల ఆమోదంతో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

## అద్వానీ, జైశంకర్‌కు 'సర్' నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

దారితప్పుతున్నట్టు కనిపిస్తున్నది. తాజాగా సాక్షాత్తూ ఎన్నికల కమిషనర్ ఎస్ఎస్ సంధు, కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్, ఆయన భార్య క్యోకో జైశంకర్, బీజేపీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీకి



'సర్' నోటీసులు జారీ అయ్యాయి. వీరు కాక, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, అతని కుటుంబ సభ్యులు, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్, అతని కుటుంబం, ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, అతని భార్య, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి రంజన దేశాయ్, కుటుంబ సభ్యులు, ఎంపీ కపిల్ సిబల్, కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా ఈ జాబితాలో ఉన్నారు. వీరు కాక ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్, అతని కుటుంబ సభ్యులు, అద్వానీ కుమార్తె ప్రతిభా అద్వానీకి కూడా ఈసీ ఇప్పటికే నోటీసులు అందజేసింది. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ప్రకాశ్ రాజ్, ఎంపీ రాఘవ్ చద్దా, న్యూఢిల్లీ ఎంపీ బాన్సురి స్వరాజ్, బీజేపీ ఢిల్లీ మాజీ అధ్యక్షుడు వీరేంద్ర కుమార్ సచ్‌దేవా తదితరులకు నోటీసులు జారీ అవ్వడం వివాదాస్పదమైంది. దీనిపై ఢిల్లీ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివరణ ఇస్తూ నోటీసులు వచ్చాయంటే ఎన్నికల జాబితా నుంచి అతని పేరును తొలగించినట్టు అర్థం కాదని వివరణ ఇచ్చారు. పైన పేర్కొన్న వారికి ఈసీఐనెట్‌లో డాటాను సరిచేసేందుకు నోటీసులు జారీ అవుతున్నాయని చెప్పారు. 'సర్' ప్రక్రియలో కేంద్ర మంత్రి జైశంకర్, ఆయన భార్యను 'చివరి సర్‌తో మ్యాప్ చేయని' విభాగంలో ఉంచారు. అంటే వారి ప్రస్తుత రికార్డులను 2002లో జరిగిన గత సవరణ సమయంలో రూపొందించిన ఓటర్ల జాబితాతో అనుసంధానించలేక పోయారు. ప్రస్తుతం ఈ జంట న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని సుందర్ బాగ్‌లో తమ ఓట్లను నమోదు చేసుకోవడమే దీనికి కారణం. సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్, అతని భార్య వనితా సూద్, అతని తల్లి కమలేశ్ సూద్‌లు కూడా ఇదే క్యాటగిరీలో ఉన్నారు. ఈ జాబితాలో మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, అతని భార్య సునీత ద్వివేది కూడా ఉన్నారు. వారు న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఇక సిసోడియా, అతని కుటుంబ సభ్యులకు కూడా నోటీసులు జారీ కాగా, సిసోడియాకు నోటీస్ జారీకి నిర్దిష్టమైన కారణాన్ని నోటీసులో పేర్కొనలేదు. అతని భార్య సీమా సిసోడియాకు 'సొంత పేరులో తేడా' విభాగంలో నోటీస్ జారీ కాగా, అతని కుమారుడికి 'తల్లిదండ్రుల పేరు సరిపోలడం లేదు' జాబితాలో నోటీస్ జారీ చేశారు. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ, ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా చైర్మన్ తుహిన్ కాంతా పాండే, ప్రధాని ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ అజయ్ కుమార్ సూద్, ఆరోగ్య శాఖ కార్యదర్శి సలీల శ్రీవాస్తవ తదితరులకు 'అన్‌మ్యాప్‌డ్' జాబితాలో నోటీసులు జారీ అయ్యాయి.

## తెలంగాణకు భారీ వర్ష సూచన..

మొదటిపేజీ తరువాయి..

ఈదురుగాలులు కూడా వీస్తాయని ఆదివారం విడుదల చేసిన బులెటిన్‌లో స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే, ఆది, సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం ఉదయం ఉత్తర అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం, పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ఇది సోమవారం (సెప్టెంబర్ 21) నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా, మంగళవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. బుధవారం ఉదయానికి ఈ వాయుగుండం ఉత్తర ఆంధ్రప్రదేశ్-దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలోకి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో సెప్టెంబర్ 24న తెలంగాణలోని మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ ప్రత్యేకంగా హెచ్చరించింది. అలాగే ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల సహా మరికొన్ని జిల్లాల్లో గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇదిలా ఉండగా, దక్షిణ కోస్తాంధ్ర, దాని పరిసర పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ కేంద్రం వివరించింది. గడిచిన 24 గంటల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో అత్యధికంగా 13.9 సెం.మీ., ములుగు జిల్లా ఏటూరునాగారంలో 10.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. తాజా హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



## మహార్, కులం సర్టిఫికెట్ తహసిల్దార్ (ఎంఆర్ఓ)లె జారీ చేయాలి

- అంటూ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల
- మహర్ కులస్తుల సన్మానం



**ఖానాపూర్ సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** మహార్ కులస్తుల సర్టిఫికెట్ జారీలో అనేక ఇబ్బందులు తలెత్తుతూ స్థానిక ఎమ్మార్వో (తాసిల్దార్) నుండి కాకుండా ఆర్డీఓ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతున్న నేపథ్యంలో, వాటిని మండల స్థాయిలోనే ఎంఆర్ఓ (తహసీల్దార్) ద్వారా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ సమావేశంలో ఇటీవల ప్రభుత్వాన్ని కోరిన ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్‌ని ఈ ప్రాంత మహార్ కులస్తులు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. కుల ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రక్రియను సరళతరం చేయాలన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే మోహర్ కుల సర్టిఫికెట్ల జారీ మండల స్థాయిలోనే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రజలకు అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## బ్రెయిన్ ట్యూమర్ వ్యాధిగ్రస్తునికి 2 లక్షల 50 వేలఎల్ఓసి చేక్ అందజేసిన కాంగ్రెస్ శ్రేణులు



**ఖానాపూర్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ సహాయ సహకారాలతో ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్‌కు చెందిన పాల మల్లేష్ అనే బ్రెయిన్ ట్యూమర్ వ్యాధిగ్రస్తుని చికిత్సకు 2 లక్షల 50 వేల రూపాయల చెక్కును ఖానాపూర్ కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం అందేలా చొరవ చూపిన ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కి పాల మల్లేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని డీసీసీ ఉపాధ్యక్షులు రాజరాసత్యం భగవంతుని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నిమ్మల రమేష్, గుమ్ముల అశోక్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మాజీ కౌన్సిలర్ అమానుల్లా ఖాన్, వార్డ్ ఇంచార్జ్ కస్తూరి మహేందర్, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీపాద శేషాద్రి, నాయకులు లక్ష్మీపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి సమస్య అయినా వెంటనే స్పందించే స్వభావం ఎమ్మెల్యే దని అన్నారు.

## పిడుగుపాటుకు ఆరు చూడి గేదెలు మృతి

కౌట్ల.కె గ్రామంలో ఘటన.. బాధిత రైతులకు పరిహారం అందించాలని విజ్ఞప్తి.




**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ రూరల్ మండలంలోని కౌట్ల.కె గ్రామంలో ఆదివారం పిడుగుపాటుకు ఆరు గేదెలు మృతి చెందాయి. మృతి చెందిన గేదెలన్నీ చూడితో ఉన్నవే కావడంతో బాధిత రైతులు తీవ్రంగా నష్టపోయారు. స్థానికుల వివరాల ప్రకారం.. ఆదివారం కురిసిన వర్షంతో పాటు పిడుగు పడటంతో వేముల మోహన్‌కు చెందిన ఒక గేదె, కంకుడల చిన్నా బాపుకు చెందిన ఒక గేదె, వేముల నరేష్‌కు చెందిన రెండు గేదెలు, చాథీరి భీమన్నకు చెందిన ఒక గేదె, మీరా రాజేశ్వర్‌కు చెందిన ఒక గేదె మృతి చెందాయి. దీంతో మొత్తం ఆరు గేదెలు మృతి చెందినట్లు తెలిపారు.

చూడితో ఉన్న గేదెలు మృతి చెందడంతో రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని గ్రామస్తులు పేర్కొన్నారు. పిడుగుపాటు ఘటనపై సంబంధిత అధికారులు పరిశీలించి, నష్టపోయిన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన ఆర్థిక సహాయం అందించాలని బాధితులు కోరుతున్నారు.

## ఫిట్‌నెస్‌పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి

- ఫిట్ మంచిర్యాలలో భాగస్వాములు కావాలి
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి






**మంచిర్యాల, 20,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి) :** ఫిట్ ఇండియాలో భాగంగా ప్రతి ఒక్కరూ నిత్యం ఫిట్‌నెస్‌పై దృష్టి సారిస్తూ ఆరోగ్యంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సేవాభారతి రాష్ట్ర సభ్యులు రఘునాథ్ వెరబెల్లి పిలుపునిచ్చారు. సేవాభారతి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా నుంచి నిర్వహించిన 5కే/10కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. "ఫిట్ ఇండియా--ఫిట్ మంచిర్యాల" నినాదంతో నిర్వహించిన ఈ రన్‌లో యువతీ యువకులు, మహిళలు, వాకర్స్, రన్నర్స్, వైద్యులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఫిట్‌నెస్ ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం, నడక, రన్నింగ్ వంటి ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. 5కే/10కే రన్‌లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఫిట్ మంచిర్యాల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏకలవ్య ఆశ్రమం అధ్యక్షులు ఓడ్నాల లక్ష్మీనారాయణ, గాజుల ముఖేష్‌గౌడ్, కస్తూరి నాగరాజు, బోట్ల సత్యం, అమిరిశెట్టి రాజ్‌కుమార్, రంగ శ్రీశైలం, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, బియ్యాల సతీష్‌రావు, ఆకుల అశోక్‌వర్ధన్, ఆడే ప్రేమ్‌సింగ్, పచ్చ స్వప్నరాణి, బింగి ప్రవీణ్, నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోన్కల్‌లో పిడుగుపాటు

- భారీ శబ్దంతో ఉలిక్కిపడిన గ్రామస్తులు...
- చెట్టుకు నష్టం





**మామడ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా మామడ మండలం పోన్కల్ గ్రామంలో శనివారం పిడుగుపాటు చోటుచేసుకుంది. ఒక్కసారిగా భారీ శబ్దంతో పిడుగు పడటంతో గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. పిడుగుపాటు కారణంగా ఓ చెట్టు దెబ్బతిన్నట్లు స్థానికులు తెలిపారు. పిడుగు పడిన సమయంలో పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు సంభవించలేదని సమాచారం.

చెట్టుకు నష్టం వాటిల్లడంతో స్థానికులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వర్షాకాలంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పిడుగులు పడే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండకుండా సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని సూచించారు.

## జపాన్ పర్యటన ముగించుకుని వచ్చిన హెచ్‌ఎం జాడి శ్రీనివాస్‌కు ఘన సన్మానం..

- ఆదివారం సైతం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ప్రశంసలు..
- హాజరైన ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు



**ఖానాపూర్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ హై స్కూల్ కు చెందిన ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ విదేశాల్లోని విద్యా విధానాన్ని అధ్యయనం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లి విజయవంతంగా తిరిగి వచ్చిన సందర్భంగా మస్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్‌ను ఆదివారం పాఠశాల ఆవరణలో ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మానం చేసి అభినందించారు.

?ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకటరావు, జిల్లా అధ్యక్షులు భూక్య రాజేష్ నాయక్ మాట్లాడుతూ, జపాన్‌లోని అత్యున్నత విద్యా ప్రమాణాలు, ఆధునిక బోధనా పద్ధతులను పరిశీలించి వచ్చిన అనుభవాలను మన తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో అమలుపరిచి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో పేరుపొందిన మస్కాపూర్ పాఠశాల పనితీరు ఆదర్శమని కొనియాడారు. అంతేకాకుండా, ఆదివారం సెలవు రోజైనప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, తల్లిదండ్రుల అనుమతితో పదవ తరగతి విద్యార్థులకు ఇప్పటి నుండే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, కోశాధికారి రవినాయక్, ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య, రాపర్తి కిషన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపీఎఫ్ఓ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మంచిర్యాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల అర్ధనగ్న ప్రదర్శన
- కనీస పెన్షన్ రూ.15 వేలకు పెంచాలి
- వైద్య పరిమితి రూ.25 లక్షలకు పెంచాలి



**మంచిర్యాల, 20, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** కోల్‌మైన్స్ పెన్షన్‌దారులకు సంబంధించిన నిధుల దుర్వినియోగం, అక్రమ పెన్షన్ చెల్లింపుల వ్యవహారంలో బాధ్యులైన సీఎంపీఎఫ్ఓ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల పట్టణం లోని ఐబీ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి అర్ధనగ్న ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లడారు. ధన్‌బాద్‌లోని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ)లో రూ.3.64 కోట్లకు పైగా విలువైన అక్రమ పెన్షన్ చెల్లింపుల వ్యవహారంపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే అని , 2016 మార్చి నుంచి సెప్టెంబర్ వరకు 142 ఫేక్ పెన్షన్ క్లెయిమ్‌లను ప్రాసెస్ చేసి రూ.3,64,48,052 మొత్తాన్ని పెన్షన్ బకాయిల రూపంలో అక్రమంగా చెల్లించినట్లు దర్యాప్తు వివరాలు వెల్లడిస్తున్నాయన్నారు. ఈ వ్యవహారంలో మృతిచెందిన 127 మంది కార్మికుల పేర్లతో పాటు పదవీ విరమణ చేసిన 15 మంది కార్మికుల పేర్లను ఉపయోగించి నకిలీ పెన్షన్ క్లెయిమ్‌లు రూపొందించి, నకిలీ పత్రాలతో బ్యాంకు ఖాతాలు తెరిచి నెలవారీ పెన్షన్‌తో పాటు ఏకమొత్తం బకాయిలను జమ చేసి అక్రమంగా నగదు డ్రా చేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయని, ఈ కేసులో నలుగురు సీఎంపీఎఫ్ఓ సిబ్బందిపై సీబీఐ కేసు నమోదు చేసిందన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు, కోల్ మైన్స్ పెన్షన్‌దారులకు చెందాల్సిన నిధుల విషయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన అధికారులను ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చేసి, కేసులు నమోదు చేసి, అక్రమాలకు పాల్పడిన వారి ఆస్తులను జప్తు చేయాలని కోరారు. అదేవిధంగా గత 28 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్‌ను కరువు భత్యంతో కలిపి 50 శాతం పెంచాలని, కనీస పెన్షన్‌ను రూ.15 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పెన్షన్‌దారులు, వారి భార్యాభర్తలకు హెల్త్ కార్డుపై ప్రస్తుతం ఉన్న రూ.8 లక్షల వైద్య పరిమితిని రూ.25 లక్షలకు పెంచాలని, పెరిగిన గ్రాట్యుటీ సీలింగ్ ప్రకారం 2017 నుంచి రూ.20 లక్షలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న, ఉపాధ్యక్షులు ఏ. గంగయ్య, సదాశివచారి, కోశాధికారి బింగి రాజేశం, నాయకులు దేవులపల్లి రామస్వామి, జి.లక్ష్మీనారాయణ, శేషంకరావు, అడిగొప్పుల శంకర్, హనుమంతరావు, పి.శ్రీహరి, ఇరుకుళ్ల జనార్దన్, రేకుల పర్వతాలు, ఎం.డి. ముస్తాక్ అలీ, డి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "వేల కోట్ల అవినీతి అక్రమాలకు పాల్పడిన సీఎంపీఎఫ్ఓ అధికారులను ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చేయాలి.. వారి ఆస్తులను జప్తు చేయాలి", "సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి", "సింగరేణి అమరవీరులకు జోహార్లు" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలి

- జిల్లా సాహితీ సంరక్షణ సమితి - ఘనంగా 'ప్రసంగ చంద్రిక' పుస్తకావిష్కరణ



**మంచిర్యాల, 20, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** విశ్రాంత ఉపాధ్యాయిని, ప్రముఖ కవయిత్రి, జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఐవి సుబ్బాయమ్మ రచించిన ఎనిమిదవ కవన స్రవంతి 'ప్రసంగ చంద్రిక' పుస్తకాన్ని ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. చెన్నూర్ లోని స్నేహ ఇన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి జిల్లా సాహితీ సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, శతావధాని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల చెన్నూర్ ప్రిన్సిపాల్ డాక్టర్ మారేపల్లి వేంకట రమణ పట్వర్ధన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం విశ్రాంత సంచాలకులు (డైరెక్టర్) శ్రీ సుమనస్పతీ రెడ్డి, విశిష్ట అతిథిగా ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ప్రస్తుత సంచాలకులు కె. రామేశ్వర్, ఆకాశవాణి వ్యాఖ్యాత కట్ట లెనిన్ హాజరయ్యారు. సంస్థ అధ్యక్షులు దండనాయకుల వామన్ రావు, ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, విశ్రాంత రెవెన్యూ అధికారి మారేపల్లి వెంకట కిషన్ తదితరులు పాల్గొన్నారు. మహిళా కార్యదర్శి అడ్డగూరి శ్రీలక్ష్మి, పుస్తక సమీక్షకులు శ్రీ నోముల చంద్రశేఖర్, ప్రవచనకారులు పెండ్యాల కిషన్, జ్యోత్స్న చంద్ర, లక్ష్మణ్, బ్రహ్మయ్యాచార్య తదితరులు పాల్గొని పుస్తక విశిష్టతను వివరించారు. ఆకసం, అక్షయ సాహితీ సంస్థలకు చెందిన పలువురు కవులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. కవయిత్రి ఐవి సుబ్బాయమ్మ ఇప్పటికే ఏడు పుస్తకాలను రచించగా, 'ప్రసంగ చంద్రిక' ఆమె ఎనిమిదవ పుస్తకంగా వెలువడింది. ఈ గ్రంథంలో పదమూడు అంశాలను ప్రస్తావిస్తూ పర్వదినాల విశిష్టతతో పాటు ఆషాఢ, శ్రావణ మాసాల ప్రాధాన్యతను వివరించారు. ఉగాది, శ్రీరామనవమి, బతుకమ్మ, దీపావళి వంటి పండుగలతో పాటు మేడారం, సరస్వతీ నదీ పుష్కరాలకు సంబంధించిన అంశాలను కూడా పుస్తకంలో పొందుపరిచారు. ఆధునిక జీవితం ఎన్ని కొత్త పుంతలు తొక్కుతున్నప్పటికీ, మనం నడిచి వచ్చిన దారులను, పూర్వీకుల సంస్కృతి సంప్రదాయాలను మరచిపోకూడదనే సందేశాన్ని రచయిత్రి తన రచనల ద్వారా అందించారు. తరతరాలుగా వస్తున్న పండుగలు, వేడుకలు, జాతరల విశిష్టతను యువతకు పరిచయం చేస్తూ, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ సమసమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పలువురు కవులు, కళాకారులు, సాహిత్యాభిమానులు, బంధువులు హాజరై కవయిత్రి ఐవి సుబ్బాయమ్మను అభినందించారు. ఆమె కలం నుంచి మరిన్ని విలువైన సాహితీ గ్రంథాలు వెలువడాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సాహితీ సంరక్షణ సమితి పక్షాన రచయిత్రిని ఘనంగా సన్మానించారు

## గణనాథుల నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన వీడీసీ



**నేరడిగొండ, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో ప్రతిష్టించిన గణనాథుల నిమజ్జన ప్రక్రియను సురక్షితంగా, పవిత్రంగా నిర్వహించేందుకు కేటాయించిన స్థలాన్ని ఆదివారం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఏలేటి రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఆయనతో పాటు సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, వీడీసీ సభ్యులు లక్ష్మణ్ ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వీడీసీ అధ్యక్షులు ఏలేటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతీ ఏటా ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించిన గణపతి విగ్రహాలను ఎక్స్ రోడ్డు వంతెనపై నుంచి కిందకు పడేయడం అశుభకరమని, ఆ దృశ్యం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ దృష్ట్యా ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా నిమజ్జనం చేసుకునేందుకు ప్రత్యామ్నాయ స్థలాన్ని ఎంపిక చేశామని తెలిపారు. ఆదిలాబాద్ వెళ్లే రహదారిలో, లఖంపూర్ ఆశ్రమ పాఠశాల ఎడమ వైపు ఉన్న బస్సు షెల్టర్ కుడి పక్క నుండి నేరుగా నిమజ్జన స్థలానికి వాహనాలు వెళ్లేందుకు అనుకూలమైన మార్గం ఉందని వివరించారు. కావున గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు ఈ విషయాన్ని గమనించి, సూచించిన స్థలంలోనే విగ్రహాలను నిమజ్జనం చేసి సహకరించాలని కోరారు.

## విధులు సక్రమంగా నిర్వర్తిస్తేనే సమాజంలో గుర్తింపు



**దండేపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ఉద్యోగులు... నాయకులు ఎవరైనా బాధ్యతగా ఉంటూ సమాజం కోసం పాటుపడితేనే పది కాలాలపాటు సమాజం గుర్తుంచుకుంటుందని తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొలిశెట్టి రాజన్న, మున్నూరు కాపు మండల అధ్యక్షుడు జాబు సుగుణాకర్ పేర్కొన్నారు. ఇటీవల దండేపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ముత్యాల శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా పురస్కారం అందుకున్న అప్పాల మనోహర్, నిర్మల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన ఇప్ప లావణ్య, ఇటీవల పదవి విరమణ చేసిన ఉపాధ్యాయుడు కొండు రామన్నను సంగం ఆధ్వర్యంలో ఆదివారం దండేపల్లిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవార్డులు ఉద్యోగులపై మరింత బాధ్యతను పెంచాయని ఆ దిశగా కృషి చేస్తూ సంఘ బలోపేతానికి పాల్పడాలని కోరారు. సంఘ ప్రధాన కార్యదర్శి పోలంపల్లి శ్రీనివాస్, నాయకులు అన్నం సత్యనారాయణ, కొండు జనార్ధన్, బొలిశెట్టి బుచ్చన్న, గుర్రం గంగన్న, రాస శేఖర్, కల్లెం రాజన్న, పూరెళ్ళ నాగన్న, గాండ్ల సత్యనారాయణ, బక్కంశెట్టి వెంకటేష్, బొలిసెట్టి గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ వార్డు మెంబర్



**మంచిర్యాల, 20, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల నియోజక వర్గం దండేపల్లి మండలం పెద్దపేట్ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ 4వ వార్డు మెంబర్ బొడ్డు సత్యవతి--వెంకటేష్ దంపతులు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఆర్జీపీఆర్ఎస్ గడ్డం త్రిమూర్తి, గ్రామ నాయకులు బండారి వెంకటేష్, మల్లేష్, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత నిమజ్జనానికి ప్రజలు సహకరించాలి

- సిఐ రమణా మూర్తి
- గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సి.ఐ,ఎస్.ఐ



**జన్నారం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని పొన్కల్ మరియు కలమడుగు గ్రామాల్లో గణేష్ నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన ప్రదేశాలను లక్షెట్టిపేట్ సీఐ రమణ మూర్తి జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ తో కలిసి శనివారం సంయుక్తంగా సందర్శించి పరిశీలించారు.

నిమజ్జన ప్రదేశాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, బారికేడ్లు, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, రాకపోకలకు అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. చెరువులు, కుంటల వద్ద నీటి లోతు, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా సి.ఐ రమణ మూర్తి మాట్లాడుతూ గణేష్ నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేందుకు పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టిందని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని కోరారు.

మద్యం సేవించి నిమజ్జన ప్రదేశాల వద్దకు రావద్దని సూచించారు. నిమజ్జన సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు ఇచ్చే సూచనలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## భక్తిశ్రద్ధలతో జిల్లా ఎస్పీ కార్యాలయ గణేశుడి నిమజ్జనం

గద్వాల సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహానికి ఏడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఆదివారం ఘనంగా నిమజ్జన



కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జిల్లా పోలీసుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి ఊరేగింపుగా తరలించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు,సిబ్బంది భక్తిశ్రద్ధలతో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నరేష్,టి.వెంకటేష్,ఆర్ఎస్ఐ చంద్రకాంత్,పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘుపతి నాయుడు,జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రైతుల మొర..

### బాసు హనుమంతు నాయుడుకు గద్వాల రైతుల వినతి
### పంటలు ఎండిపోతున్నాయంటూ ఆవేదన
### సాగునీరు అందేలా పోరాడాలని విజ్ఞప్తి

గద్వాల( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 20:
గద్వాల మండల పరిధిలోని ఆయకట్టు రైతులు సాగునీటి సమస్యపై ఆదివారం బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాసు హనుమంతు నాయుడును ఆయన



నివాసంలో కలిసి తమ సమస్యలను వివరించారు.సకాలంలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, నీటి ఎద్దడితో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. "మా కోసం మీరు పోరాడాలి.మేమంతా మీకు అండగా ఉంటాం"అంటూ రైతులు బాసు హనుమంతు నాయుడును కోరారు. రైతుల సమస్యలను విన్న ఆయన, సాగునీరు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి,రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ తరఫున పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## రక్తదానం! మరొకరికి ప్రాణదానం!!

### రక్తదానంలో యువత ముందుకు రావాలి
### అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):
రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని,యువత క్తదానంచేయ డంపై మరిం త అవగాహన పెంచి, స్వచ్ఛంద రక్తదానానికి పెద్ద సంఖ్యలో ముందుకు






రావాలని అడిషనల్ ఎస్.పి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.నాగర్ కర్నూల్ ము న్సిపల్ పరిధిలోని కొల్లాపూర్ ఎక్స్‌రోడ్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నా గర్క ర్నూల్ సహకారంతో ఆదివారం కొల్లాపూర్ చౌరస్తాలోని వినాయక మండపం వద్ద స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ ఎస్.పి వెంకటేశ్వర్లు శిబిరాన్ని ప్రారంభించి ఈ సందర్భం గా మాట్లాడుతూ ప్రతిసంవత్సరం వినాయక మం డపం వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభి నందనీయమని,రక్తదానంతోపాటు నిత్య అన్నదా న కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ సేవలో కొ ల్లాపూర్ ఎక్స్ రోడ్ అసోసియేషన్ యువకులు ఆ దర్శంగా నిలుస్తున్నారని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొనాల న్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, ఆరో గ్యవంతులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడంతో అవసరమైన వారికి ప్రాణధాతలుగా నిలవవచ్చని రక్తదానంపట్ల ఉన్న అపోహలను తొలగించుకుని యువత మరింత ముందుకు రావాలన్నారు.నేడు నిర్వహింన రక్తదాన శిబిరంలో 38 యూనిట్ల రక్తా న్ని సేకరించినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపా రు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా చైర్మన్ సాయిబాబు, స్టేట్ మే నేజింగ్ కౌన్సిల్ సభ్యులు రమేష్ రెడ్డి,యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ దామగట్ల కుమార్,ట్రెజరర్ కృ ష్ణారావు పాల్గొన్నారు.కొల్లాపూర్ ఎక్స్ రోడ్ అసోసి యేషన్ ప్రతినిధులు శివశంకర్ రెడ్డి,వరుణ్, సందీ ప్ రెడ్డి,లక్ష్మారెడ్డి,అరుణ్ సాయి,నర్సింహా,అమరేం దర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాజులపేటలో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ఆలంపూర్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం లో గాజులపేట లో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం గణపతి విగ్రహాన్ని దర్శించుకున్న.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షా వలి ఆచారి, సింగిల్ విండో ప్రస్తుత మాజీ చైర్మన్ లు.. పోతుల మధుసూదన్ రెడ్డి, సంకాపురం రాముడు.. తదితరులు పాల్గొన్నారు



# గణేష్ నిమజ్జనంలో డీజేలు నిషేధం..!

### – శబ్ద కాలుష్యానికి చెక్.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
### – శాంతియుతంగా నిమజ్జన వేడుకలు నిర్వహించాలి: ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
గణేష్ నిమజ్జన వేడుకల సందర్భంగా శబ్ద కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు గాను మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ కఠిన నిబంధనలు అమలు చేయనుంది. నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి ఉండదని జిల్లా ఎస్పీ దరావత్ జానకిస్పష్టం చేశారు.
ప్రజల శాంతి భద్రతలు, ఆరోగ్యం, ట్రాఫిక్ నియంత్రణను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శబ్ద కాలుష్య నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పులు, ఆదేశాలు మరియు అమలులో ఉన్న చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా డీజే ల వినియోగాన్ని అనుమతించబోమని పేర్కొన్నారు. అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేయడం, అధిక శబ్దంతో ప్రజలకు అసౌకర్యం కలిగించడం లేదా పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించడం జరిగితే ఉత్సవ నిర్వాహకులు, డీజే ఆపరేటర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

**చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ:**

అధిక శబ్దం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు, ఇతర సున్నిత వర్గాల ప్రజలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని పోలీసు శాఖ పేర్కొంది. ఇటీవల నిమజ్జన



వేడుకల్లో భారీ శబ్దం, జనసమ్మర్ధం కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తిన ఘటనలపై వార్తలు వచ్చిన నేపథ్యంలో ప్రజలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది.

**నిర్వాహకులకు పోలీసుల కీలక సూచనలు:**

పోలీసుల సూచించిన నిమజ్జన మార్గం, సమయాలను తప్పనిసరిగా పాటించాలి. ఊరేగింపులో శాంతిభద్రతల పరిరక్షణకు స్వచ్ఛంద సేవకులను ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ వైర్లు, ట్రాఫిక్, అత్యవసర వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలి. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం, ఇతరులకు ఇబ్బంది కలిగించడం, పోలీసులతో వాగ్వాదానికి దిగడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి. అనుమతి లేని డీజే లు లేదా అధిక శబ్దాన్ని కలిగించే సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయకూడదు.

**అనుమానాస్పద పరిస్థితులపై వెంటనే సమాచారం:**

నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా అవాంఛనీయ పరిస్థితులు కనిపిస్తే వెంటనే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ 8712659360 లేదా అత్యవసర సేవల కోసం 112కు సమాచారం అందించాలని కోరారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా జిల్లా పోలీసు శాఖ అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపడుతోందని ఎస్పీ డి.జానకి తెలిపారు. ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి నిబంధనలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## పెద్ద చింతరేవులలో వైభవంగా జగన్నాథ దాసుల ఆరాధన

గద్వాల సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవులలో 15వ,శతాబ్దానికి చెందిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఉడిపి,పాలిమార్ మఠాల పీఠాధిపతుల ఆధ్వర్యంలో జగన్నాథ దాసుల ఆరాధన కార్యక్రమాన్ని వైభవంగా



నిర్వహించారు.ఉడిపి,పాలిమార్ మఠాధిపతులు శ్రీ 1008 శ్రీ విద్యాధీశ తీర్థ శ్రీపాదులు,శ్రీ 1008 శ్రీ విద్యారాజేశ్వర తీర్థ శ్రీపాదులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆంజనేయస్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నవగ్రహ,పవమాన హోమాలతో పాటు ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం సీతా సమేత మూలరాముల స్వామివారికి పీఠాధిపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి అన్నప్రసాద ట్రస్ట్ సత్రంలో ఆదివారం జగన్నాథ దాసుల వారి ఆరాధన పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవా చార్యులు తెలిపారు.మధ్వ సంప్రదాయంలో జగన్నాథ దాసుల ఆరాధనకు విశిష్ట స్థానం ఉందన్నారు.ఈ సందర్భంగా పీఠాధిప తులు జగన్నాథ దాసుల పూర్వ వైభవం,వారి ఆధ్యాత్మిక విశిష్టతను వివరించారు.దాసుల కీర్తనలు,హరికథ అమృతసార పారాయణం,విష్ణు నామస్మరణ,భజనల ద్వారా భక్తులు జగన్నాథ దాసులను స్మరించుకుంటున్నారని తెలిపారు.ఆదివారం కావడంతో బెంగళూరు,హైదరాబాద్,ఉడిపి,మంగళూరు



తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.కార్యక్రమం అనంతరం స్వామివారికి నివేదించిన ప్రత్యేక ప్రసాదాలతో పాటు పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆద్య వామనాచారి,ఆద్య కిష్టాచారి,ఆద్య మద్వాచారి తదితరులు,మహిళా భక్తులు,పెద్ద సంఖ్యలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఉడిపి పీఠాధిపతుల చాతుర్మాస దీక్షలు ఈ నెల 25 వరకు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వనపర్తి నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు..

### – అథ్లెటిక్స్ ఎంపికలో 200 మంది ప్రతిభ
### – రాష్ట్ర పోటీలకు వనపర్తి జిల్లా జట్టు ఎంపిక

వనపర్తి, సెప్టెంబరు 20 (ప్రజాజ్యోతి):
వనపర్తి జిల్లా అథ్లెట్లు గతంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించారని, అదే స్ఫూర్తితో ప్రస్తుత క్రీడాకారులు





రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి శ్రీధర్ ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు వనపర్తి జిల్లా జట్టును ఎంపిక చేసేందుకు జిల్లా స్థాయి సెలెక్షన్స్ ఆదివారం స్థానిక డాక్టర్ బాలకృష్ణయ్య స్టేడియం మైదానంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 200 మంది అథ్లెట్లు ఎంపికల్లో పాల్గొన్నారు. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో జరగనున్న 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్–2026 పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులను ఈ ఎంపికల ద్వారా ఖరారు చేయనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందిమల్ల శ్రీకాంత్ తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై అథ్లెట్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు ఈవెంట్లలో సాధనతోపాటు శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లా అథ్లెట్లు గతంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించారని, అదే స్ఫూర్తితో ప్రస్తుత క్రీడాకారులు రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ పీడీగా అవార్డు పొందిన నందిమల్ల శ్రీకాంత్‌ను వాకిటి శ్రీధర్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎండీ షంషీర్ అలీ, సీనియర్ ప్లేయర్ అహ్మద్, పీడీ నందన్, పీఈటీలు జబ్బార్, మహేశ్, ఉమాశంకర్, దామోదర్, అజయ్, వహీద్, గోవింద్, మాలతి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

### – పేరూరు, వెంకంపల్లిలో గణపతి మండపాల సందర్శన.. ప్రత్యేక పూజలు

మహబూబ్ నగర్ సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ):



కౌకుంట్ల మండలంలోని పేరూరు, వెంకంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు గణపతి మండపాలను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో గణపతి మండపాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆల వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేలా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో దేవరకద్ర నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా గణనాథుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గణపతి ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులతో దేవరకద్రకు మహర్దశ

### - రూ.134.98 కోట్లతో హెచ్ ఏ ఎం రోడ్డు.. రూ.40 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి
### - మూడు మండలాల్లో రూ.48 కోట్లతో సమీకృత కార్యాలయ సముదాయాలు
### - కురుమూర్తి ఘాట్ రోడ్డు పనుల పరిశీలన: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యంతో అభివృద్ధి పనులు చేపడుతోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం మీనుగోనిపల్లిలో రూ.134.98 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న హెచ్ ఏ ఎం రోడ్డు పనులకు, కౌకుంట్ల మండలం ముచ్చింతలలో రూ.40 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.
కౌకుంట్ల, మూసాపేట, మదనాపూర్ మండలాల్లో ఒక్కొక్కటి రూ.16 కోట్ల చొప్పున మొత్తం రూ.48 కోట్లతో సమీకృత మండల కార్యాలయ సముదాయాలు



నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. దసరా సందర్భంగా శంకుస్థాపనలు పూర్తి చేసి, నవంబర్ మొదటి వారంలో నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దేవరకద్ర మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థలంపై కూడా చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యామ్నాయ స్థలానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌ను మంత్రి కోరారు.
కురుమూర్తి స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ఘాట్ రోడ్డు పనులను వేగవంతం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. భక్తుల సౌకర్యార్థం గెస్ట్‌హౌస్‌లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. దేవరకద్ర ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురానున్న బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ప్రాజెక్టు కోసం భూములు ఇస్తున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తున్నట్లు చెప్పారు. రైతులకు నష్టం



కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దేవరకద్రలో రూ.100 కోట్లకు పైగా వ్యయంతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కోర్టు భవనాలు, డిగ్రీ కళాశాల, మదనాపురం వద్ద రూ.6 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయని గత పాలకులు చెప్పిన విషయం వాస్తవం కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.
నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. రైతులకు నీటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని తెలిపారు. కృష్ణా నదిలో నీటి లభ్యత తగ్గిందని, జూరాల నుంచి వచ్చే నీరు రామన్‌పాడు, కోయిల్‌సాగర్, మక్తల్, పాలమూరు, కొల్లాపూర్ ప్రాంతాలకు కీలకమని చెప్పారు. రానున్న నెలల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతులు, ప్రజలు నీటిని జాగ్రత్తగా వినియోగించాలని కోరారు.
తాగునీటిని కాపాడుకోకపోతే భవిష్యత్‌లో మనుషులతో పాటు పశువులు, పక్షులు, ఇతర జీవులకు కూడా నీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నీటి సమస్యపై రాజకీయాలకు తావివ్వకుండా అందరూ సంయమనంతో వ్యవహరించాలని కోరారు. దేవరకద్ర నియోజకవర్గంలో గత ప్రభుత్వం రహదారుల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించిందని ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. కురుమూర్తి ఘాట్ రోడ్డు పనులు సుమారు రూ.110 కోట్లతో కొనసాగుతున్నాయని తెలిపారు. మదనాపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని రూ.6 కోట్లతో పూర్తి చేసి ప్రారంభించనున్నట్లు చెప్పారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ దరావత్ జానకి, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు శ్రీను మృతికి పార్టీ శ్రేణుల నివాళి

బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



**దేవరుప్పుల, సెప్టెంబరు 20 (ప్రజాజ్యోతి):** మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు గనుపాక శ్రీను అనారోగ్యంతో మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి.ఆయన మృతి కుటుంబానికి,పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.ఈ విషాద వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆదివారం శ్రీను భౌతికకాయాన్ని సందర్శించిన గ్రామ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి,కష్టకాలంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పానుగంటి గిరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు, ఉపసర్పంచ్ చంద్రగిరి సంపత్, వార్డు సభ్యులు నాయకపు రచన శేఖర్ గౌడ్, గోడిశాల వరలక్ష్మి, మామిండ్ల యాదగిరి, రానా జ్యోతి, పార్టీ సీనియర్ నాయకులు చంద్రగిరి కొమురయ్య, బబ్బూరి శ్రీహరి, కరిపోతుల సత్తయ్య, బోరం నరేందర్ రెడ్డి, పెద్దగోని శ్రీనివాస్, మునుగొండ రాములు, గనుపాక నరసయ్య, గనుపాక రవి, గనుపాక కరుణాకర్, జోగు మహేందర్, కర్రె కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## మహాగణపతికి ప్రత్యేక హోమం..

- ఘనంగా అన్నప్రసాదం..



**పరకాల సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** పరకాల మండలంలోని అలియాబాద్ గ్రామంలో బొడ్రాయి యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మహాగణపతికి ప్రత్యేక హోమం నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం భక్తులు, గ్రామస్థులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాన్ని బొడ్రాయి యూత్ సభ్యులు, గ్రామస్థులు విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ శతరాశి సనత్ పటేల్ వార్డు మెంబెర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత పోలీస్ ఉద్యోగ కోచింగ్‌కు స్క్రీనింగ్ టెస్ట్..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అందించనున్న ఉచిత కోచింగ్ కోసం ఆదివారం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. ఈ స్క్రీనింగ్ టెస్ట్‌కు ఆన్‌లైన్‌లో మొత్తం 1,966 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 975 మంది హాజరయ్యారు. దీంతో హాజరు శాతం 54.07 శాతంగా నమోదైంది. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాలను డీసీపీలు సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా తీసుకున్న చర్యలను పర్యవేక్షించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

## బాధిత కుటుంబానికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోతన క్లాసుమేట్ చందు పర్వాతలు తల్లి చందు మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ తరపున 50 కేజీ ల బియ్యం.ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన వారిలో వారి స్నేహితులు గజావెల్లి ప్రసాద్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ చేరాలుకు ఎమ్మెల్యే నివాళి



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మద్దునూరి చేరాలు మృతి చెందారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేరాలు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం చేరాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గ్రామాభివృద్ధికి మాజీ సర్పం చ్‌గా చేరాలు అందించిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకు న్నారు. ఆయన మృతి గ్రామానికి, ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. చేరాలు ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేణుకుంట్ల అశోక్, ఆత్మకూరు మార్కెట్ ఉపాధ్యక్షుడు తిరుపతి, మాజీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల మహేందర్, కార్యదర్శి బండ చంటి రెడ్డి, అనంతసాగర్ సర్పంచ్ రామంచ వెన్నెల దయా కర్, మడిపల్లి మాజీ సర్పంచ్ చిర్ర విజయ్‌గౌడ్, 65వ డివిజన్ అధ్యక్షుడు నేదునూరి సునీల్, 66వ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, సీతంపేట సీనియర్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి, ఐలన్న, వెంకటస్వామి, సురేందర్‌రెడ్డి, జొన్న రవీందర్, వాసికుల శ్రీనివాస్, జన్ను అశోక్, రణధీర్, సదానందం, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ నిమజ్జనంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలి

- భద్రతా నిబంధనలు పాటిస్తూ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి..
- కాటారం సీఐ నాగార్జున రావు



**కాటారం, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి :** గణేశ్ నిమజ్జనోత్సవాల సంద ర్భంగా భక్తులు, నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలని కాటారం సీఐ నాగార్జున రావు సూచించారు. మండలవ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్న నేపథ్యంలో నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేం దుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. విగ్రహాలను తరలించే వాహనాల సామర్థ్యాన్ని ముందుగానే పరిశీలించాలని, అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమిం చుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, శోభా యాత్రలో పాల్గొనడం చేయరాదన్నారు. పోలీసుల సూచనలను పాటిస్తూ నిర్దేశిత మార్గాల్లోనే శోభాయాత్ర కొనసాగించాలని తెలిపారు. విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరుల్లో నిమజ్జనం సమయంలో చిన్నారులను నీటికి దూరంగా ఉంచాలని, ఈత రానివారు నీటిలోకి దిగరాదని హెచ్చరించారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని సీఐ నాగార్జున రావు కోరారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## జిల్లాలో 17 నూతన మీ-సేవా కేంద్రాల ఏర్పాటుకు నియామక పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో 17 నూతన మీ-సేవా కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఆదివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యవేక్షణలో రాత పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించారు. ఈ నియామక ప్రక్రియకు మొత్తం 663 దరఖాస్తులు రాగా, పరిశీలన అనంతరం 638 మంది అభ్యర్థులు పరీక్షకు అర్హులుగా ఎంపిక య్యారు. పరీక్షకు అర్హత పొందిన 638 మందిలో 584 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా, 54 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీ సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


## రిస్వి ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని బహుమతులను అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్



**రాయపర్తి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఈరసారపు కిరణ్ వాళ్ళ అన్న కూతురు రిస్వి సారి ఫంక్షన్ లో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాల్గొని ఎస్సార్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున పట్టు వస్త్రాలు అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించిన పరుపాటి యాదవ రెడ్డి, లేతకుల రంగారెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, గాడిపెల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష గరికలతో గణనాథుడికి విశేష పూజలు

- భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన నీరజ -నవీన్‌కుమార్, పావని--అంజయ్య దంపతులు



**కాటారం, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:** గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాటారం మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో వినాయకుడికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఒక లక్ష గరికలను సమర్పించి విశేష పూజలు, అర్చనలు చేశారు. గరికలతో గణపతిని అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మద్ది నీరజ--నవీన్‌కుమార్, బీరెల్లి పావని--అంజయ్య దంపతులు పాల్గొని స్వామివారికి గరికలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొబ్బరికాయలు, పండ్లు, పుష్పాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గణేశుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తుల జై గణేశా నామస్మరణతో మార్మోగింది. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## బీఆర్ఎస్‌కు మరో షాక్.. కాంగ్రెస్‌లో చేరిన వరికోల్ నాయకులు..





**పరకాల, సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన దాదాపు 50 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హనుమకొండ భవానీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం క్రమంగా పెరుగుతోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి స్పందన లభిస్తోందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఎమ్మెల్యే విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పాలన కొనసాగిస్తోందని తెలిపారు. వరికోల్ గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## తాడిచర్లలో గణేశ్ లడ్డూకు భలే డిమాండ్..

రూ.1.02 లక్షలకు లడ్డూను దక్కించుకున్న ఏఎంఆర్ జేఎంఈలు



**మల్హర్, సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని తాడిచర్లలోని ఏఎంఆర్ కంపెనీలో నిర్వహించిన గణేశ్ లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. కంపెనీకి చెందిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్లు (జేఎంఈలు) వేలంలో ఉత్సాహంగా పాల్గొని పోటాపోటీగా వేలం పాట పాడారు. చివరకు రూ.1.02 లక్షల అత్యధిక ధర పలకడంతో జేఎంఈల బృందం గణేశ్ లడ్డూను కైవసం చేసుకుంది. వేలం పాట సందర్భంగా ఉద్యోగులు, సిబ్బందిలో ఉత్సాహం నెలకొంది. కార్యక్రమానికి కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మూర్తి, మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్‌బాబు హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం ఉద్యోగుల మధ్య ఐక్యత, సోదరభావాన్ని చాటుతూ భక్తిశ్రద్ధలతో సాగింది.

## పాము కాటుకు పాడి గేదె మృతి

ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకోలు



**దేవరుప్పుల, సెప్టెంబరు 20 (ప్రజాజ్యోతి):** పాము కాటుకు గురై పాడి గేదె మృతి చెందిన ఘటన దేవరుప్పుల మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని కొత్తకాలనీకి చెందిన తోటకూర సోమయ్య, తండ్రి ఐలయ్యకు చెందిన పాడి గేదె ఆదివారం ఉదయం దొడ్డి వద్ద మృతి చెంది కనిపించింది. పాముకాటుతోనే గేదె మృతి చెందినట్లు రైతు తెలిపారు. పాడి గేదెపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నా మని సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారులు సంఘ టనను పరిశీలించి, నిబంధనల ప్రకారం ప్రభుత్వ పరిహారం అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

## పోలీసు పోటీ పరీక్షకు 368 మంది హాజరు



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** పోలీసు ఉద్యోగాల పోటీ పరీక్షకు అభ్యర్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. భీమారంలోని ఎస్‌వీఎస్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పోలీసు నియామక పోటీ పరీక్షకు మొత్తం 794 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. వీరిలో 368 మంది పరీక్షకు హాజరయ్యారు. హాజరైన వారిలో 270 మంది పురుషులు, 98 మంది మహిళలు ఉన్నారు. నమోదైన అభ్యర్థుల్లో 46 శాతం మంది పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు చేశారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులను నిబంధనల ప్రకారం పరిశీలించి కేంద్రంలోకి అనుమతించారు. పరీక్ష ప్రశాంత వాతావరణంలో కొనసాగినట్లు కేయూసీ పోలీస్‌స్టేషన్ అధికారి తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పర్యవేక్షించారు.

## ఇందిరా కాలనీలో ఘనంగా మహా అన్నదానం



**మంగపేట, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** మంగపేట మండలం కమలాపురం పరిధిలోని ఇందిరా కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.స్థానిక దాతల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. కాలనీతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు నాలుగు వందల మంది భక్తులకు, ప్రజలకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు లింగంపల్లి శ్రీనివాసరావు, చందర్ రావు, పోలసాని శ్రీనివాస రెడ్డి, వేముల బాపు రావు, మారం దేవేందర్ రెడ్డి, వడ్లకొండ నరేష్, అలవాల రవి, శివా రెడ్డి, పున్నం రెడ్డి, వెలిగేటి ముకేశ్ తో పాటు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గనుపాక శ్రీనివాస్ మృతికి బీఆర్ఎస్ నేతల నివాళి

పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి.. కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**దేవరుప్పుల, సెప్టెంబరు 20 (ప్రజాజ్యోతి):** పెద్దమడూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గనుపాక శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ పార్టీకి అందించిన సేవలను నాయకులు గుర్తుచేసుకుంటూ,ఆయన మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి,అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు,గ్రామ సర్పంచ్ పానుగంటి గిరి,ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు,గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సుంకరి కేసయ్య మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళి

నల్లగొండ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి): నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలం బొప్పారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ సుంకరి కేసయ్య మృతి చెందారు. ఆయన తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



సుంకరి జనార్ధన్ తండ్రి. కేసయ్య మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.
ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చల్ల జీవన్ రెడ్డి, బొప్పారం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు కుంభం శివయ్య, కేతేపల్లి మాజీ ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, నకిరేకల్ మాజీ మార్కెట్ డైరెక్టర్ కప్పల సైదులు, కోట్ల బాబు, సర్పంచ్ చింత వెంకన్న, ఏర్పుల చౌడయ్య, సుధాకర్ రెడ్డి, ఆదాసు వెంకన్న, అక్కనపల్లి సోమన్న తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## పరెడ్డిగూడెంలో వైభవంగా గణపతి పూజలు

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్థులు

గరిడేపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి): పరెడ్డిగూడెంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా అంబటి బాల్‌రెడ్డి–సావిత్రమ్మ దంపతులు,లక్కమల్ల రాములు –సైదమ్మ దంపతులతో పాటు ఉపేందర్



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ధూప దీప నైవేద్యాలు సమర్పించి గ్రామాభివృద్ధి,ప్రజలందరి సుఖసంతోషాలు,ఆయురారో గ్యాల కోసం ప్రార్థించారు.ఫ్రెండ్స్ యూత్ కమిటీ ప్రతినిధులు అనంతు వీరబాబు,నర్సింగ్ బాలకృష్ణ,అనంతు సాయి, నర్సింగ్ విజయ్‌కృష్ణతో పాటు అనంతు వీరబాబు కుటుంబ సభ్యులు,పిల్లలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉత్సవా ల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా యూత్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## మహాసభలను జయప్రదం చేయాలి

గరిడేపల్లి,సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి): ఖమ్మంలో ఈ నెల 28,29,30 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీ య మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి మేకల కనకారావు పిలుపునిచ్చారు.వెలిదండ గ్రామంలో మహాసభల




గోడపత్రిక లను ఆవిష్కరించి మాట్లాడారు. రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని, యూరియా యాప్‌ను రద్దు చేసి రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ రుణాల మాఫీకి ప్రాధాన్యం ఇస్తున్న కేంద్రం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన రైతు బీమాను వెంటనే పునరుద్ధరిం చాలని కోరారు.మహాసభలకు రైతులు,కూలీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో సంఘం గ్రామ కార్యదర్శి చిన్నగాని పెద్ద సాంబయ్య, నాయకులు తాళ్లూరి చిన్న సూర్యం,చెనగాని లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కుంచం గిరికి చిన్ననాటి మిత్రుల ఆపన్నహస్తం

మల్లేపల్లి, సెప్టెంబర్ 20,(ప్రజాజ్యోతి): చింతకుంట్ల గ్రామానికి చెందిన కుంచం గిరి, సన్నాఫ్ వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆయన చిన్ననాటి మిత్రులు మానవత్వంతో స్పందించారు. గిరి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మిత్రులంతా కలిసి



ఆయనకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో చిన్ననాటి మిత్రులందరూ కలిసి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గిరికి వైద్య ఖర్చుల విషయంలో కొంతమేరకు సహాయపడాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సాయం చేసినట్లు మిత్రులు తెలిపారు. చిన్ననాటి నుంచి కలిసి పెరిగిన తమ మిత్రుడు అనారోగ్యానికి గురైన సమయంలో అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. కుంచం గిరి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. అవసరమైన సమయంలో తోటి మిత్రులకు అండగా నిలవడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చని తెలిపారు. గిరి కుటుంబానికి ధైర్యం కల్పిస్తూ, భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.చిన్ననాటి మిత్రులు కలిసి రూ.25 వేల ఆర్థిక సాయం అందించడం పట్ల కుంచం గిరి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో మిత్రులు చూపిన ఆప్యాయత, మానవత్వం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్, అరవింద్, సంతోష్, మణికంఠ, సామ్యూల్, బేబీ, మహేశ్, జగన్, సాయికృష్ణ, మహేందర్, నికిత, వినీష, గిరిబాబు, వెంకటేష్, ప్రకాష్, శివాని, మహేశ్ తదితర చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

# 8 గంటలే కరెంటు సరఫరా... ఎండుతున్న పైర్లు

- అన్నదాతలకు తప్పని అవస్థలు
- నిత్యం కరెంటు కోతలు జనం విలవిల
- అధికారులు స్పందించాలని అంటున్న రైతులు వినియోగదారులు
- వానలు లేక కరెంటు రాక

ఆలేరు సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి) వానలు పడక అన్నదాతలకు కన్నీరు కరువవు తుంది. ఖరీఫ్ పంట ఆరంభం నుంచి వర్షా బావ పరిస్థితులు ఎల్ నీఓ ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటి పోగా మరోవైపు విద్యుత్ కోతలు రైతుల ఆశలను నిలువుగా దహించి వేస్తున్నాయి. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని ప్రకటన గుప్పిస్తున్న క్షేత్రస్థాయిలో మాత్రం వ్యవసాయ బోర్లకు కేవలం ఎనిమిది గంటలే త్రీ పేస్ కరెంటు అందుతుండడంతో వరి పంట పొలాలు కళ్ళముందే ఎండిపోతున్నాయి. పెట్టిన పెట్టుబడులు రాక ఆరుతడి నీరు అందక దిగుబడి పడిపోయే ప్రమాదం ముంచుకు రావడంతో రైతులు తీవ్ర చెందుతూ ఆందోళన బాట పట్టింది. మరోవైపు పట్టణ గ్రామాలలో తరచుగా ట్రిప్పింగులు, లో వోల్టేజీలు , సమస్యలతో గృహ వినియోగదారులు చిరు వ్యాపారులు నానా అవస్థలు పడుతున్నారు. సెప్టెంబర్ వచ్చిన రైతులు ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. పంటలను కాపాడుకునేందుకు బోరు బావులపై ఆధార పడదామంటే నిత్యం విద్యుత్ సరఫరాలో అంతరాయం కోతలు వెలువడుతున్నాయి. దీంతో ఆలేరు పట్టణంతోపాటు గ్రామాలలో రైతుల పరిస్థితి అగమై గోచరంగా మారింది. ప్రభుత్వం నిరంతర విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం వ్యవసాయ బోరుబావులకు నిత్యం 7 నుండి 8 గంటల కరెంటు వస్తుందని



రైతులు ఆవేదన తో బాధ వెలుబుచున్నారు. ఎండిపోతున్న పైర్లు.. దిగు బడుపై ఆందోళన వర్షాధారంపై ఆధారపడి ఆలేరు మండలంలో వరి కంది పత్తి మొక్కజొన్న తదితర పంటలను రైతులు ఎక్కువగా సాగు చేస్తారు. సాగుబడి ఖర్చులు పెరిగిపోయిన ప్రస్తుత తరుణంలో వరి కలుపు దశలో ఉండగా నీరు అందగా పంటలు కళ్ళముందే ఎండిపోతున్నాయి. నిర్ణీత సమయంలో కరెంటు రాకపోవడం వచ్చిన తరచూ ట్రిప్పింగ్ అవడం లో వోల్టేజ్ సమస్యల కారణంగా మోటర్లు పనిచేయక ఆరుతడి నీటికే అందాల్సి వస్తుందని దీనివల్ల దిగుబడులు భారీగా పడిపోతాయని రైతులు వాపోతున్నారు. సరపర సరిగా లేకపోవ డంతో కొలనుపాక టంగుటూరు గ్రామాల రైతులు చేపట్టిన రాస్తారోకో ఇక్కడి సమస్య తీవ్రతకు అద్దం పడుతుంది.
రోజుకు 10 నుండి 20 సార్లు విద్యుత్ సరఫరా నిలిపివేత
పట్టణంతోపాటు గ్రామాలలో విద్యుత్ కోతలు విపరీతంగా ఉన్నాయి. రోజుకు 10 నుండి 20 సార్లు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు రైతులు అధికారులకు ఫోన్ చేస్తే లైను క్లియరెన్స్ లేదు అని సాకు చెబుతున్నారు. ఎల్సి పేరుతో గంటల తరబడి జాప్యం చేస్తున్నారని మండిపడు తున్నారు. రాత్రి వేళలో విద్యుత్ నిలిపివేయడంతో ఉక్కపోతతో చిన్నపిల్లలు వృద్ధులు అల్లాడిపోతు న్నారు. సమాచారం లేకుండా కోతలు విధించడంతో చిరు వ్యాపారులు సైతం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర మరమతులు ఉంటే ముందే సమాచారం ఇవ్వాలని రైతులు వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.
18 గంటలు త్రీఫేస్ కరెంటు అందించాలి రైతు సంఘం ఆలేరు మండల అధ్యక్షులు పిక్క గణేష్
ఏలినీనో ప్రభావం వల్ల పంటలు మొత్తం ఎండిపో



తున్నాయి. గత ప్రభుత్వం 18 గంటల త్రీఫేస్ కరెంటు ఇవ్వడంతో వరి పంట లు రైతులు విస్తీర్ణం ఎక్కువ చేశారు. గతంలో వర్షాలు ఉండడం వల్ల నీరు అధికంగా ఉండి పంటలు బాగా పండాయి. ఈ సంవత్సరం ఏల్ నీ ఓ ప్రభావం ఎక్కువగా ఉండడం దానికి తోడు కరెంటు లేకపోవడం వల్ల పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గతంలో లాగా 18 గంటల కరెంటు త్రీఫేస్ ఇవ్వాలని రైతులు కోరుకుంటున్నారు

## ఇద్దమ్మ తల్లి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి: దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

పి ఏ పల్లి, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి) : ప్రతి ఒక్కరూ ఇద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ మాజీ శాసనస భ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం పీ ఏ పల్లి మండలం



వద్దిపట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఇద్దమ్మ తల్లి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని పిలుపుని చ్చారు. దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. వద్దిపట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన అమ్మవారి దేవాలయ ప్రాంగణం నిత్యం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలంద రికీ ఇద్దమ్మ తల్లి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆయన అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ భీల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, స్థానిక సర్పంచ్ రైనబోయిన శ్రీను, రెటినేని ముత్యపు రావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి పరమేష్, గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, దుగ్యాల సర్పంచ్ నగేష్, పడమటితండ సర్పంచ్ రమావత్ కిషన్




నాయక్, అర్వపల్లి నర్సింహ, మద సుధాకర్ గౌడ్, బొద్దుపల్లి మహేందర్, గోలి గిరి, శ్రీను నాయక్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఆర్ఎంపిల నయాదందా

### పల్లెప్రజల ప్రాణాలతో శంకర్ దాదాల చెలగాటం

చింతపల్లి సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి) సరైన అర్హత లేకున్నా గ్రామాల్లో వైద్యం అందిస్తున్న నకిలీ డాక్టర్లు పుట్టగొడు గుల్లా పుట్టుకొస్తున్నారు.గ్రామాల నుండి చిన్నపాటి దవాఖానలను తలపించేలా క్లినిక్ లను ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్యం అందించడంతో తీవ్ర విమర్శలకు దారితీస్తుంది.ఈ నకిలీ




ఒక్కొసమయంలో సరైన రవాణాసౌ కర్యం లేక నకిలీ శంకర్ దాదాల దగ్గరనే ప్రజలు వైద్యం చేయించుకుం టున్నారు.కేవలం కంపౌండర్లుగా పనిచేసిన అనుభవంతోనే గ్రామాల్లో క్లినిక్ లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో అడుకుంటున్నారు.చింతపల్లి మండలంలోని పలు గ్రామాలల్లో ఎలాంటి వైద్య అర్హత లేకుండా వైద్యులు అవసరం లేని సందర్భాల్లో అధిక మోతాదులో యాంటీబయోటిక్స్,స్టెరాయిడ్స్ వాడుతూ ప్రజల బ్రతుకుల మీద మట్టి జల్లుతూ వారి జేబులు నింపుకుంటు న్నారు.ప్రజారోగ్యానికి హాని కలిగించే ఈ చర్యలు అత్యంత ప్రమాదకారమని అధికారులు హెచ్చరిస్తున్న దళారి దాదాల ఆగడాలకు అంతేలేదు.టిజి ఎంసి అధికారులు స్పష్టంచేసే విషయం ఏమిటంటే (ఆర్.ఎం.పి,పి.ఏంపి)లకు అల్లోపతి వైద్యం చేసే అర్హత లేదని,ఇంజక్షన్ లు వేయడం, సెలైన్స్ పెట్టడం,ల్యాబ్స్ టెస్టులు చేయడం,బెడ్స్ ఏర్పాటు చేయడం వీరి పరిధిలోకి రావని హెచ్చరిస్తున్న నకిలీ డాక్టర్ల ఆగడాలకు అవధులు లేకుండా పోయింది.గ్రామీణ ప్రాంతంలో సేవము సుగులో కొంతమంది కేటుగాళ్ళు అత్యవసర వైద్యం అందిస్తున్నామంటూ 70 నుండి 80 శాతం వరకు గ్రామాల్లో తిష్టవేసి వైద్యం అందిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు.దగ్గు,దమ్ము,జ్వరం, జలుబు,శరీర నొప్పులు..సమస్య ఏదైనా సరే వెంటనే చికిత్స అందిస్తారు.స్టెరా యిడ్స్,పేయిన్ కిల్లర్స్ ఇచ్చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు.చింతపల్లి మండలంలోని నకిలీ డాక్టర్లకు కొదవలేదు.చాలా చోట్ల ఇంటర్ ఫెయిల్ అయ్యి 10వ తరగతి వరకు చదివిన వారుకూడ వైద్యుల అవతారం ఎత్తినట్లు ప్రచారం జరుగుతోంది. నకిలీ శంకర్ దాదా ఎం.బి.బి.ఎస్(డాక్టర్ల)ల గురించి మరింత సమాచారం మరో కథనంలో

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన

మునగాల సెప్టెంబర్20 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సర్పంచ్ ఆధ్వర్యంలో, ప్రముఖ వైద్యులు డా. రామయ్య సహకారంతో గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.
ఈ సందర్భంగా శిబిరంలో ప్రజలకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి, వ్యాధుల నివారణ, ఆరోగ్య పరిరక్ష ణపై తగిన సూచనలు, సలహాలు అందించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు సహకరించిన డా. రామయ్య కు ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహణ పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## చిన్నారి వామిక రెడ్డిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి) : ముర్పునుంతల గ్రామానికి చెందిన వీరారెడ్డి మనవరాలు, శ్యామ్ రెడ్డి కుమార్తె చిన్నారి వామిక రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలు చందంపేట మండలంలోని పోలేపల్లి గేట్ వద్ద గల ఫంక్షన్ హాల్‌లో




ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు దేవరకొండ మాజీ శాసనస భ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన చిన్నారి వామిక రెడ్డి శాలువా కప్పి, ఆశీర్వదిం చారు. పాప నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, రెటినేని ముత్యపు రావు, రమావత్ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొని చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజే శారు.

## పి.ఏ. పల్లి గణేష్ ఉత్సవ సమితికి రూ. 10,000 విరాళం అందించిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్

పి ఏ పల్లి, సెప్టెంబర్ 20,( ప్రజా జ్యోతి) : దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వడ్త్య రమేష్ పి.ఏ. పల్లి మండల కేంద్రానికి చెందిన గణేష్ ఉత్సవ సమితికి రూ. 10,000 (పది వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని విరాళంగా అందజేశారు.ఈ రోజు దేవరకొండ లోని వడ్త్య రమేష్ నివాసంలో పి.ఏ. పల్లి గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఆయనను మర్యాదపూర్వ



కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాల నిర్వహణ గురించి చర్చించిన కమిటీ సభ్యులు, వడ్త్య రమేష్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఉత్సవాల విజయవంతం కొరకు రమేష్ తన వంతు సహాయంగా రూ. 10,000 నగదును కమిటీ ప్రతినిధులకు హస్తగతం చేశారు. భక్తిశ్ర ద్ధలతో జరుపుకునే ఇలాంటి ఉత్సవాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఘనపురం శంకర్, అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు పేర్ల రవి, కోటేష్, మణిపాల్, అనిల్, సంకటి రాంబాబు, అజయ్, మదన్, నరేష్, అన్వేష్, రాంబాబు, ప్రవీణ్, అనిల్ మరియు ఇతర ముఖ్య నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## అన్నదానం భక్తులకు మహా ప్రసాదం

గరిడేపల్లి,సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి): గణేష్ నవరాత్రుల సందర్భంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని సుభాష్ నగర్ గ్రామంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు,గ్రామ ప్రజలకు నిర్వాహకులు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. వినాయకుడి ఆశీస్సులు గ్రామ ప్రజలం దరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దీంతో సుభాష్‌నగర్‌లో పండుగ సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో అవిరబోయి న వీరస్వామి,నంద్యాల సత్యనారాయ ణ రెడ్డి,గోళ్ళ వీరస్వామి,అక్కినేపల్లి శివ, నంద్యాల వెంకట్ రెడ్డి,వీరబాబు, నాగయ్య,శ్రీను,అనంతరెడ్డి,సుభాష్ నగర్ యూత్,నిర్వాహకులు,భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ నగర్ ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్‌కు విరాళం అందచేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి వేల్మ భాస్కర్ రెడ్డి



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని హుస్సేన్ నగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మైక్ సెట్ కొరకు గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డిని సంప్రదించగా విద్యార్థుల సౌకర్యార్థం 11 వేల రూపాయలు విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గ్రామస్తులు విద్యార్థుల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకారం రవి, బాకారం సంతోష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుర్మ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదానం

### - భక్తులకు అన్నప్రసాదం అందించిన దాత నార్లపల్లి మల్లుగౌండ



**బీర్కూర్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలంలోని కుర్మ గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నార్లపల్లి మల్లుగౌండ దాతగా వ్యవహరించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం విజయవంతం కావడంతో గణేష్ మండలి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మనేవ్వా గంగౌండ, ఉపసర్పంచ్ అట్కరి కృష్ణ, మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కుర్మ గణేష్ మండలి సభ్యులు సంతోష్, మల్లేష్, శివ, పిరయ్య, మహేష్, సాయి, రవి, దూద్ గౌండ, భాస్కర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కడ తేర్చిన వివాహేతర సంబంధం.. మహిళా హత్య



**ప్రజా జ్యోతి, లింగంపేట్ సెప్టెంబర్ 20** లింగంపేట్ మండలం నాగారం శివారులో ఆదివారం మహిళా మృతదేహం లభ్యం అయింది ఎస్సై దీపక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కోర్పోల్ గ్రామానికి చెందిన సాయిలు, అనసూయ మధ్య వివాహేతర సంబంధం ఉ ందని తెలిపారు. శనివారం అర్ధరాత్రి నాగారం శివారులో ఇద్దరి మధ్య గొడవ జరగడంతో సాయిలు ఆవేశంతో ఆమెని తలపై కొట్టాడు దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దీపక్ కుమార్ వెల్లడించారు.

# సేవకు సలాం.. రక్తదాన సేవకు ఘన గుర్తింపు!

### - రక్తదానం.. అన్నదానం.. సమాజ సేవలో స్ఫూర్తిదాయక సేవలు - ఉత్తమ సేవా పురస్కారంతో సీతలే రమేష్‌కు ఘన సత్కారం

**బీర్కూర్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** ఆపదలో ఉన్నవారికి రక్తం అందిస్తూ.. ఆకలితో ఉన్నవారికి అన్నం పెడుతూ.. సమాజ సేవలో తనవంతు బాధ్యతగా ముందుకు సాగుతున్న జోన్ చైర్మన్ సీతలే రమేష్ కు అరుదైన గుర్తింపు లభించింది. ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో నిర్వహించిన రక్తదాన, అన్నదాన, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన భారత్ రక్తదాన్ సేవా మిషన్ అసోసియేషన్ ఆయనను ఉత్తమ సేవా పురస్కారంతో ఘనంగా సత్కరించింది. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. అత్యవసర సమయాల్లో రక్తదాతలను సమన్వయం చేసి అవసరమైన వారికి రక్తం అందించడం, యాచకులకు అన్నదానం చేయడం, పలు





సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

**తల్లిదండ్రులకు పాదాభివందనం..**

పురస్కారం అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనకు లభించిన ఈ గుర్తింపును తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. "ముందుగా మా అమ్మానాన్నలకు పాదాభివందనం. ఈ రోజు నాకు ఒక మంచి గుర్తింపు, ఒక స్థాయి లభించిందంటే అందుకు ప్రతి ఒక్కరి సహకారమే కారణం. నాతో మీరు పంచుకున్న ప్రేమ, అందించిన ప్రోత్సాహం, సహకారంతోనే సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నాను" అని పేర్కొన్నారు.

**ప్రోత్సాహమే నా బలం.. సేవే నా లక్ష్యం**

తన సేవా ప్రయాణంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ రక్తదానం, అన్నదానం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అవసరమైన వారికి అండగా నిలుస్తానని తెలిపారు. సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఉత్తమ సేవా పురస్కారం లభించడంపై పలువురు సేవాభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.



## కుర్మా యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో కుర్మా యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు, గ్రామ ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కుర్మా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో పాటు సామాజిక సేవా స్ఫూర్తిని చాటిచెప్పింది. పండుగ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సంఘ సభ్యులు సేవాభావాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి కుర్మా యువజన సంఘం అధ్యక్షుడు బుల్లే బలమాల్లు ఆధ్వర్యం వహించగా, క్యాషియర్ ఎస్.పీ. మహిపాల్, చి. హెచ్. అశోక్, చి. హెచ్. ప్రశాంత్, చిన మహిపాల్, పర్స మహిపాల్, రవికుమార్, డిష్ ప్రవీణ్, మహేష్, చిన మల్లేష్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు. అలాగే గ్రామ ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, మాజీ సర్పంచ్ కొత్త మమత రాజు, వార్డు సభ్యులు ప్రణీత్, నవీన్, అగ్రోస్ ఫెర్టిలైజర్ షాప్ నిర్వాహకులు రామకృష్ణ తదితరులు కార్యక్రమానికి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ, గణపతి నవరాత్రుల సందర్భంగా భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ గ్రామ ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.





## సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులుగా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి నియామకం



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:** సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులుగా నారాయణఖేడ్‌కు చెందిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డిని నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. డీసీసీ అధ్యక్ష పదవికి జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు పోటీ పడిన నేపథ్యంలో చివరకు నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డికి అవకాశం దక్కింది. చంద్రశేఖర్ రెడ్డి 1990 నుంచి 1992 వరకు జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘ నాయకుడిగా పనిచేశారు. అనంతరం 1996--1999 వరకు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2000--2005 వరకు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. 2008--2014 వరకు డీసీసీ కార్యదర్శిగా, 2015--2025 వరకు డీసీసీ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలందించారు. మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కృష్ణారెడ్డి కుమారుడైన చంద్రశేఖర్ రెడ్డి, ప్రస్తుత నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డికి సోదరుడు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఆయనకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారు.

## చంద్రశేఖర్ రెడ్డి నియామకంపై సంబరాలు

### - మున్సిపల్ కౌన్సిలర్ల హర్షం



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:** సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడిగా నారాయణఖేడ్‌కు చెందిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు షారుక్ ఖాన్, సుబుర్ తదితరులు చంద్రశేఖర్ రెడ్డిని భుజాలపై ఎత్తుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ మాట్లాడుతూ.. పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డిని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ రెడ్డి నియామకంతో నారాయణఖేడ్ ప్రాంత కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన నాయకుడికి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ముంతాజ్, మొహీత్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుర్కలా ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అన్నదాన కార్యక్రమం

**హత్నూర 20సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)** మండల్ పరిధిలోని ఆదివారం నాడు తుర్కల ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 1997లో పదవ తరగతి చదివిన విద్యార్థిని క్రీ,శే నిర్మల ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఆమెతో కలిసి చదువుకున్న సహ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితురాలిని మరువలేక, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వినూత్నంగా నివాళు లర్పించారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, రోగుల బంధువులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్నేహితురాలి పేరు చిరస్థాయిగా నిలిచేలా వారు చేసిన ఈ కార్యక్రమం స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంటోంది. తోటి స్నేహితురాలు నిర్మల రోడ్డు ప్రమాదంలో చనిపోయిందని ఆమె సహ విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. చిన్నప్పటి నుంచి కలిసి చదువుకున్నాం. ఆమె ఎప్పుడూ నవ్వుతూ ఉండేది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె గుర్తుగా ఏదైనా చేయాలని ఉద్దేశంతో సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, ఆసుపత్రికి వచ్చిన రోగుల బంధువులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెడితే, మా నిర్మలకు పుణ్యం దక్కుతుందని మా నమ్మకం" అంటూ వారు తమ స్నేహాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సహా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నోటీసులు.. మరి చర్యలు ఎప్పుడు?

### - అనుమతులు లేకుండానే భారీ ప్రహరీ గోడ నిర్మాణం.. - మూడు నోటీసులు ఇచ్చినా.. తదుపరి చర్యలపై నిశ్శబ్దం?

### - నేడు సోమవారం తగిన చర్యలు తీసుకుంటాం అంటున్న పంచాయతీ కార్యదర్శి


ప్రజాజ్యోతి

అనుమతులు రాకుండానే భారీ ప్రహరీ గోడ!


ప్రజాజ్యోతి

ప్రజా జ్యోతి ఎఫెక్ట్

నోటీసులు ఒకవైపు..

అక్రమ నిర్మాణాలు మరోవైపు!

రెండో నోటీసు జారీ..

నోటీసు జారీ చేసిన గంట గడవకముందే నిర్మాణ పనులు కొనసాగింపు?


ప్రజాజ్యోతి

అక్రమ నిర్మాణాలకు జిల్లా పంచాయతీ శాఖ 'రక్షణ కవచం'నా..?


ప్రజాజ్యోతి

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మనసాన్పల్లి గ్రామం గ్రామ శివారులో లక్ష్మారెడ్డి గూడ సమీపంలో భారీ ప్రహరీ గోడ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. పంచాయతీ అనుమతులు లేకుండానే నిర్మాణం చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి పేర్కొన్న నేపథ్యంలో.. మూడు నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా అసలు చర్యలు ఎప్పుడు..

**మూడు నోటీసులు.. అయినా కథ ఎక్కడికి?**

మన్సాన్పల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 36, 37, 40, 41, 42, 43, 44, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 55, 80, 81, 82, 83, 84, 85, 86 ప్రాంతాల్లో మూడు నోటీసులు జారీ చేసిన కానీ ప్రహరీ గోడ పనులు యధావిధిగా పంచాయతీ అధికారులను లెక్కచేయకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

**భారీ ప్రహరీ గోడకు పంచాయతీ అనుమతులు లేవు.**

ఈ నిర్మాణాలకు పంచాయతీ అనుమతులు లేవని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే సంబంధిత వారికి మూడు నోటీసులు జారీ చేసినట్లు పంచాయతీ అధికారులు వెల్లడించారు.

పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ "ప్రహరీ గోడకు ఎలాంటి అనుమతులు లేవు. ఇప్పటికే మూడు నోటీసులు జారీ చేశాం. సోమవారం తగిన చర్యలు తీసుకుంటాం. అయితే మూడు నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా తదుపరి చర్యలు ఏమిటి? అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

**నోటీసులతోనే సరిపెట్టుకుంటారా?**

అనుమతులు లేవని అధికారులు చెబుతున్న నిర్మాణంపై నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయా? లేక మరోసారి నోటీసులతోనే వ్యవహారం ముగుస్తుందా? అనే చర్చ స్థానికంగా సాగుతోంది. "నోటీసులు ఇవ్వడం మాత్రమేనా.. నిబంధనల అమలు ఎక్కడ?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



**ఎకరా విలువ సుమారు రూ.5 కోట్లు..**

ఈ ప్రాంతంలో భూముల విలువ ఎకరాకు సుమారు రూ.5 కోట్ల వరకు ఉంటుంది. ఇంతటి విలువైన భూముల్లో నిర్మాణాలపై వస్తున్న ఆరోపణలను సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. మూడు నోటీసులు జారీ చేశారు. అనుమతులు లేవని అధికారులే చెబుతున్నారు.. మరి చర్యలు ఎప్పుడు? సోమవారం చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు మాట నిలబెట్టుకుంటారా? లేక.. ఈ వ్యవహారం కూడా "నోటీసులు జారీ చేశాం" అనే దశలోనే ఆగిపోతుందా? మనసాన్పల్లి ప్రహరీ గోడలపై పంచాయతీ అధికారుల తదుపరి చర్యల కోసం స్థానికులు ఎదురుచూపులు.





## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలి

★ పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్

మెదక్ (ప్రజా జ్యోతి) పండుగ వేళ యువత అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బాధ్యతగా వ్యవహరించాలని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఉన్నత పాఠశాల మైదానంలో





హనుమాన్ బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉత్సాహపరిచిన ఎస్సై మాట్లాడుతూ.. క్రీడలు కేవలం శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, స్నేహభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. యువత తమ అమూల్యమైన సమయాన్ని క్రీడల వైపు మళ్లిస్తూ, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మైదానంలో యువత ఉత్సాహంగా క్రికెట్ ఆడుతుండటాన్ని చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా యువత మండపాల నిర్వహణకు పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని ఎస్సై కోరారు ముఖ్యంగా గణేష్ నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలను తావు లేకుండా జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరి సహకారంతో పండుగలను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులు ఉత్సాహంగా పోటీ పడగా యువత కేరింతలో క్రీడాభిమానుల సందడితో క్రీడా ప్రాంగణము పండగ వాతావరణాన్ని తలపించింది క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా టోర్నమెంట్ నిర్వహించారు.

## హామీలు ఎన్నో.. నీళ్లు మాత్రం లేవు

మెదక్ (ప్రజాజ్యోతి) కొల్చారం మండలం (పోతంశెట్టిపల్లి చౌరస్తా సమీపంలో) ఇక్కడ ఉన్న దాదాపు 50 కుటుంబాలు గత నాలుగు ఏళ్లుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. పరిస్థితిసమస్య పరిష్కారం కోసం మూడేళ్ల క్రితం మెదక్–హైదరాబాద్ జాతీయ రహదారి సమీపంలో దర్గా వెనుక భాగంలో ఒక రక్షిత మంచి నీటి ట్యాంక్‌ను నిర్మించారు. అయితే ఇప్పటివరకు దానికి నీటి కనెక్షన్ ఇవ్వలేదు. సర్పంచ్, ఉప సర్పంచ్ ఎన్నికల సమయంలో వారం రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్ దయాకర్ గౌడ్, ఉప సర్పంచ్ నాని హామీ ఇచ్చారని స్థానికులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితి సమస్య పరిష్కారం కాకపోగా, వారం లేదా పది రోజులకు ఒకసారి మాత్రమే నీరు వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్యపై ఎవరైనా యువకులు ప్రశ్నిస్తే సర్పంచు ఉపసర్పంచ్ కేసులు పెట్టిస్తున్నారని మహిళలు ఆరోపించారు తమ సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన



కొనసాగిస్తామని హెచ్చరించారు విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ ఘటన స్థలానికి చేరుకొని మహిళలతో మాట్లాడారు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు. ఎస్సై పోతన శెట్టిపల్లి సర్పంచ్ దయాకర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి పోచయ్యలను వివరణ కోరేందుకు ప్రయత్నించి సమస్యను పరిష్కరిస్తానని వారికి విన్నయించడం జరిగింది.

## కరాటే పోటీల్లో ప్రతిభ

మెదక్ (ప్రజా జ్యోతి) ఓపెన్ నేషనల్ లెవెల్ ఆల్ స్టైయిల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ లో మెదక్ విద్యార్థుల ప్రతిభ ఆదివారం హైదరాబాద్ లో ఓపెన్ నేషనల్ లెవెల్ ఆల్ స్టైయిల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ లో మెదక్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ పోటీలను వరల్డ్ నాయకీమ్ కరాటే వారు హైదరాబాద్ లోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించడం జరిగింది అని రెంజుకి షోతోకన్ కరాటే వ్యవస్థాపక అధ్యక్షులు నగేష్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కరాటే పోటీలకు 1000మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలలో అనన్య, మేగావార్షిక, సమ్రీన్ గోల్డ్ మెడల్స్ సాధించారు అని అన్నారు. ఈ



కార్యక్రమంలో నవీన్ మాస్టర్, రాకేష్ మాస్టర్, నాగేంద్ర మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు చేయాలి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి): సెప్టెంబర్ 1, 2004కు ముందు నోటిఫికేషన్ ద్వారా ఎంపికై, ఆ తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాలని డీఎస్సీ–2003 పాత పెన్షన్ పోరాట సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల శ్రీనివాస్ కోరారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2003 నవంబర్ 13న డీఎస్సీ–2003 నోటిఫికేషన్ విడుదలై, 2004లో ఎంపిక



ప్రక్రియ పూర్తయినప్పటికీ పాలనాపరమైన కారణాలతో 2005లో నియామకాలు జరిగాయని తెలిపారు. నోటిఫికేషన్, ఎంపిక ప్రక్రియ ఓపీఎస్ అమలులో ఉన్న సమయంలోనే పూర్తయినందున తమకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ మెమోలు, కోర్టు తీర్పుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కూడా ఓపీఎస్ అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 21న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో జరిగే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో నిర్ణయం తీసుకుని జీవోలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

★ పలు వినాయక మండపాల వద్ద అన్నదానం

★ ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక ఎస్సై కీర్తి రాజు

దుబ్బాక ప్రతినిధి , సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని దుబ్బాక ఎస్సై కీర్తి రాజు అన్నారు. దుబ్బాక పట్టణంలోని 16 వ వార్డు లో బాలాజీ అసోసియేషన్, 18 వ వార్డులో శ్రీ సిద్ధి వినాయక యూత్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుల మంటపాల వద్ద అన్నదాన కార్యక్రమంలో కౌన్సిలర్ లు దేవుని రాజు, శ్రీరామ్ సరస్వతి – నరేందర్ ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్ప నైందని వారన్నారు. దుబ్బాక పట్టణంలో వినాయక మండపాల వద్ద అన్నదానం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అంతేకాకుండా వినాయకుల మంటపాల వద్ద భక్తులు ప్రత్యేక



పూజలు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అంతేకాకుండా ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని మంటపాల యువకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా యూత్ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ తదితరులు పాల్గొన్నారు.



## వేల్పుగొండలో ఘనంగా 'హెరిటేజ్ వాక్'

మెదక్ (ప్రజాజ్యోతి) మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామంలో ఆదివారం నాడు చారిత్రక వారసత్వ సంపదపై అవగాహన కల్పించేందుకు 'హెరిటేజ్ వాక్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "మెతుకుసీమ వైభవం" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ చరిత్ర పరిశోధకులు, మెతుకుసీమ చరిత్రకారుడు బుర్ర సంతోష్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఈ హెరిటేజ్ వాక్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనవారు గ్రామ సర్పంచ్ శ్రీ నీరుడి దాసు ఉప సర్పంచ్ శ్రీ సుధాకర్‌సిటిజన్స్ ఫోరమ్ అధ్యక్షులు శ్రీ కొండల్ రెడ్డి చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం వేల్పుగొండ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మొదటగా వేల్పుగొండలోని అతి ప్రాచీనమైన శ్రీ తుంబురేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్మాణ శైలి, శిల్పసంపద మరియు దాని చారిత్రక ప్రాధాన్యత గురించి తెలుసుకున్నారు. బుర్ర సంతోష్ గౌడ్ మెదక్ జిల్లాను





పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేస్తున్నారు ఇందులో భాగంగా మెదక్ జిల్లా మెదక్ చర్చ్ పోచారం అభయారణ్యం ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయం ఏడుపాయల వనదుర్గ భవాని మాత చెక్ డాం బారా కమాన్ వెల్దుర్తి మండలం కేంద్రంలో గల కాకతీయ తోరణం చుట్టుపక్కల ఉన్నటువంటి పురాతన శిల్పకళాన్ని వెలికితీయడానికి బుర్ర సంతోష్ ఎంతో కృషి చేస్తున్నారు పర్యటక దినంలో భాగంగా ప్రతి విషయాన్ని క్రోడీకరిస్తూ వాటి యొక్క చిత్రాలను సేకరించి కలెక్టర్ గారికి ఇట్ట క్రితమే మెమోరండాలు సమర్పించడం జరిగింది . పర్యాటక శాఖ కూడా కొద్ది రోజుల క్రితం మెదక్ ఖిలా కు తీసుకురావడం కూడా జరిగింది ఇందులో ముఖ్యఅతిథిగా మంచు విష్ణు కూడా పాల్గొనడం జరిగింది.

## భక్తిభావంతో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

★ విఘ్నేశ్వరుడికి మాజీ డిప్యూటీ స్పీకర్ ప్రత్యేక పూజలు

మెదక్ (ప్రజాజ్యోతి) గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి సూచించారు. హవేలిఘనపూర్ మండల కేంద్రంలోని భగత్‌సింగ్ గణేష్ మండపంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న భగత్‌సింగ్ గణేష్ మండలి సభ్యులను అభినందించారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం గణేష్ మండలి సభ్యులు పద్మ దేవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ సర్పంచ్ మ్యాకల





సాయిలు, ఉపసర్పంచ్ వడ్ల రాజు, మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,పట్టణం పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ళ.ఆంజనేయులు నాయకులు, న్యాయవాది జీవన్ రావు, సాప. సాయిలు, గణేష్ మండలి సభ్యులు,సత్యం గౌడ్, దొమ్మాట రవి, బాయికాడి పోచందర్, మన్నె శంకర్, సాయికుమార్,భక్తులు, స్థానిక నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తుల వివరాలు అఫిడవిట్లో వెల్లడి

★ లోకల్ కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి

చిన్నకోడూరు, సెప్టెంబర్20, (ప్రజాజ్యోతి):- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కు సంబంధించిన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లో వెల్లడించిన,తన భూములను చూపించేందుకు సిద్ధంగా ఉన్నకూడా కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం ఎందుకు చెప్పడం లేదని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ఆదివారం నాడు చిన్నకోడూరు లో మాట్లాడారు. వ్యవసాయ భూమిని ఫామ్ హౌస్ అంటూ అబద్దాలు చెప్పుకుంటూ పోవటం సరికాదన్నారు. వ్యవసాయ క్షేత్రానికి,ఫామ్ హౌస్ కు ఉన్న మధ్య వ్యత్యాసాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వివరించాలన్నారు.హరీష్ రావు వ్యవసాయ భూములపై కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలు నిజమా



కదా అని సంబంధిత శాఖలు విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలన్నారు.అబద్ధపు ప్రచారాలు చేస్తూ హరీష్ రావు పై ఆరోపణలు చేయటంతో వాస్తవాలు తేలవన్నారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుకై ప్రభుత్వం పని చేయకుండా కెసిఆర్, హరీష్ రావులపై ఆరోపణలు చేయడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలు సర్వసాధారణమని కానీ వ్యక్తిగత ఆరోపణలకు ఆధారాలు ఉండాలన్నారు. నిజాలు బయటపడాలంటే అధికారిక రికార్డులు, న్యాయపరమైన ప్రక్రియలు ప్రామాణికంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు లోకల్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని లేకుంటే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, జంగిటి శ్రీనివాస్, యాట యాదయ్యలు ఉన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండండి.. జీవితాలను కాపాడుకోండి

★ యువతకు మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన

మిరుదొడ్డి, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి): యువత మాదకద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును కాపాడుకోవాలని అందె విలేజ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ప్రతినిధులు సూచించారు. శనివారం రాత్రి అందె గ్రామంలో వినాయక మండపాల వద్ద ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతకు మాదకద్రవ్యాలు, మద్యం వ్యసనం, సైబర్ నేరాలు, ఓటీపీ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బుర్ర సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అందె ప్రవీణ్ మాట్లాడుతూ.. సరదాగా మొదలయ్యే మత్తు పదార్థాల అలవాటు క్రమంగా వ్యసనంగా మారి వ్యక్తి జీవితంతో పాటు కుటుంబ భవిష్యత్తును కూడా దెబ్బతీసే ప్రమాదం ఉందన్నారు. యువత చెడు స్నేహాలకు దూరంగా ఉండి విద్య, పుస్తక పఠనం, క్రీడలు, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి వారి కళ్లలో కన్నీళ్లు కాకుండా ఆనందం





చూడాలని కోరారు. డ్రగ్స్‌కు బానిసవుతున్న స్నేహితులను దూరం చేయకుండా వారికి అండగా నిలిచి, ఆ అలవాటు నుంచి బయటపడేలా సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. "చేతిలో మత్తు పదార్థం కాదు.. పుస్తకం ఉండాలి. మనసులో వ్యసనం కాదు.. లక్ష్యం ఉండాలి" అని యువతకు సందేశమిచ్చారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఏటీఎం వివరాలు, ఓటీపీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. "డ్రగ్స్ వద్దు.. జీవితం ముద్దు. ఓటీపీ చెప్పొద్దు.. సైబర్ మోసాలకు గురికావద్దు" అంటూ యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, అఖిల్ గౌడ్, కనకయ్య, తరుణ్, వంశీ, పోచయ్య, సాయిరెడ్డి, మహేందర్‌తో పాటు యువత, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డెమొక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా సుల్తానా

దౌల్తాబాద్, సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి ) డెమొక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సిద్దిపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా సామాజిక ప్రజాసేవకురాలు, సోషల్ రీఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డా. మహమ్మద్ సుల్తాన ఉమర్ నియమితులయ్యారు. ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీలను నియమించారు. దానిలో భాగంగానే సిద్దిపేట జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలుగా సుల్తానను ఎన్నుకోవడం జరిగిందని డెమొక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఆమెకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలకు స్పందిస్తూ రాజ్యాంగబద్ధ, చట్టబద్ధ మార్గాల్లో సేవ చేయడమే





డెమొక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు న్యాయం, హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో సంస్థాగత బలోపేతం, ప్రజాసేవకు సంబంధించిన పలు తీర్మానాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం డా. సుల్తాన మాట్లాడుతూ డెమొక్రటిక్ హ్యూమన్ రైట్స్ మహిళ విభాగం సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలుగా నియమించినందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజాసేవ కోసం మరింత విస్తృతంగా కార్యక్రమాలు చేపడతామన్నారు. అలాగే సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. డా. సుల్తాన ఉమర్‌కు ఇటీవల గౌరవ డాక్టరేట్ లభించిన సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారాం, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు దేవుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా బాధ్యులు మహిపాల్, వివిధ జిల్లాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంతో అలరించిన ధర్మశాల వినాయక ఉత్సవ కమిటీ...





**వినాయక మండపంలో ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం**

**పరిగి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ధర్మశాల వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, పీఏసీఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు కేవలం పండుగలకే పరిమితం కాకుండా సమాజంలో ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. ప్రతి ఏడాది ధర్మశాల వినాయక ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సేవా స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహులు, మాజీ కౌన్సిలర్ మల్లేష్, ఎదిరి కృష్ణ, ఉమాశంకర్, ఎన్నవరం సంతోష్, జీవన్ రెడ్డి, జగన్ సెట్ అరవింద్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## వరంగల్ విమానాశ్రయానికి సమ్మక్క-సారలమ్మ పేరు పెట్టాలి

**రవీందర్ మహారాజ్**



**పరిగి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** వరంగల్ విమానాశ్రయానికి సమ్మక్క-సారలమ్మల పేరు పెట్టాలని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) వికారాబాద్ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ డిమాండ్ చేశారు. వరంగల్ విమానాశ్రయానికి పేరు సూచించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి నేపథ్యంలో, డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ ప్రతిపాదించిన "సమ్మక్క-సారలమ్మ విమానాశ్రయం" పేరుకు రవీందర్ మహారాజ్ మద్దతు తెలిపారు.

తెలంగాణలోని బహుజన సమాజం ఆరాధించే వీరనారీమణులైన సమ్మక్క-సారలమ్మల పేరు విమానాశ్రయానికి పెట్టడం సముచితమని ఆయన అన్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన సమ్మక్క-సారలమ్మ జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు.

ప్రస్తుతం ప్రచారంలో ఉన్న ఇతర పేర్లపై కూడా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. బహుజనుల ఆకాంక్షలను గౌరవిస్తూ సమ్మక్క-సారలమ్మల పేరునే వరంగల్ విమానాశ్రయానికి ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల నిర్ణయం తీసుకుని బహుజన సమాజం మనోభావాలను గౌరవించాలని రవీందర్ మహారాజ్ విజ్ఞప్తి చేశారు.

## విఘ్నేశ్వరుని అనుగ్రహంతో విఘ్నాలు తొలగాలి

- సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్
- నాట్కో కోటర్స్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- సర్పంచ్ గబ్రు చౌహాన్ భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు





**కొత్తూరు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** విఘ్నేశ్వరుని అనుగ్రహంతో విఘ్నాలు తొలగి ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆకాంక్షించారు. నందిగామ మండలంలోని సిడి తండ గ్రామపంచాయతీ పరిధిలోని నాట్కో కోటర్స్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గబ్రు చౌహన్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు సర్పంచ్ సొంత నిధులతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....ఏ శుభకార్యం తలపెట్టినా,ఏ నూతన పనిని ప్రారంభించిన అందరికంటే ముందుగా పూజలందుకునే ఆదిదేవుడు విఘ్నేశ్వరుడని,మన జీవితంలో ఎదురయ్యే ఎటువంటి అడ్డంకులనైనా తొలగించి,విజయ తీరాలకు చేర్చే శక్తి గణనాథునికే ఉందని. బుద్ధికి,సిద్ధికి అధిపతి అయిన ఆ లంబోదరుని అనుగ్రహం ఉంటే కొండంత కష్టమైన మంచులా కరిగిపోతుందని భక్తుల బలమైన నమ్మకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బుజ్జి శంకర్,శ్రీను బుజ్జి,శాంతి శ్రీనివాస్ నాయక్,బి లక్ష్మీనారాయణ,పూర్ణచందర్, బుచ్చిబాబు,గాజులపల్లి కృష్ణ,రామ్మోహన్,తులసి దాస్, సిహెచ్ శ్రీనివాస్,శరత్ రెడ్డి,సయ్యద్ సమీర్, తదితరులు పాల్గొన్నారు.



### పేదోడికి చిన్న ఇల్లు ఇవ్వలేనోళ్ళు

## భారాస ఎమ్మెల్యేలు మాత్రం ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారు

- మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఫాం హౌస్ భూములపై సమగ్ర విచారణ జరుపాలి
- మీడియా సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే బీయంఆర్ డిమాండ్



**తాండూరు సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి :** ఎంతోమంది యువత బలిదానాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్లపాటు కల్వకుంట్ల కుటుంబం పాలన సాగించిన నిరుపేదల జీవితాల్లో మాత్రం ఆశించిన మార్పు రాలేదని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నాయకులు నిర్మించుకున్న ఫామ్‌హౌస్‌లు, ప్రభుత్వ భూముల అక్రమణకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం రోజు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక్క పేదోడికి కూడ కనీసం చిన్న ఇల్లు కట్టించిన పాపాన పో లేదు కానీ అధికారంలో ఉన్న సమయంలో కల్వకుంట్ల కుటుంబం, వారి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు మాత్రం ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారని విమర్శించారు. తెలంగాణ కోసం అనేకమంది ప్రజలు చేసిన పోరాట ఫలాలు సామాన్యులకు అందాల్సి ఉండగా,గత పదేళ్ల పాలనలో ఒకే ఒక్క కుటుంబానికే ప్రయోజనం చేకూరిందన్నారు. అదేవిదంగా తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లను కేవలం డ్రగ్స్ పార్టీలకు ఉపయోగిస్తు అడ్డంగా దొరికి తాండూర్ ప్రజల మనోభావాలను దెబ్బతీశారన్నారు. అంతే కాకుండా అప్పటి భారాస ప్రభుత్వం ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి సంబంధించిన ఫాం హౌస్ భూమిలో నిర్మాణంకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఫామ్‌హౌస్‌లను డ్రగ్స్ పార్టీలు, ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం వంటి వివాదాస్పద ఘటనలన్ని కూడ ఈ ఫాం హౌస్ లోనే జరిగాయని గుర్తు చేశారు. ఇదేనా యువతకు గత బీఆర్ఎస్ నాయకులు ఇచ్చే సందేశం అని ప్రశ్నించారు. ఈ పర్యటనలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, ఈర్లపల్లి శంకర్, నవీన్ యాదవ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### రాజకీయంగా ఓర్వలేకనే

## మాజీ ఎమ్మెల్యేపై బురద జల్లుతున్నారు

- రోహిత్ రెడ్డి ఎమ్మెల్యే కాకమునుపే ఫామ్ హౌస్ ఉంది
- మీ అక్రమ భూధంధాలను కప్పిపుచడం కోసమే టూర్లు !
- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరేందర్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి :** రాజకీయంగా ఎదుగుతున్నాడని ఓర్వలేకనే తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ ను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ఎంపీలు, ఇతర ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు కావాలనే మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ కు వెళ్లి ఏదో సాధించినట్లు మీడియా ముందు గొప్పలు చెబుతున్నారని తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి విమర్శించారు. అసలు ఈ ఫామ్ హౌస్ ఎప్పుడూ ఏర్పాటు చేసారో తెలుసుకొని మాట్లాడాల్సి ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే తండ్రి విట్టల్ రెడ్డి స్వాధీనంలోనే ఈ ఫామ్ హౌస్ తోట ఎప్పటినుండో ఉందన్నారు. ప్రస్తుతం తాండూరు ఎమ్మెల్యే గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తాండూరు పట్టణం లోని శ్రీ బావికి భద్రేశ్వర దేవాలయం దుకాణ సముదాయంలో జరిగిన అక్రమాలను ప్రశ్నించినందుకు ఎన్ని విధాలుగా టార్చర్ చేశారో మాకు తెలుసన్నారు. తాండూరులో అక్రమ నిర్మాణాలు, ఇసుక,మట్టి దోపిడి వంటి వాటిపై అందరూ చర్చించుకుంటూన్నారని చెప్పారు. ఇంకా చెప్పాలంటే మీ తమ్ముడు శ్రీనివాస్ రెడ్డి ఫ్యాక్టరీ లో ఎంత అసైన్డ్ భూమి ఉంది అలాగే ఎంత మంది రైతులు నష్టపోతున్నారు అనే దానిపై త్వరలో మేము మా పార్టీ తరపున కార్యచరణ తీసుకుంటామని హెచ్చరిం చారు. అలాగే మీరు చేసిన వెంచర్‌ల పైన భూ దందాలపైన త్వరలోనే నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. రాష్ట్ర పోలీస్ యంత్రా గం మాత్రము మీరేమి చేసిన సహకరిస్తుందన్నారు. తాండూరులో పట్టు పాడిన మాదకద్రవ్యాలపైన ఒక శ్వేత పత్రం ఇస్తే బాగుంటదని డిమాండ్ చేశారు. తాండూరులో స్వాములు కూడ గంజాయి పండిస్తున్నారు. కోడంగల్ పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా చెప్పిన మాటలను మరోసారి గుర్తు చేస్తున్నానని ఎకరాలలో కొని గజాలో బక్రాలకు అమ్ముకున్న చరిత్ర మీదన్నారు.

రానున్న సార్వత్రిక ఎన్నికలలో కెసిఆర్ ప్రభుత్వం రానుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు యాత్రలుండవు రికార్డుల ప్రకారముగా ఒక్క అక్రమమైన గజముంటే కూడా వదిలి పెట్టబోమని హెచ్చరించారు.


## నేరేడు వాగు వద్ద భారీ గండి.. రాకపోకలకు బ్రేక్


- రోడ్డు పనుల్లో జాప్యం.. రోడ్ల భవనాల శాఖ పర్యవేక్షణ ఏదీ?
- పనులు వెంటనే పూర్తి చేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని డిమాండ్




**బషీరాబాద్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని మైల్వార్--లక్ష్మీనారాయణపూర్ డబుల్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఎక్మాయి సమీపంలోని నేరేడు వాగు వద్ద రోడ్డుకు భారీ గండి పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ద్విచక్ర వాహనాలు, కార్లు వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ వర్షం కారణంగా రహదారికి భారీ నష్టం వాటిల్లడంతో రోడ్లు భవనాల శాఖ అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బంది రహదారి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యతపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న రహదారికి వర్షాల వల్ల నష్టం వాటిల్లే అవకాశం ఉన్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. ప్రస్తుతం నేరేడు వాగు వద్ద ఏర్పడిన భారీ గండిని రోడ్లు భవనాల శాఖ అధికారులు తక్షణమే పరిశీలించి, రాకపోకలకు అనుకూలంగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ప్రాంతవాసులు కోరుతున్నారు. వర్షాకాలంలో ప్రయాణికులకు ఇబ్బందులు, ప్రమాదాలు తలెత్తకుండా రహదారి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని వారు స్పష్టం చేస్తున్నారు. అదేవి ధంగా మైల్వార్-లక్ష్మీనారాయణపూర్ డబుల్ రోడ్డు పనులను సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టర్‌తో సమన్వయం చేసుకుని వేగంగా పూర్తి చేయించి ప్రజలకు పూర్తిస్థాయి రవాణా సౌకర్యం అందేలా చర్యలు తీసు కోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు పనుల్లో జాప్యం లేకుండా పనుల పురోగతిని అధికారులు చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


## గణనాథుని ఆశీస్సులు అందరికీ ఉండాలి







- సీపీఐ కాలనీలో వైభవంగా వినాయక ఉత్సవాలు.. ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**చేవెళ్ల, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి) :** చేవెళ్ల మున్సిపల్ 17వ వార్డు సీపీఐ కాలనీలో వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, కౌన్సిలర్లు కృష్ణ నాయక్, మద్దెల శ్రీనివాస్ బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, ప్రారంభించారు. ప్రత్యేక పూజల్లో వైస్ చైర్మన్ రాముగౌడ్, పీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మనీషా అనంత్ రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, మూడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, కో ఆప్షన్ సభ్యులు ఫరిన్ ఖదీర్ పాషా, లావణ్య శంకర్, జంగీర్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, రామా గౌడ్, చందు, బ్యాగరి నరసింహులు, రమేష్, కడమంచి ఆనంద్, బాబు, బీజేపీ మున్సిపల్ కార్యదర్శి పత్తి సత్యనారాయణ, కరికె సత్యనారాయణ, బండారి శేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, గణేష్, తెలుగు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, కాసుల రాఘవ్ గౌడ్, శ్రీనివాస్, వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు మైపాల్, మహేష్, బాబురావు, భాను, మనీ, చంటి, రమేష్, సందీప్, శివ, సంజయ్, నవదీప్, సర్జున్, అంకిత్, శ్రీనివాస్, సాయిరాం, లోకేష్, చింటూ, బంటి, భగత్ సింగ్ కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గణనాధుడి దీవెనలు

## అందరికి ఉండాలి




**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో గణనాథుడి నవరాత్రులు సంధర్భంగా మహ అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని వైఏసీ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి ప్రారంభించారు. అవినీతి రహిత సమాజం కోసం పనిచేస్తున్న తమ సంస్థకు గణనాధుడి అశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా తమ కార్యాలయంలో గణనాధుడి పూజ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం గణనాధుడిని నిమజ్జనం కార్యక్రమం అట్టహాసంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో డా. స్రవంతి, కొన్నె దేవేందర్, గీతారెడ్డి, స్వప్న, రమేష్ బాబు, ప్రశాంత్, వంశీ కృష్ణ రాజేష్, హరిప్రకాశ్, గంగాధర్, నాగేంద్ర, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**కాప్రా జవహర్ నగర్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** గణేష్ చతుర్థి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు మచ్చ సుధాకర్ జవహర్ నగర్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. వెంకటేశ్వర కాలనీలోని ఉప్పలమ్మ టెంపుల్ యూత్ అసోసియేషన్ గణేష్ మండపం సందర్శించి నిర్వాహకులైన నీలకొండ హరిబాబు గౌడ్, హరీష్ రెడ్డి, మధు, కన్నారెడ్డి, ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పవన్ గౌడ్, శివ గౌడ్, శ్రీధర్ గౌడ్, యాదగిరి గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, భక్తులతో జనసేన నాయకులు ఆత్మీయంగా ముచ్చటించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు రజిత్ గౌడ్, శర్మ, శివ కార్తీక్ నాయుడు, వెంకట రమేష్, జవహర్ నగర్ జనసేన పార్టీ నాయకులు కానుగంటి నరేందర్ సర్కార్, ఎర్రోజు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని అనుగ్రహంతో విఘ్నాలు తొలగాలి

- సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్
- నాట్కో కోటర్స్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- సర్పంచ్ గబ్రు చౌహాన్ భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు



**కొత్తూరు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** విఘ్నేశ్వరుని అనుగ్రహంతో విఘ్నాలు తొలగి ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆకాంక్షించారు. నందిగామ మండలంలోని సిడి తండ గ్రామపంచాయతీ పరిధిలోని నాట్కో కోటర్స్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గబ్రు చౌహన్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు సర్పంచ్ సొంత నిధులతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....ఏ శుభకార్యం తలపెట్టినా,ఏ నూతన పనిని ప్రారంభించిన అందరికంటే ముందుగా పూజలందుకునే ఆదిదేవుడు విఘ్నేశ్వరుడని,మన జీవితంలో ఎదురయ్యే ఎటువంటి అడ్డంకులనైనా తొలగించి,విజయ తీరాలకు చేర్చే శక్తి గణనాథునికే ఉందని. బుద్ధికి,సిద్ధికి అధిపతి అయిన ఆ లంబోదరుని అనుగ్రహం ఉంటే కొండంత కష్టమైన మంచులా కరిగిపోతుందని భక్తుల బలమైన నమ్మకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బుజ్జి శంకర్,శ్రీను బుజ్జి,శాంతి శ్రీనివాస్ నాయక్,బి లక్ష్మీనారాయణ, పూర్ణచందర్, బుచ్చిబాబు,గాజులపల్లి కృష్ణ,రామ్మోహన్, తులసి దాస్, సిహెచ్ శ్రీనివాస్,శరత్ రెడ్డి,సయ్యద్ సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న పాదయాత్రకు ప్రశాంత్ సంఘీభావం

**తీన్మార్ మల్లన్న పాదయాత్రకు పూలమాల, శాలువాతో సత్కారం**



**నందిగామ సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ప్రజా సమస్యలు, బీసీల హక్కుల సాధన కోసం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన పాదయాత్ర షాద్‌నగర్ నియోజక వర్గంలోకి ప్రవేశించిన సందర్భంగా బీసీ నాయకులు ఘన స్వాగతం పలికారు. నందిగామ సమీపంలో బీసీ నాయకులు ప్రశాంత్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్నను కలిసి పూలమాల వేసి, శాలువాతో సత్కరించి తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ.. బీసీల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఉద్యమాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపడుతున్న పాదయాత్రకు తమ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. బీసీల హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగుతూ, సామాజిక న్యాయం సాధించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం, శివ,గవర్నమెంట్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


# దొంగలకు అడ్డాగా మారుతున్న కరీంనగర్?

- ఏటీఎంల నుంచి జ్యువెలరీ షోరూమ్ వరకు..
- వరుస దోపిడీలతో ఉలిక్కిపడుతున్న నగరం
- గ్యాస్ కట్టర్లు.. గన్స్.. కత్తులతో రెచ్చిపోతున్న దుండగులు!

కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి): ఒకప్పుడు ప్రశాంత నగరంగా పేరున్న కరీంనగర్.. ఇప్పుడు వరుస చోరీలు, దోపిడీలతో వార్తల్లోకి ఎక్కుతోంది. ఏటీఎంలను గ్యాస్ కట్టర్లతో కోసి నగదు దోచుకునే ముఠాల నుంచి.. ఇళ్లలోకి చొరబడి కుటుంబ సభ్యులను బంధించి కోట్ల విలువైన నగదు, బంగారం ఎత్తుకెళ్లే దుండగుల వరకు.. నగరంలో నేరాల తీరు ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు నగరం నడిబొడ్డునే తుపాకులతో దూసుకొచ్చిన దుండగులు జ్యువెలరీ షోరూమ్‌లో కాల్పులు జరిపి భారీగా బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన ఘటన కరీంనగర్ భద్రతపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తింది.

ఏటీఎంలకు గ్యాస్ కట్టర్‌తో కన్నం!

తాజాగా దుర్శెడ్, తిమ్మాపూర్ ప్రాంతాల్లో ఆదివారం తెల్లవారుజామున రాత్రి రెండు ఎస్బీఐ ఏటీఎంలను దుండగులు టార్గెట్ చేయడం కలకలం రేపింది. స్కార్పియో వాహనంలో వచ్చిన ముఠా గ్యాస్ కట్టర్లతో ఏటీఎంలను ధ్వంసం చేసి నగదు అపహరించినట్లు సమాచారం. రెండు చోట్లా ఒకే తరహాలో చోరీ జరగడంతో ఇది పక్కా ప్రణాళికతో జరిగిన వరుస దోపిడీగా పోలీసులు అనుమానిస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీలు, వాహనం



కదలికలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా ప్రత్యేక బృందాలు నిందితుల కోసం గాలిస్తున్నాయి.

ఇంట్లోకి చొరబడి.. కుటుంబాన్ని బంధించి!

భగత్‌నగర్ చౌరస్తాలో జరిగిన మరో భారీ దోపిడీ నగర ప్రజలను భయాందోళనకు గురిచేసింది. అర్ధరాత్రి సమయంలో ఇంట్లోకి చొరబడిన సాయుధ దుండగులు కుటుంబ సభ్యులను తుపాకులు, కత్తులతో బెదిరించి బంధించారు. అనంతరం ఇంట్లోని బీరువాలను గాలించి సుమారు 54 తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.25 లక్షల నగదు, మొబైల్ ఫోన్లు దోచుకెళ్లారు. ఇంటి ముందు ఉన్న ద్విచక్ర వాహనాలను సైతం తీసుకెళ్లారు.

నగరం నడిబొడ్డున గన్‌ల గర్జన!

ఈ ఘటనలకంటే ముందు కరీంనగర్ జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెలర్స్‌లో జరిగిన సాయుధ దోపిడీ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. షోరూమ్‌లోకి దూసుకొచ్చిన దుండగులు సిబ్బందిని తుపాకులతో బెదిరించి, ప్రతిఘటనకు దిగిన వారిపై కాల్పులు జరిపారు, సుమారు 20 నిమిషాల పాటు జరిగిన ఈ ఘటనలో పలువురు గాయపడగా, భారీగా బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు. నగరం నడిబొడ్డున ఇంతటి సాయుధ దోపిడీ జరగడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది.

ఒకటి తర్వాత ఒకటి.. ఇదేనా భద్రత?

ఏటీఎంలను గ్యాస్ కట్టర్లతో ధ్వంసం చేయడం.. అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి కుటుంబాలను బంధించడం.. పట్టపగలే జ్యువెలరీ షోరూమ్‌లో తుపాకులతో హల్‌చల్ చేయడం.. కరీంనగర్‌లో వెలుగుచూసిన ఈ ఘటనలన్నీ నేరగాళ్లు ఎంత పక్కా ప్రణాళికతో వ్యవహరిస్తున్నారో సూచిస్తున్నాయి. ఒక ఘటన జరిగిన తర్వాత మరో ఘటన వెలుగులోకి రావడం నగర భద్రతపై ప్రజల్లో ఆందోళన పెంచుతోంది.

కరీంనగర్.. దొంగలకు సేఫ్ జోన్‌గా మారుతోందా?

వరుస ఘటనల నేపథ్యంలో కరీంనగర్ దొంగలకు అడ్డాగా మారుతోందా? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో పోలీస్ గస్తీ మరింత పెంచాల్సిన అవసరం ఉందని, ప్రధాన రహదారులతో పాటు కాలనీలు, వాణిజ్య ప్రాంతాల్లోనూ నిఘాను బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా సీసీ కెమెరాల నెట్‌వర్క్‌ను విస్తరించడం, అనుమానాస్పద వాహనాల కదలికలపై నిఘా పెట్టడం, అంతర్‌జిల్లా ముఠాల కదలికలను ముందుగానే గుర్తించడం కీలకంగా మారింది.

వరుస దోపిడీలకు చెక్ ఎప్పుడు?

పీఎంజే జ్యువెలర్స్ దోపిడీ, భగత్‌నగర్ భారీ దోపిడీ, తాజాగా దుర్శెడ్–తిమ్మాపూర్ ఏటీఎం చోరీలు.. ఘటనలు వేర్వేరు అయినప్పటికీ ప్రజల్లో కలుగుతున్న ఆందోళన మాత్రం ఒక్కటే. "ఇక మా నగరానికి భద్రత ఉందా?" అన్నదే. ప్రత్యేక బృందాలు దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను పట్టుకోవడంతో పాటు భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా లింగార్చన

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్, అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం లింగార్చన కార్యక్రమాన్ని భక్తిశ్ర



ద్ధలతో నిర్వహించారు. దక్షిణ కాశీ వేములవాడకు చెందిన రిత్వికులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, మంత్రజపాలు నిర్వహించారు.కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగార్చన ద్వారా భక్తి, ఓర్పు, సహనం, జ్ఞానం, వివేకం పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. పండ్లు, పండ్ల రసాలు, ప్రసాదాలతో నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదానంతో సామాజిక సేవకు యువత బాట,

### గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సామూహిక రక్తదాన శిబిరం

ఎండపల్లి,సెప్టెంబరు 20, ప్రజా జ్యోతి గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని గొడిశెలపేట గ్రామంలో రాక్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో సామూహిక రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి వెల్గటూర్ ఎస్ఐ పి, ఉదయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ



సందర్భంగా ఎస్ఐ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.రాక్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని సూచించారు. రక్తదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడంలో యువత ముందుండాలని, సమాజ సేవలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ పాల్గొని రక్తదానం చేశారు. ఆమెతో పాటు గ్రామానికి చెందిన సుమారు 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం పట్ల గ్రామస్థులు రాక్‌స్టార్ యూత్ సభ్యులను అభినందించారు.

## శ్రీ విగ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెల్జిపూర్ లో ఘనంగా కుంకుమ పూజ



ఇల్లంతకుంట సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్ గ్రామంలో శ్రీ విగ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు వేద బ్రాహ్మణుల చేత కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా నాయకులు శ్రీ దేశెట్టి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గవ్వల ఎల్లయ్య సుదగోని సంతోష్ నరి గే శ్రీనివాస్ చుక్క శ్రీనివాస్ జక్కుల నరసయ్య జక్కుల తిరుపతి చుక్క పరుశురాం సుదగోని వేణు ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు

## కొలనూరు సింగిల్ విండో చైర్మన్ కు ఘన సత్కారం

### మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య

కోనరావుపేట,సెప్టెంబర్.20 (ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం కొలనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన బొమ్మెన భాస్కర్ రావును, డైరెక్టర్లను కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బొమ్మెన భాస్కర్ రావుకు, డైరెక్టర్లకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి






హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కచ్చకాయల ఎల్లయ్య మాట్లాడుతూ "సింగిల్ విండో చైర్మన్ పదవి రైతులు మీపై ఉంచిన అపారమైన నమ్మకానికి నిదర్శనం. మీ సమర్థవంతమైన నాయకత్వంలో సహకార సంఘం మరింత బలోపేతం కావాలని ప్రతి రైతుకు సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా కృషి చేయాలి. మన కొలనూరు విండోను రాష్ట్రానికే మోడల్ విండోగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. నూతన చైర్మన్ బొమ్మెన భాస్కర్ రావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తన ధ్యేయమని, రైతుల కష్టనష్టాలను దగ్గరుండి చూస్తూ వారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కచ్చకాయల బాలరాజు,నాగారం సర్పంచ్ అప్పల నాగభూషణం, ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## చెత్త నిర్వహణకు మరిన్ని చర్యలు

- రూ.80 కోట్లతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనులు
- కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో , సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి): కరీంనగర్ నగరంలో చెత్త నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఆదివారం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి డివిజన్‌లో చెత్త సేకరణకు ఒక్కో ట్రైసైకిల్‌ను మున్సిపల్ సిబ్బందికి అందజేస్తున్నట్లు తెలిపారు. కొత్తగా కొనుగోలు చేసిన ఫాగ్ మిషన్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, అదనంగా ట్రాక్టర్లను కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించేందుకు రూ.17 కోట్లతో బయోమైనింగ్ పనులకు టెండర్లు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. మరో రూ.80 కోట్ల యూసీఎఫ్ నిధులతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనులు, రూ.16 కోట్లతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

ఫాంహౌజ్ సందర్శనపై విమర్శలు

కాంగ్రెస్ నేతలు ఫాంహౌజ్‌ను సందర్శించడం పెద్ద జోక్‌గా బండి సంజయ్ అభివర్ణించారు. కేసీఆర్





ఫాంహౌజ్ ఏమైనా టూరిజం కేంద్రంగా మారిందా అని ప్రశ్నించారు. ప్రైవేట్ భూములను సందర్శించే అధికారం కాంగ్రెస్ నేతలకు ఎక్కడిదని ప్రశ్నించారు. ఫాంహౌజ్‌లో ప్రభుత్వ భూములు ఉన్నాయని భావిస్తే అధికారులను పంపి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను ముఖ్యమంత్రి బయటపెట్టాలని డిమాండ్ చేశారు.22ఏ జాబితా కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బండి సంజయ్ అన్నారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు 22ఏ అంశాన్ని తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. సమస్యను పరిష్కరించకపోతే తదుపరి కార్యాచరణ చేపడతామని, అవసరమైతే న్యాయపరమైన పోరాటం చేస్తామని తెలిపారు.

గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

కరీంనగర్‌లో గణేశ్ నవరాత్రి నిమజ్జన ఉత్సవాలను గతం కంటే ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. ఈసారి అధిక బడ్జెట్ కేటాయించామని చెప్పారు. గణేశ్ ఉత్సవాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి, ధార్మిక వాతావరణంలో నిమజ్జన వేడుకలు నిర్వహించాలని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. కరీంనగర్ ప్రశాంతతకు మారుపేరుగా నిలిచేలా అందరూ సహకరించాలని అన్నారు.

ఖైరతాబాద్ ఉప ఎన్నికపై వ్యాఖ్యలు

ఖైరతాబాద్ ఉప ఎన్నికను ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించిందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికల్లో పోటీ బీజేపీ, బీఆర్ఎస్ మధ్యనే ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ తమకు పోటీ కాదని పేర్కొన్నారు. దానం నాగేందర్ తనను తాను ఖైరతాబాద్ వినాయకుడితో పోల్చుకోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. వినాయకుడిని చివర్లో నిమజ్జనం చేస్తారనే విషయాన్ని గుర్తుంచుకుని జాగ్రత్తగా ఉండాలని వ్యాఖ్యానించారు. దానం నాగేందర్ నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌ను రాజకీయంగా నిమజ్జనం చేయడం తథ్యమనిబండి సంజయ్ తెలిపారు.

## రుక్మాపూర్ వక్ఫ్ బాధితులకు అండగా నిలవాలి

### బాధితుల భూములను ప్రభుత్వం వక్ఫ్ పరిధినుండి తొలగించాలి

### బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం రుక్మాపూర్‌లో నివాస గృహాలను అక్రమంగా వక్ఫ్ బోర్డులో నమోదు చేయటాన్ని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రుక్మాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 18 పరిధిలోని 4 ఎకరాల నివాస స్థలాలు, గృహాలను ఎలాంటి ఆధారాలు లేకుండా వక్ఫ్ బోర్డు ఖాతాలో నమోదు చేయడం అన్యాయమని ఆరోపించారు. మండల బీజేపీ అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకుల బృందం రుక్మాపూర్ గ్రామాన్ని సందర్శించి, వక్ఫ్ నమోదు వల్ల ఆందోళనలో ఉన్న బాధితులను పరామర్శించి వారితో మాట్లాడారు. సుమారు 60 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన దళిత, బహుజన వర్గాలకు చెందిన దాదాపు 40 మంది గ్రామస్తులు సర్వే నెంబర్ 18లోని 4 ఎకరాల భూమిని రిజిస్టర్డ్ సేల్ డీడ్ల ద్వారా కొనుగోలు చేశారని చెప్పారు. గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకుని, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించుకుని అక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. వీరిలో పలువురు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఇళ్లు కూడా పొందారని పేర్కొన్నారు. ఖాస్రా పహాణీ నుంచి ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చేంతవరకు రికార్డుల్లోని పట్టా, కబ్జా కాలమ్‌లలో పట్టా



దారుల పేర్లే స్పష్టంగా నమోదై ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటి భూమిని 2020లో రెవెన్యూ అధికారులు ఆధారాలు లేకుండా వక్ఫ్ బోర్డు ఖాతాలో చేర్చారని విమర్శించారు.ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేని సర్వే నెంబర్ 18ని తక్షణమే వక్ఫ్ బోర్డు రికార్డుల నుంచి తొలగించి, తిరిగి బాధితుల పేర్లపైనే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాండ్ల సతీష్, కొలిమికుంట మాజీ ఎంపీటీసీ తోట కోటేశ్, ఎడ్ల సురేష్, దొంతీసారపు సంపత్, పెద్ది వీరేశం, ఓర్గల తిరుపతి బాధితులు బియ్యాల వెంకటేష్, సందనవేని కొమురయ్య, దాడి మల్లయ్య, దాడి కొమురయ్య, లంకా చంద్రమౌళి, దాసరి చంద్రశేఖర్, మెండే మహేందర్, బొమ్మిడి వినయ్, కొండ మల్లేశం, సందనవేణి బక్కయ్య, ముద్దం చందు, కాదాసి అఖిల్, పాలకుర్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి 14వ వార్డులో ఘనంగా అన్నదాన కార్యక్రమం

పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి: పెద్దపల్లి పట్టణంలోని 14వ వార్డులో గణపతి భక్తుల కోసం స్థానిక కౌన్సిలర్ అస్లం పర్వేజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కౌన్సిలర్ అస్లం పర్వేజ్ స్వయంగా కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వంటల తయారీ నుంచి భక్తులకు భోజనం వడ్డించే వరకు ప్రతి అంశాన్ని దగ్గరుండి పరిశీలించారు. భక్తులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించడంతో కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా సాగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు, భక్తులు మాట్లాడుతూ.. అస్లం పర్వేజ్ ఆధ్వర్యంలో



నిర్వహించిన అన్నదాన కార్యక్రమం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. 'హిందూ–ముస్లిం భాయీ భాయీ' అనే స్ఫూర్తితో పాటు తెలంగాణలోని గంగా–జమునా తెహజీబ్ సంస్కృతిని ప్రతిబింబించేలా అందరినీ కలుపుకొని కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు.

## బ్రిడ్జి నిర్మాణం కోసం ఆమరణ నిరాహార దీక్ష అక్కెం నాగరాజు

### అనంతారం బిక్కవాగు బ్రిడ్జి నిర్మాణమే డిమాండ్

ఇల్లంతకుంట సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం బిక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 21 నుంచి ఆమరణ నిరహార దీక్ష చేపడుతూనట్లు అనంతరం గ్రామానికి చెందిన అక్కెం నాగరాజు ఆదివారం రోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్లకోసం గుర్తుకు వచ్చిన ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసంమనకొండూర్ ఏం ఎల్ ఏకవ్వంపెల్లి సత్యనారాయణ కి విన్నవిస్తే గుర్తుకు రావడం లేదని ఎద్దేవ చేశారు గతంలో 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని హామీ ఇచ్చి నెల రోజుల గడువు ఇప్పటికే ముగిసినా పనులు పూర్తి కాలేదని ఆరోపించారు. "ఓట్లు ముద్దు.. రోడ్లు వద్దా?" అంటూ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ను ప్రశ్నించారు.అనంతారం బ్రిడ్జి సమస్యపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.



## బర్ల సూరి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### అర్హులైన ప్రతి కుటుంబానికి కార్డు అందేలా చర్యలు : బర్ల సూరి

మెట్ పల్లి, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి పట్టణంలోని 3వ వార్డు ఇంద్రానగర్‌లో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. జగిత్యాల



జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల సూరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బర్ల సూరి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇంకా ఎవరికైనా స్మార్ట్ రేషన్ కార్డులు అందకపోతే వార్డులోని రేషన్ డీలర్‌ను సంప్రదించి కార్డులు పొందాలని సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి, రాష్ట్ర వెలుమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బర్ల వంశీ, తరి అక్షయ్, ఉల్లెందుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేయండి

### హిందూ ఉత్సవ సమితి

చొప్పదండి, సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి): హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగే సామూహిక



వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు హిందూ ఉత్సవ సమితి నిర్వాహకులు తెలిపారు.ఆదివారం స్థానిక హరిహర క్షేత్రంలో ఉత్సవ సమితి సభ్యులు సమావేశం నిర్వహించి గణనాథుల నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి, శ్రద్ధ, ఐక్యతతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ సామూహిక నిమజ్జనోత్సవంలో ఆత్మీయ హిందూ బంధువులు, భక్తులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సామూహిక నిమజ్జనోత్సవ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి కృష్ణ, వ్యవస్థ ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎన్నం మునిందర్, నాయకులు దండే లింగయ్య, చిలుకూనురి లక్ష్మి రాజం, దండే సత్యానందం, మంచికట్ల మల్లేశం, అనుకారి సాయికృష్ణ, బొద్దుల కోటేశ్వర్, తాడూరి విజ్ఞానచారి, చేల్లోజు శ్రీనివాస్, నాగభూషణం, తిరుపతి ఉన్నారు.

## ఉషాను పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి సెప్టెంబర్20 (ప్రజా జ్యోతి)** పట్టణంలోని ఓ పత్రిక జర్నలిస్ట్ షేక్ ఖాదర్ బాబా వారి సతీమణి ఉష అనారోగ్యంతో ఎస్ ఆర్ నగర్ లోని జయంతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ఆమెను పరామర్శించారు. ఆమె రిపోర్ట్ లన్ని పరిశీలించి, ధైర్యంగా ఉండాలని, పలు వైద్య సూచనలు అందజేశారు. ధైర్యంగా ఉండాలని,ఏమీ కాదని సలహా ఇచ్చారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో రాపర్తి నగర్ గణేష్ మహోత్సవ మహా అన్నదానం

పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాపర్తి నగర్‌లో నిర్వహించిన గణేష్ మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం భక్తులకు స్వయంగా అన్నదాన వితరణ చేసిన దూరపల్లి శ్వేత, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.వినాయక చవితి ఉత్సవాలు సమాజంలో సమైక్యతను, ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.గణనాథుని కృపాకటాక్షాలతో రాపర్తి నగర్ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను, యూత్ ప్రతినిధులను ఆమె అభినందించారు.జాతి, మత భేదాలు లేకుండా భక్తులందరూ కలిసికట్టుగా స్వామివారి సేవలో పాల్గొనడం ఎంతో సంతోషదాయకమని శ్వేత కొనియాడారు.భావి తరాలకు మన సంస్కృతి, సాంప్రదాయాలను అందిస్తూ ఆధ్యాత్మిక మార్గంలో పయనించేలా ఇటువంటి కార్యక్రమాలు తోడ్పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ఉత్సవ కమిటీ నిర్వాహకులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## ముత్తారం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్‌ల పంపిణీ



**ముదిగొండ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)** ముత్తారం గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు మేరకు గ్రామ సర్పంచ్ లంజపల్లి మమత కృషితో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్‌లను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్నవారు: గొల్లముడి మహేష్: 40,000 లంజపల్లి పద్మా: 34000చెక్కులు అందుకున్న లబ్ధిదారులంతా భట్టి విక్రమార్క కి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళ కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ లంజపల్లి మమత, పార్టీ నాయకులు లంజపల్లి బుచ్చయ్య, గ్రామ ఎస్ సి సెల్ అధ్యక్షులు కొప్పుల రామయ్య, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కాలపొంగు బాలు, 5వ వర్డ్ మెంబర్ కాలపొంగు వెంకటేశ్వర్లు, గోళ్ళమూడి బద్రి,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



**ఆళ్ళపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)** సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు, కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) 4వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం ఆళ్ళపల్లి మండలం జిన్నెలగూడెం గ్రామంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి బట్టు ప్రసాద్, ఏఐకేఎంఎస్ మండల నాయకులు వాగబోయిన రాంబాబు, వాగబోయిన వసంతరావు, చాట్ల లక్ష్మీనర్సు, మద్దెల సమ్మయ్య, పెనక కృష్ణ, వాగబోయిన చుక్కమ్మ, వర్స జ్యోతి, పెనక నాగమణి, పెనక రమణ, వాగబోయిన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జయ విలాస్ని (జెవిడి) డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో 11వ గణేష్ మహోత్సవ మహా అన్నదానం ఘనంగా నిర్వహణ

★ జయ విలాస్ని (జెవిడి) డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ వారి ప్రతిష్టాత్మక ఆధ్వర్యంలో 11వ గణేష్ మహోత్సవం

★ "మహా అన్నదాన కార్యక్రమం" అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ముగిసింది

★ భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని మహోజ్వల విజయం చేశారు ★ జయ విలాస్ని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ అధినేత: కుంచవరపు రాంబాబు







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో వర్ధిల్లాలనే నమ్మకంతో ప్రతి ఏటా గణేష్ నవరాత్రులను మేము ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నాము. ఈ ఏడాది నిర్వహించిన 11వ గణేష్ మహోత్సవం మా సంస్థ చరిత్రలోనే సరికొత్త మైలురాయిగా నిలిచింది. లంబోదరుని దివ్య ఆశీస్సులతో ఈ వేడుకలను అత్యంత వైభవంగా ఏర్పాటు చేయడం మాకు లభించిన గొప్ప అదృష్టంగా భావిస్తున్నాము.గణపతి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ఊహించని రీతిలో విశేష స్పందన లభించింది.ఈ మహత్తర కార్యంలో వేలాది మంది భక్తులు, స్థానిక ప్రజలు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.అన్నదానం అనేది అన్ని దానాల్లోకెల్లా శ్రేష్ఠమైనది, పరమ పవిత్రమైనదని మా సంస్థ విశ్వసిస్తుంది. భక్తులందరికీ స్వచ్ఛమైన, రుచికరమైన మరియు నాణ్యమైన సాత్విక ఆహారాన్ని అందించడమే మా ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్క భక్తుడూ కడుపు నిండా భోజనం చేసి,వినాయకుని కృపకు పాత్రులయ్యారు. మహోత్సవం సక్సెస్ కావడానికి రాత్రింబవళ్లు శ్రమించిన ప్రతీ ఒక్కరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా స్థానిక నాయకులు, పెద్దలు, కస్టమర్లు, శ్రేయోభిలాషులు, ప్రజలు అందించిన సహకారం మరువలేనిది.మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన విశిష్ట అతిథులు కార్యక్రమ శోభను మరింత ద్విగుణీకృతం చేశారు.వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాము.భక్తుల సౌకర్యార్థం విస్తృతమైన క్యూ లైన్లు, నీడ పండళ్లు మరియు తాగునీటి సదుపాయాలను కల్పించాము. ఎంతో క్రమశిక్షణతో ప్రశాంత వాతావరణంలో భక్తులకు స్వయంగా వడ్డన చేశారు. 11 ఏళ్లుగా ఈ సంప్రదాయాన్ని నిరాటంకంగా కొనసాగిస్తుండడం మాకెంతో గర్వకారణంగా ఉంది.జయ విలాస్ని డెవలపర్స్ కేవలం నిర్మాణ రంగంలోనే కాకుండా, సామాజిక సేవలోనూ ఎప్పుడూ ముందుంటుంది. వ్యాపారం ద్వారా వచ్చే లాభాల్లో కొంత భాగాన్ని సమాజ శ్రేయస్సుకు వినియోగించడమే మా కార్పొరేట్ సామాజిక బాధ్యత గత 11 ఏళ్ల ప్రయాణంలో మాకు సహకరించిన ప్రతి ఒక్క ప్రతినిధికి, వినియోగదారునికి మా ప్రత్యేక కృతజ్ఞతలు. భగవంతుని కృప, భక్తుల ఆశీస్సులు ఉన్నంత కాలం ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏటికేడు మరింత ఘనంగా నిర్వహిస్తాము. ఆధ్యాత్మికత అనేది మానసిక ప్రశాంతతను,సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుంది.విఘ్నేశ్వరుని ఆశీస్సులతో మన ప్రాంత ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని కోరుకుంటున్నాము. ఎలాంటి అడ్డంకులు లేకుండా ఈ 11వ మహోత్సవం దిగ్విజయంగా పూర్తికావడం గణపతి అనుగ్రహమే.కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించిన ప్రతి ఒక్కరికీ మరొకసారి హృదయపూర్వక వందనాలు.మా సంస్థ నిర్మించే ప్రతి ప్రాజెక్టులోనూ కస్టమర్ల నమ్మకమే మాకు ప్రాథమిక మూలధనం.కస్టమర్ల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నాణ్యమైన కన్స్ట్రక్షన్ సేవలందించడమే మా ప్రథమ కర్తవ్యం.ఆధ్యాత్మిక సేవలతో పాటు విద్యా, వైద్య రంగాలలో కూడా సహాయ కార్యక్రమాలు చేస్తున్నాం .పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ ఉత్సవాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతగా తగ్గించాము. హరిత వాతావరణాన్ని ప్రోత్సహించేందుకు ఈ సందర్భంగా పలువురికి మొక్కలను కూడా పంపిణీ చేశాము.భక్తి భావంతో పాటు సామాజిక చైతన్యాన్ని రగిలించేలా ప్రతి ఏటా మా వేడుకలు రూపుదిద్దుకుంటాయి.యువత ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ విజయవంతమైన కార్యక్రమం ద్వారా మా బాధ్యత మరింత పెరిగిందని భావిస్తున్నాము.పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ కార్యక్రమం ముగిసిన వెంటనే ప్రాంగణాన్ని శుభ్రం చేసిన మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు.ప్రతి ఏటా మమ్మల్ని ప్రోత్సహిస్తూ వెన్నంటి ఉంటున్న మా సిబ్బంది, ఉద్యోగులు మా అసలైన బలగం.జయ విలాస్ ని డెవలపర్స్ అందించే ప్రతి నిర్మాణంలోనూ నాణ్యత, పారదర్శకత స్పష్టంగా కనిపిస్తాయి.కస్టమర్ల కలల గృహాలను నిజం చేయడంలో మా సుదీర్ఘ అనుభవం ఎంతగానో ఉపయోగపడుతోంది. వ్యాపారంతో పాటు ధర్మ రక్షణ, సమాజ సేవ అనే రెండు కళ్ల లాంటి సూత్రాలను మేము నమ్ముతాము.గణేష్ చతుర్థి పర్వదినం మనందరిలో కొత్త ఉత్సాహాన్ని, ఆశావహ దృక్పథాన్ని నింపుతుంది.ఈ 11వ ఏట అడుగుపెట్టిన ఈ పవిత్ర బంధం రాబోయే రోజుల్లో మరింత బలోపేతం కానుంది.భవిష్యత్తులో కూడా మీ అందరి ఆశీస్సులు, సహకారం మా జయ విలాస్ ని డెవలపర్స్ పై ఉండాలని కోరుకుంటున్నాము.ప్రజా సేవయే జనార్ధన సేవ అనే నానుడిని మేము మనస్ఫూర్తిగా విశ్వసిస్తాము.సమాజంలో ఆకలి లేని సమాజాన్ని నిర్మించడంలో మా వంతు చిన్న ప్రయత్నమే ఈ మహా అన్నదానం.విఘ్ననాథుడు అందరి జీవితాల్లోని విఘ్నాలను తొలగించి, విజయాలను ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.భక్తి, శ్రద్ధ, క్రమశిక్షణల కలయికగా ఈ 11వ గణేష్ మహోత్సవం చరిత్రలో నిలిచిపోతుంది.ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్క భక్తునికి, పేరుపేరునా మా జయ విలాస్ ని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# ఆర్‌సి బాయ్స్ గణేష్ ఉత్సవ కమిటీ


★ 19వ వార్షికోత్సవం ★ 38 అడుగుల భారీ మట్టి గణపతి ★ మహా అన్నదాన ప్రసాదాల వితరణ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజలందరికీ విఘ్నాలు తొలగిపోయి సుభిక్షంగా ఉండేలా విఘ్నేశ్వరుని ఆశిష్షులు ఉండాలనే సంకల్పంతో భారీ మట్టి వినాయకుడు విగ్రహాన్ని ఆధ్యాత్మికంగా ప్రతిష్టాపన చేసి భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు పూజలు నిర్వహిస్తున్నామని ఆర్.సీ. బాయ్స్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ కొమ్ము విజేత తెలిపారు.ఆదివారం స్థానిక రేవతి సెంటర్ రిలయన్స్ మార్ట్ ఎదుట వినాయక మండపం వద్ద ఆర్.సి.బాయ్స్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. మహాన్న ప్రసాదాల వితరణ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరై గణనాథుని దర్శనం చేసుకుని ఆ స్వామివారి దర్శనం చేసుకొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.భారీ మట్టి గణపతి నిమజ్జన శోభాయాత్రకు వివిధ కళారూపాలు,బాజా భజంత్రీలు, మేళాతాళాలతో భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు భారీ మట్టి గణేష్ విగ్రహంతో పాటు వివిధ రూపాల్లో ఉన్న విగ్రహాలు తరలించేందు రెండు భారీ ట్రక్కులు సైతం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని ఆర్.సి.బాయ్స్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ కొమ్ము విజేత వారు మాట్లాడుతూ.హిందువుల అతి ముఖ్య పండుగ వినాయకచవితి అని ఈ పండుగను సార్వజనిక సామూహిక ఉత్సాహంగా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తుందని ఇది ప్రజల్లో ఐక్యతను, భక్తి భావాన్ని పెంచుతుందన్నారు. ఈ పండుగను పురస్కరించుకొని వాడ వాడల గణనాథుని ప్రతిష్టాపనతో ఆధ్యాత్మికత వెల్లువిరుస్తుందని కొనియాడారు. తదనంతరం మహా అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.మహా అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమంలో గణేష్ ఇటికాల సందీప్, చిలపాక వినయ్,మంద వర్మ, లింగపోగు దిలీప్,డుంగ్రోతు హుస్సేన్,పగిడికత్తుల ప్రసాద్,కొల్లి ఉదయ్, కొల్లి అభినయ్, కందుల సందీప్,మంద సుబ్రహ్మణ్యం,మందపాటి సీతారాములు, లింగపోగు అరవింద్, ఆంబోజి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పైలెట్ ప్రాజెక్టుకు సర్వే (కొరత) శాపమా?





అశ్వారావుపేట
రెవెన్యూ కార్యాలయంలో
సర్వేయర్ కొరత.. నెలల తరబడి
రైతుల నిరీక్షణ
రెగ్యులర్ సర్వేయర్ లేక అవస్థలు
దమ్మపేట సర్వేయర్‌కు ఇంచార్జ్ బాధ్యతలు
అప్పగింత
భూమిసర్వే కోసం ఎదురుచూపులు
సర్వేయర్ మాత్రం ఖాళీ లేదు.. అదనపు
వసూళ్ల ఆరోపణలు.. ఆగిపోయిన
భూ లావాదేవీలు?

**అశ్వారావుపేట, ప్రజా జ్యోతి సెప్టెంబర్ 20:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమం లక్ష్యాలు క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరతతో నీరుగారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా భూముల సర్వే, రికార్డుల పరిశీలన, కొలతలు, హద్దుల నిర్ధారణ, రిజిస్ట్రేషన్ వివరాల్లో మార్పులు వంటి ప్రక్రియలు సక్రమంగా నిర్వహించి సంబంధిత నివేదికలను ఉన్నతాధికారులకు పంపాల్సి ఉండగా.. అశ్వరావుపేట రెవెన్యూ కార్యాలయంలో సర్వేయర్ కొరత కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు చెబుతున్నారు.

**సర్వేయర్ లేక.. ఇన్‌చార్జితోనే నెట్టుకొస్తున్నారా?**

అశ్వారావుపేట రెవెన్యూ కార్యాలయంలో పూర్తిస్థాయి సర్వేయర్ లేకపోవడంతో అవసరమైన సమయంలో ఇన్‌చార్జి సిబ్బందిపై ఆధారపడాల్సి వస్తోందని సమాచారం. దీంతో భూ సర్వే కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోతున్నారు. "ఖాళీ ఉన్నప్పుడు చూస్తాం" అన్న సమాధానం అధికారుల నుంచి ఎదురవుతోందని కొందరు రైతులు ఆరోపిస్తున్నారు.

**సర్వేకు అదనపు భారం?**

భూ సర్వే కోసం ఎకరాకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ మొత్తం అధికారిక రుసుమా? లేక అనధికారిక వసూళ్లా? అనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు ఉంటే దానికి సంబంధించిన వివరాలను బహిరంగంగా ప్రదర్శించాలని రైతులు కోరుతున్నారు.

**కంప్యూటర్ ఆపరేటర్ లేక.. పనులు మరింత ఆలస్యం?**

రెవెన్యూ కార్యాలయంలో భూ రికార్డుల సంబంధిత కంప్యూటర్ పనులకు అవసరమైన సిబ్బంది కొరత కూడా సమస్యగా మారిందని తెలుస్తోంది. గతంలో పనిచేసిన ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ ప్రమాదానికి గురై కొంతకాలంగా విధులకు హాజరు కాలేకపోతున్నారని సమాచారం. దీంతో ప్రత్యామ్నాయ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడంతో భూ రికార్డుల పనులు మరింత ఆలస్యమవుతున్నాయని రైతులు అంటున్నారు.

**వారసత్వం.. సక్సెషన్.. ఆన్‌లైన్ లావాదేవీలకు బ్రేక్?**

సక్సెషన్, వారసత్వ మార్పులు, ఆన్‌లైన్ భూముల కొనుగోలు--అమ్మకాలకు సంబంధించిన ప్రక్రియలు సైతం ఆలస్యమవుతున్నాయని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. భూమి లావాదేవీలు నిలిచిపోవడంతో అత్యవసరంగా భూమి విక్రయించాల్సిన వారు, కొనుగోలు చేయాల్సిన వారు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు

**పైలెట్ ప్రాజెక్టు మంచిదే.. అమలే ప్రశ్నార్థకం**

భూ రికార్డులను పారదర్శకంగా మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన భూభారతి వంటి కార్యక్రమం లక్ష్యం మంచిదేనని రైతులు అంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో అవసరమైన సిబ్బంది, సాంకేతిక సౌకర్యాలు లేకపోతే పథకం లక్ష్యం ఎలా నెరవేరుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంతకుముందు భూమి విలువకు సంబంధించిన చెల్లింపులు, ఇతర ప్రక్రియలను రెవెన్యూ కార్యాలయంలోనే నిర్వహించుకునే అవకాశం ఉండేదని, ప్రస్తుతం సర్వే వంటి ప్రక్రియలకు అదనపు ఖర్చులు అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల దృష్టి ఎప్పుడు?**

ప్రతిష్టాత్మకమైన పైలెట్ ప్రాజెక్టు అమలవుతున్న ప్రాంతంలోనే సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ వంటి కీలక సిబ్బంది కొరత ఉంటే భూభారతి లక్ష్యాలు ఎలా నెరవేరుతాయనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సిబ్బందిని తక్షణమే నియమించి పెండింగ్‌లో ఉన్న సర్వేలు, వారసత్వ మార్పులు, సక్సెషన్, భూ లావాదేవీల దరఖాస్తులను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు

## గొంతు నులిమి వృద్ధురాలి హత్య..

★ అనంతరం బంగారం అపహరణ..!

★ భద్రాద్రి అశ్వాపురంలో కలకలం - దర్యాప్తులో పోలీసులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి/అశ్వాపురం సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి :** -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం తుర్రంవారిగూడెం గ్రామంలో ఆదివారం దారుణం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జర్పుల సువాలి (60) అనే వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. గుర్తుతెలియని దుండగులు ఆమె గొంతు నులిమి హత్య చేసి, ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఒంటరిగా ఉన్న సమయంలో దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర భయాందోళన నెలకొంది. సమాచారం అందుకున్న అశ్వాపురం పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో కేసు నమోదు చేసి పూర్తి దర్యాప్తు చేపట్టారు. బంగారం కోసమే హత్య జరిగిందా..? లేక మరేమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## బీజాపూర్‌లో బస్సు బోల్తా

– 16 మందికి గాయాలు

**చర్ల, సెప్టెంబర్ 20 :(ప్రజా జ్యోతి):** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా తారెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సుమారు 16 మంది ప్రయాణికులు గాయపడినట్లు సమాచారం. వీరిలో 13 మంది పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్నారు. మరో ముగ్గురికి బాసగుడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందిస్తున్నారు.చర్ల వైపు వెళ్లేందుకు ఉదయం సుమారు 8 గంటలకు బయలుదేరిన బస్సు గుండం ప్రాంతానికి చేరుకోగానే అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే గుండం ప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ బలగాలు, తారెం పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను కిటికీల ద్వారా బయటకు తీసి, క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.





## కల్వకుంట్ల కవితక్కది పాంచాజన్య సభ కాదు! ఐదు కుటుంబాల మధ్య ఆస్తి పంచాయతీ గొడవ!

రెడ్డి శ్రీను ముదిరాజ్

కొడంగల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి న్యూస్ : కల్వకుంట్ల కవిత కొడంగల్ నియోజకవర్గం కోస్గి పట్టణంలో పాంచజన సభ పేరుతో నిర్వహించిన సభ తండ్రి బిడ్డల మధ్య ఆస్తి పంపకాల తేడా కారణంగా బయటికి వచ్చి ప్రజలకు తన గోడును వెళ్లవేసుకున్నట్లు ఉంది కాంగ్రెస్ పార్టీని సీఎం రేవంత్ రెడ్డి ని తిట్టినంతమాత్రాన తెలంగాణ ప్రజలు ముఖ్యంగా కొడంగల్ ప్రజలు నమ్మే పరిస్థితి లేరు 10 సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వంలో లక్షల కోట్లు సంపాదించి ఏరోజైనా కోడంగల్ ప్రజలు ఎలా ఉన్నారు అని పలకరించిన పాపన పోలేని మీరు ఈరోజు వచ్చి మా



కోడంగల్ ప్రజలు ముందు అబద్ధాలు చెప్పే ప్రయత్నం చేస్తే నమ్మడానికి సిద్ధంగా లేరు బహుజన వాదంతో తెలంగాణ సమాజాన్ని నిండా ముంచిన మీ నాన్నగారు వ చేసిన అరాచకాలు మరువకముందే అదే రక్తం పంచుకున్న మీరు బహుజనలను రాజ్యాధికారంలో భాగం చేస్తానంటే నమ్మడానికి ఏమైనా అమాయకులు అనుకున్నావా తెలంగాణ ప్రజలు? లంబాడ సోదరులకు ఆత్మగౌరానికి దళిత సోదరులకు ఆత్మగౌరానికి ప్రతీక కాంగ్రెస్ పార్టీ! అలాంటి వాళ్లను కాంగ్రెస్ పార్టీ నుండి దూరం చేయడానికి మీ నాన్ననుండే కాలేదు మీరు ఎంత! ఏదైనా బహిరంగ సభలో మాట్లాడేటప్పుడు కొన్ని వాస్తవాలు మాట్లాడితే ప్రజలు నమ్మే అవకాశం ఉంటుంది పచ్చి అబద్ధాలు మాట్లాడుతూ తండ్రి కూతుర్లు ఆడే డ్రామా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు భవిష్యత్తులో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు స్వతంత్రం వచ్చినప్పటికి వెళ్లి ఇప్పుడే మా ప్రాంతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బ్రహ్మాండక ముందుకు పోతుంటే కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తే ప్రజలు తరిమికొట్టే ప్రమాదం ఉంది తస్మాత్ జాగ్రత్త ఇక్కడ ఉన్నది కాంగ్రెస్ పార్టీ సైనికులు రేవంత్ రెడ్డి అభిమానులు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షకీల్ మమ్మద్ నరసింహ రెడ్డి మాధవ్ రెడ్డి రవి కుమార్ పోతుల శ్రీను అశోక్ గౌడ్ ఆశీర్వాదం దానప్ప భాస్కర్ వినోద్ కిష్టప్ప మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం

మొదటిపేజీ తరువాయి..

ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు.



"అవకాశం ఉన్నప్పటికీ విద్యుదుత్పత్తి చేయకుండా బొగ్గు కొరత అనే సాకుతో కరెంట్ కోతలు విధిస్తున్నారు. కేసీఆర్ గారి హయాంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. ఇప్పుడు కేవలం 6-7 గంటల నాణ్యత లేని విద్యుత్ మాత్రమే వస్తోంది. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. కృష్ణా నదిలో నీళ్లున్నా కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి లిఫ్టులను ఆన్ చేయడం లేదు," అని హరీశ్ రావు మండిపడ్డారు. మూడు పంటల నుంచి రైతుబంధు నిధులు విడుదల చేయలేదని, కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఆపలేదని గుర్తుచేశారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిపై ప్రమాణం చేసి కూడా సీఎం రేవంత్ రెడ్డి దేవుణ్ని మోసం చేశారని ఆరోపించారు. బాండ్ పేపర్లపై ఇచ్చిన 420 హామీలు, గొర్రెల పంపిణీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ఊసే లేదని విమర్శించారు. తనను ప్రశ్నించినందుకు పిట్ట బెదిరింపులకు పాల్పడితే భయపడేది లేదని, ఆయన సంగతి చూస్తామని హెచ్చరించారు. "కేసీఆర్‌పై బురద చల్లితే రైతులకు న్యాయం జరగదు. పాలించడం చేతకాకపోతే నుదుటిపై 'నామమ్' రాసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని హరీశ్ రావు హితవు పలికారు.

## బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా కుట్రలు

అగ్రవర్ణాలు కుట్రలు పన్నుతున్నాయి
సిరికొండ మధుసూదనాచారి ఆరోపణ
కాచిగూడలో బీసీ ఉద్యోగ సంఘాల భేటీ

ప్రజాస్వామ్యానికి బీసీలే పునాదిరాళ్లు అని, అలాంటి బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా అగ్రవర్ణాలు కుట్రలు పన్నుతున్నాయని శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ఆరోపించారు. ఆదివారం కాచిగూడలో జరిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశానికి మధుసూదనాచారి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ.. ప్రపంచాన్ని శాసించేది రాజ్యాధికారం, డబ్బేనని, అవి ఉన్నవారే నేటి సమాజంలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. బీసీలు ఎదగకుండా కులాల వారీగా విభజించి అణగదొక్కుతున్నారని, అందుకు వ్యతిరేకంగా బీసీలంతా ఏకమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. 'బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి. బీసీల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రీమిలేయర్‌ను తక్షణమే తొలగించాలి. కేంద్రస్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్‌తో బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటుచేయాలి' అని డిమాండ్ చేశారు. తెలంగాణ ఓబీసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు దానకర్ణచారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రవికుమార్ ముదిరాజ్, రామరాజ్, అల్లం యాదయ్య, చెన్నయ్య, జీ మల్లేశ్, సీ రామమూర్తి, శ్రీశైలం, శ్రీనివాస్‌గౌడ్, ప్రదీప్, నగేశ్‌రాజ్, గౌతం, నీలం వెంకటేశ్, సీ రాజేందర్, నిఖిల్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో రైతులపై పిడుగు పోటు

### ఓ మహిళా రైతు మృతి.. రెండు ఎద్దులు ఒక ఆవు ఆరు గేదెలు మృతి

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి) ఈ ఏడాది రైతులు లెనినో ప్రభావం వల్ల అనేక ఇబ్బం



దులు ఎదుర్కొంటున్న స మయంలో మరో బాంబు లాంటి పిడుగు పోటుతో రైతులు మరింత నష్టం వాటిల్లింది. వర్షా బావ పరిస్థితుల వల్ల రైతులు అంతోకొంత కురిసిన వర్షాలకు తమ పంటలను కాపాడుకుంటూ వస్తున్నారు. వరి పంటపై ఈ లేనినో ప్రభావం తీవ్ర ప్రభావాన్ని చూపింది. వందలాది ఎకరాలు బీడు భూములుగా మారాయి. వర్షం నీరు తక్కువగా ఉప యోగపడే పంటలు సాగు చేసుకుంటూ రైతులు కాలం వెల్లదిస్తున్నారు. ముఖ్యంగా పత్తి, సోయా, కందులు, ప లు చిరుధాన్యాల పంటల ను సాగు చేసి ఆర్థిక ఇబ్బందులను తొలగించుకు నేం దుకు ప్రయత్నాలు చేస్తున్నా రు. ఈ ఏడాది లెనినో ప్రభా వం వల్ల రైతులు ఇబ్బందు లు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా రైతులపై ప్రకృతి మరో రకంగా ఎర్ర కన్ను చేస్తోంది. ఆదివారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా లో పిడుగుపాటు వర్షాలు తీవ్ర నష్టాన్ని తెచ్చిపెట్టాయి. అదిలాబాద్ జిల్లా బేల మం డలంలో ఓ మహిళా రైతు పిడుగుపాటుకు వ్యవ సా యం పనులు చేస్తుండగా అ క్కడే మృతి చెందింది. ఆది లాబాద్ రూరల్ మండలం లోని లోహార్ గ్రామా నికి చెం దిన గైక్వాడ్ సునీల్ రైతుకు చెందిన రెండు ఎద్దు లు, ఒక ఆవు ఈ పిడుగు పాటుకు వ్యవసాయ క్షేత్రంలోనే మర ణించాయి.

నిర్మల్ రూరల్ మండలంలోని కౌట్ల (కె) గ్రా మంలో పిడుగు పాటుకు ఆ రు గేదెలు మరణించాయి. రైతులు ఈ ఏడు లెనోనో ప్ర భావం వల్ల అంతో ఇంతో



పంటలను సాగు చేసు కుం టూ కాలం వెళ్లదీస్తున్న తరు ణంలో పిడుగు పోటు రూ పంలో మరిన్ని ఆస్తుల న ష్టం వాటిల్లడం వల్ల ప్రకృతి తమపై ఏడాది తీవ్రంగా ఎర్ర కన్ను చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పిడుగుపాటుకు మహిళ మృతి:**

అదిలాబాద్ జిల్లా బేల మం డలంలోని ఓ మారు మూల గ్రామంలో వ్యవసాయ పను లు సాగు చేసు కుంటున్న ఓ మహిళ రైతు పిడుగు పా టుకు బలైంది.



బేల మండ లం అవల్పూర్ గ్రామ సమీ పంలో ఉన్న పత్తి చేనులో క లుపు మొక్కలు తొలగిస్తు న్న తరుణంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసి పిడుగు పడి సోడెం లత (40) అనే మహిళా రైతు అక్కడి కక్క డే మృతి చెందింది. ఈ మ హిళా రైతు మృతి పట్ల గ్రా మంలో విషాదఛాయలు అ లుముకున్నాయి. లతకు భ ర్త, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## నేను బహుజనుల బాణాన్ని

మొదటిపేజీ తరువాయి..

నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేద్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా పులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారు. ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే ఇక్కడికి వచ్చానని, ప్రజలు తనకు ధైర్యం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత విమర్శలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్గానిస్తాన్‌తో సమానంగా ఉందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన రేవంత్ రెడ్డి అప్పుడు ఏం చేశారని నిలదీశారు. దేశంలో మహిళలను మహారాణులుగా కీర్తిస్తారని, కానీ వంటింట్లోని గిన్నెల మీద కూడా మగవాళ్ల పేర్లే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. 29 రాష్ట్రాలున్న దేశంలో కేవలం ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదిగేందుకు తన పోరాటం కొనసాగుతుందని కవిత తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ నియోజకవర్గంలో ఈ సభ నిర్వహించడం కూడా రాజకీయంగా ఆసక్తిని రేకెత్తించింది. కోస్గి జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగిన సభలో కవిత తన రాజకీయ ప్రయాణం, బహుజన రాజకీయాలపై మాట్లాడటంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కోస్గి ఎన్నికల ప్రచారానికి సంబంధించిన పాత జ్ఞాపకాలను ఈ సభలో కవిత ప్రస్తావించారు. 2009లో కోస్గి ఎన్నికల ప్రచారంలో తనతో పాటు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డి కూడా పాల్గొన్నారని ఆమె గుర్తుచేశారు. వారిద్దరూ తర్వాత ముఖ్యమంత్రులు అయ్యారని కవిత చెప్పడంతో సభలో కొద్దిసేపు 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు వినిపించాయి. తాను అప్పటి ఎన్నికల ప్రచారంలో మూడో వ్యక్తినని చెబుతూ.. కోస్గి జూనియర్ కాలేజీ సెంటిమెంట్, కొడంగల్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల ఆశీస్సులు తనపై ఉంటే.. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో తెలంగాణ రక్షణ సేన పార్టీదే అధికారమని కవిత ధీమా వ్యక్తం చేశారు. అయితే తాను ముఖ్యమంత్రి అవుతానని ఆమె నేరుగా ప్రకటించకుండా.. చంద్రబాబు, రేవంత్ రెడ్డి పేర్లను సభలో ప్రస్తావించి.. తన రాజకీయ ప్రస్థానాన్ని ఆ సెంటిమెంట్‌తో అనుసంధానం చేశారు. తనపై వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న వ్యాఖ్యలపై కవిత ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు తనను కాంగ్రెస్ విడిచిన బాణంగా అభివర్ణిస్తున్నారని.. అదే సమయంలో.. సీఎం రేవంత్‌రెడ్డి తనను కేసీఆర్ వదిలిన బాణంగా చెబుతున్నారని ఆమె అన్నారు. మరికొందరు బీజేపీ బాణమంటున్నారని పేర్కొంటూ.. తాను ఎవరి బాణాన్ని కాదని.. తెలంగాణ బహుజనుల బాణాన్ని అని ప్రకటించారు. అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల కోసం తన పోరాటం కొనసాగుతుందని కల్వకుంట్ల కవిత చెప్పారు. యువత యుద్ధ నినాదం, మహాత్మా జ్యోతిబా పూలే ఆత్మగౌరవ భావన, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలు, సావిత్రిబాయి పూలే ఆశయాల కోసం తాను ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. ఒక మహిళ ఎలాంటి రాజకీయ అండ లేకుండా కూడా రాజకీయంగా నిలబడగలదని నిరూపించాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. ప్రజలు తనకు మద్దతు ఇస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అయినా.. సీఎం రేవంత్‌రెడ్డితో అయినా.. కేసీఆర్‌తో అయినా పోరాడతానని కవిత తేల్చి చెప్పారు. తెలంగాణలో రాజకీయాలు కేవలం పరస్పరం విమర్శలు, దూషణలకే పరిమితం కావద్దని ఆమె వ్యాఖ్యానించారు. ప్రస్తుత అసెంబ్లీ రాజకీయాల తీరును ప్రస్తావిస్తూ ప్రజా గాయకుడు గద్దర్ పాటలోని పంక్తులను ఆలపించారు. 'భలే గుందిరో మన అసెంబ్లీ..' అంటూ గద్దర్ పాటను గుర్తుచేసి ప్రస్తుత రాజకీయాలపై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా సభలో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. తెలంగాణ రైతుల సమస్యలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కవిత ఆరోపించారు. రైతులకు నీళ్లు, యూరియా, ధాన్యం కొనుగోళ్ల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. వరి, మొక్కజొన్న రైతుల పంటలను కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆమె ఆరోపించారు. పాలమూరు ప్రాంతానికి సాగునీరు అందించడంపైనా కవిత మాట్లాడారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే పాలమూరులో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తామని, ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు భారీగా నిధులు ఖర్చు చేస్తామని ఆమె ప్రకటించారు. దేశంలో మహిళలను మహారాణులుగా కీర్తిస్తున్నప్పటికీ.. వంటింట్లోని గిన్నెలపైనా పురుషుల పేర్లే కనిపిస్తున్నాయని కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని రాష్ట్రాల్లో మహిళల రాజకీయ ప్రాతినిధ్యం గురించి ప్రస్తావిస్తూ.. మహిళలు మరింతగా రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదగడానికి తన పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. కోస్గి సభను తెలంగాణ రక్షణ సేన తన రాజకీయ విస్తరణలో కీలక కార్యక్రమంగా నిర్వహించింది. ఇప్పటికే నిజామాబాద్‌లో పాంచజన్య సంకల్ప సభ నిర్వహించిన ఆ పార్టీ.. తదుపరి ఇంద్రవెల్లిలో కూడా సభ నిర్వహించనున్నట్లు ప్రకటించింది.



## ఖైరతాబాద్, బాలాపూర్ వద్ద భారీ రద్దీ

మొదటిపేజీ తరువాయి..

కురవాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఇక్కడికి వచ్చే భక్తులు కోరుకోవాలని పొన్నం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో ఖైరతాబాద్ గణేశుడు తర్వాత అంతటి ప్రసిద్ధి బాలాపూర్ గణపయ్యకే దక్కుతుంది. అత్యంత ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గణేశ్ మండపానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ ఏడాది ఇక్కడ పూరీ జగన్నాథుడి ఆలయం నమూనాలో 18 అడుగుల వినాయకుడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. 18 అడుగుల గణనాథుడి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. గతంలో బాలాపూర్‌లో తిరుపతి, అరుణాచలం, అయోధ్య రామమందిరం తదితర ఆలయాల నమూనాల్లో గణేశుడు కొలువు దీరిన విషయం తెలిసిందే. రోజూ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తుల దర్శనాలకు అనుమతినిస్తుండటంతో, స్వామివారిని దర్శించుకోవడానికి, ప్రత్యేక పూజల్లో పాల్గొనడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూలైన్లలో వేచి ఉంటున్నారు. ఈ రోజు ఆదివారం కావడంతో బాలాపూర్ స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులు అసౌకర్యానికి గురికాకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

## డివైడర్‌ను ఢీకొట్టి తగలబడ్డ కారు..

మొదటిపేజీ తరువాయి..

చెలరేగి ఓ ప్రముఖ వైద్యుడు కారులోనే సజీవ దహనమయ్యారు. సూర్యాపేట సమీపంలోని పిల్లలమర్రి వద్ద చోటుచేసుకున్న ఈ దుర్ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని, విషాదాన్ని నింపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కారు పిల్లలమర్రి శివారు ప్రాంతానికి చేరుకోగానే ఒక్కసారిగా అదుపుతప్పింది. రోడ్డు మధ్యలోని డివైడర్‌ను అత్యంత వేగంగా, బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు కారు ఇంజిన్ లేదా ఇంధన ట్యాంకు భాగం నుంచి ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన అతి కొద్ది నిమిషాల్లోనే ఆ మంటలు వాహనం నలువైపులా శరవేగంగా విస్తరించాయి. లోపల ఉన్న వ్యక్తి బయటకు వచ్చే అవకాశం లేకపోవడం, డోర్లు లాక్ అయిపోవడంతో కారు పూర్తిగా అగ్నిగోళంలా మారిపోయింది. రహదారిపై వెళ్తున్న వాహనదారులు మంటల తీవ్రతను చూసి భయపడిపోయారు. ప్రమాదం గమనించిన పలువురు వెంటనే



పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే సూర్యాపేట పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైపోయింది. లోపల ఉన్న వ్యక్తి శరీర భాగం పూర్తిగా కాలిపోయి గుర్తించలేని స్థితికి చేరుకుంది. వాహనం నంబర్, ప్రాథమిక ఆధారాల ద్వారా పరిశీలన జరిపిన పోలీసులు మృతుడిని వైద్యుడు డాక్టర్ కాసకుర్తి జగదీశ్‌గా గుర్తించారు. ఆయన ఖమ్మం నగరంలోని ప్రముఖ మమత ఆసుపత్రిలో న్యూరో సర్జన్‌గా సేవలు అందిస్తున్నారు. ఎంతో మందికి శస్త్రచికిత్సలు చేసి ప్రాణాలు నిలబెట్టిన నిపుణుడైన వైద్యుడు ఇలాంటి దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో కారులోనే సజీవ దహనం కావడం తోటి వైద్యులను, కుటుంబ సభ్యులను శోకసంద్రంలో ముంచెత్తింది. డాక్టర్ జగదీశ్ మృతి పట్ల వైద్య రంగ ప్రముఖులు, స్థానికులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## సౌదీపై హూతీల దాడి..

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్యాంప్ డేవిడ్ పర్యటనను కుదించుకుని శనివారం వైట్‌హౌస్‌కు తిరిగి వచ్చారు. ఆయన ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ కంటే ఒక రోజు ముందుగానే తిరిగి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ట్రంప్ క్యాంప్ డేవిడ్ సమావేశంలో యెమెన్‌లో హూతీలపై దాడులకు సంబంధించిన సైనిక ఎంపికలను సమీక్షించినట్లు సీఎన్ఎన్ జాతీయ భద్రతా విశ్లేషకుడు అలెక్స్ ప్లిట్సాస్ ఎక్స్‌లో పేర్కొన్నారు. అయితే అమెరికా ప్రభుత్వం అధికారికంగా యెమెన్‌పై కొత్త దాడి నిర్ణయాన్ని ప్రకటించలేదు. మరోవైపు బ్రిటన్‌లోని 'రాఫ్ ఫెయిర్‌ఫోర్డ్' బేస్ నుంచి అమెరికాకు చెందిన అత్యాధునిక బీ-1బీ బాంబర్ యుద్ధవిమానం బయలుదేరినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ విమానం టేకాఫ్ అవ్వటం ఉద్రిక్తతలను మరింత పెంచింది. బ్రిటన్ స్థావరం నుంచి అమెరికా బాంబర్ టేకాఫ్ అవుతున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ బాంబర్ ఇరాన్‌కు చేరుకోవటానికి సుమారు 6నుంచి 8గంటల సమయం పడుతుంది. ఈ బేస్ నుంచి సాధారణంగానే అమెరికా బాంబర్ల రొటేషన్లు, శిక్షణ కార్యకలాపాలు జరుగుతుంటాయి. కానీ ఈ బాంబర్ 'ఆఫ్టర్‌బర్నర్ల'ను ఉపయోగిస్తూ టేకాఫ్ అవ్వటాన్ని చూస్తే అది పూర్తిస్థాయి ఆయుధాలు లేదా భారీ లోడ్‌తో ఉన్నట్లు తెలుస్తోంది.

మార్చి నెల నుంచి ఇరాన్ స్థావరాలపై జరుగుతున్న దాడులకు ఫెయిర్‌ఫోర్డ్ బేస్ ప్రధాన కేంద్రంగా వ్యవహరిస్తోంది. మరోవైపు అమెరికా తమ పౌరులను అప్రమత్తం చేసింది. అనుకోనిస్థాయిలో దాడులు జరిగే ప్రమాదం ఉందని ఆప్రాంతంలో ఉన్న అమెరికన్లు అలర్ట్‌గా ఉండాలని 11రాయబార కార్యాలయాలు ఈ మేరకు భద్రతా హెచ్చరిక జారీచేశాయి. పరిస్థితులు ఎప్పుడైనా చేయి దాటే ప్రమాదం ఉన్నందున విమానాల రద్దు, గగనతలాల మూసివేత, ఇతర ప్రయాణ అంతరాయాలకు అమెరికన్లు సిద్ధంగా ఉండాలని సూచించింది. ఇరాన్ మద్దతు ఉన్న హూతీ రెబల్స్, సౌదీ అరేబియా మధ్య దాడులు తీవ్రమవుతున్నాయని ముఖ్యంగా విమానాశ్రయాలపై జరుగుతున్న దాడులను ప్రధానంగా ప్రస్తావించింది. ఈ సైనిక ఘర్షణలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని స్పష్టం చేసింది. పశ్చిమాసియా గుండా ప్రయాణించాలనుకునేవారు తమ ప్రయాణాలను పునరాలోచించుకోవాలని అమెరికా విదేశాంగ శాఖ సలహా ఇచ్చింది. తప్పనిసరి అయితే ప్రయాణికులు ఎప్పటికప్పుడు ఎయిర్‌లైన్ సమాచారాన్ని పరిశీలించాలని కోరింది. పశ్చిమాసియా వెలుపల ఉన్న అమెరికా దౌత్య కార్యాలయాలు కూడా ముప్పులో ఉన్నాయని, ఇరాన్, దాని అనుకూల వర్గాలు విదేశాల్లోని అమెరికన్ స్థావరాలు, వ్యాపార సంస్థలను




లక్ష్యంగా చేసుకునే ప్రమాదం ఉందని విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. యెమెన్‌లో హూతీల దాడులు గత కొన్ని వారాల్లో మరింత పెరిగింది. బాబ్ అల్-మందెబ్ జలసంధికి సమీపంలోని కీలక ప్రాంతాలపై హూతీలు పట్టు సాధించడం ఇప్పటికే అంతర్జాతీయ ఆందోళనకు కారణమైంది. ఈ జలమార్గం ప్రపంచ వాణిజ్యం, ఇంధన రవాణాకు కీలకం. రియాద్‌పై తాజా దాడితో సౌదీ భద్రతా పరిస్థితి మరింత సంక్లిష్టమైంది. అమెరికా ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటుందా? లేక సౌదీకి నిఘా, రక్షణ సహాయానికే పరిమితమవుతుందా? అని ఆసక్తి నెలకొంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967